ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

ఆదివారం, డిసెంబర్ 7, 2025

సంపుటి - 22 | పేజీలు -12 + 8
సంచిక 76 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## యువతను దోచుకుంటున్నారు

- విద్యావ్యవస్థ నాశనం అవుతున్నాయి
- నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోం
- ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- అకడమిక్ కన్సల్టెంట్ల నియామకాలపై స్టే




**తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల తాత్కాలిక నియామకాలపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. యువతను దోచుకుంటున్నారని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ఘాటుగా స్పందించింది.**

**అమరావతి (నినాదం):** ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. రిజర్వేషన్ నిబంధనలు పాటించట్లేదని, చట్టంలో లేని పోస్టులను భర్తీ చేస్తున్నారని కోర్టు పేర్కొంది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025-26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. ▸▸వివరాలు 2లో



## విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్

**అమరావతి (నినాదం):** విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే దృఢ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### ఐదుగురు ఏపీ భక్తుల మృతి




**అమరావతి (నినాదం):** తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ▸▸వివరాలు 2లో

## శాంతిభద్రతలపై రాజీపడేది లేదు

**శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు**

**పరకామణి దొంగతనం చిన్నది ఎలా అవుతుంది**

- దానిని సెటిల్‌మెంట్ ఎలా చేస్తారు
- జగన్ మూలంగా మాఫియాలు తయారయ్యారు
- జగన్‌కు దేవుడన్నా లెక్కలేకుండా పోయింది
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు



**శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు.**

**అమరావతి (నినాదం):** పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు.సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పే ముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. ▸▸వివరాలు 2లో

## ముగిసిన పుతిన్ భారత పర్యటన

### కీలక మలుపు తిప్పిన పుతిన్ రాక


2

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండురోజుల భారత పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు.

## ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

- జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
- రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల




**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక ▸▸వివరాలు 2లో

## ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన
- దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం
- పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం
- దేవరకొండ సభలో సిఎం రేవంత్



**దేవరకొండ, (నినాదం):** గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ▸▸వివరాలు 2లో

## విపరీతంగా పెరిగిన విమాన టికెట్ల ధరలు




- సొమ్ము చేసుకుంటున్న విమానయాన సంస్థలు
- ధరలపై గగ్గోలు పెడుతున్న ప్రయాణికులు

**న్యూఢిల్లీ, (నినాదం):** దేశీయ విమానయాన రంగంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న గందరగోళం శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇండిగోకు చెందిన వందలాది విమాన సర్వీసుల రద్దు కావడంతో ఎదురైన పరిస్థితిని ఇతర విమానయాన సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయాణికులను తీవ్రంగా దోచుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా 3 నుంచి 10 రెట్లు అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. అత్యవసర ప్రయాణాలు చేయాల్సిన వారికి ఇది పెనుభారంగా మారింది. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం నాటి ధరలను పరిశీలిస్తే దిల్లీ - బెంగళూరు విమాన టికెట్ ధర రూ. 1,02,000గా నమోదు కాగా.. చెన్నై - దిల్లీ మార్గంలో టికెట్ ధర రూ. 90,000కు చేరింది. అదేవిధంగా దిల్లీ - ముంబైకి ఒక టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ఇతర విమానయాన సంస్థల టికెట్ల ధరలు కూడా రూ. 20 వేల నుంచి రూ. 40 వేల మధ్యలో కొనసాగుతున్నాయి. ముంబై - శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ. 10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ. 62,000కు పెరిగింది. రౌండ్ ట్రిప్ తీసుకుంటే దాదాపు రూ. 92 వేల వరకు ఉంటోంది.దిల్లీ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించాలనుకునే వారికి కూడా అధిక ధరల సెగ తగిలింది. శనివారం నాటి ప్రయాణానికి దిల్లీ-హైదరాబాద్ ఎయిరిండియా విమాన టికెట్ ధర రూ. 33,000కు చేరుకుంది. సాధారణ రోజుల్లో ఈ మార్గంలో టికెట్ ధర కేవలం రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య మాత్రమే ఉంటుంది. రాబోయే రోజుల్లో కూడా పరిస్థితి మెరుగుపడే సూచనలు కనిపించడం లేదు. డిసెంబర్ 7వ తేదీన దిల్లీ-చెన్నై ఎకానమీ క్లాస్‌లో కనీస టికెట్ ధర రూ. 53,000గా, దిల్లీ-హైదరాబాద్ కనీస ధర రూ. 25,000గా నమోదైంది. ఈ భారీ పెరుగుదల కారణంగా ప్రయాణాలు అత్యవసరం కానివారు తమ ప్రణాళికలను వాయిదా వేసుకుంటున్నారు. విమాన సర్వీసుల రద్దుపై ఇండిగో సంస్థ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఈ సంక్షోభంపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇస్తూ, "క్షమించండి... మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటాం" అని ప్రయాణికులకు సందేశం పంపింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు సోనూ సూద్ స్పందిస్తూ, విమానాశ్రయాల్లోని ఇండిగో సిబ్బంది పట్ల దయతో ▸▸వివరాలు 2లో

## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

- ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు
- పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు : రామ్మోహన్ నాయుడు



2

## తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్


2

# ముగిసిన పుతిన్ భారత పర్యటన

**న్యూఢిల్లీ, (నినాదం):** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండురోజుల భారత పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. విందు ముగిసిన తర్వాత అక్కడి నుంచి పుతిన్ నేరుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. 'కలిసి సాగుదాం, కలిసి ఎదుగుదాం'.. అన్న నినాదంతో పుతిన్ తన భారత పర్యటనకు ముగింపు పలకడం విశేషం. గురువారం సాయంత్రం ఢల్లీకి చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోడీ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్‌కు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా స్వాగతం పలికారు. భారత్– రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్ `రష్యా మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. రక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో రష్యన్ ఎడిషన్ భగవద్గీత, కాశ్మీరీ కుంకుమ పువ్వు, అసోం బ్లాక్ టీ, బెంగాల్ ముర్షీదాబాద్‌కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్రలో చేతితో తయారు చేసిన వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. పుతిన్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ మరో కీలక ప్రకటన చేశారు. రష్యన్లకు 30 రోజులపాటు ఉచిత ఇ టూరిస్టు, గ్రూప్ టూరిస్టు ఉచిత వీసాలను త్వరలో ప్రారంభిస్తామని మోడీ ప్రకటించారు. ఢల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్‌తో కలిసి సంయుక్తంగా జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని మోడీ వెల్లడిరచారు. అందువల్ల రెండు దేశాల మధ్య దైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహార భద్రత, నౌకాయానం, ఎరువులు, విద్య, భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇవి దోహదపడనున్నాయి. మాస్కోతో వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో దిల్లీకి సాయపడనున్నాయి. భౌగోళిక రాజకీయాలు ఎన్నెన్నో కుదుపులకు లోనైనప్పటికీ.. భారత్`రష్యా స్నేహం ధ్రువతారలా నిరంతరం వెలుగులీనుతూనే ఉందని పుతిన్‌తో భేటీలో మోదీ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత మార్గాల్లో ముగింపు పలకాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. భారత్`రష్యా బిజినెస్ ఫోరమ్‌లోనూ మోదీ, పుతిన్ పాల్గొన్నారు. గత 8 దశాబ్దాల్లో ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. మానవాళి అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్`రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచి ఉంది. పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం అనే పునాదులపై ఈ బంధం నిర్మితమైంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై పుతిన్, నేను చర్చించాం. భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు.

కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

## - రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం - విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
## -8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం - మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు

హైదరాబాద్: గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు.డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో



సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

## ఉగ్రవాదుల చెరలో భువనగిరి యువకుడు
### ఆఫ్రికాలోని మాలిలో ఘటన

హైదరాబాద్: ఉపాధి కోసం ఆఫ్రికాలోని మాలి దేశానికి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా యువకుడు ప్రవీణ్ ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. గత నెల 23న విధులు ముగించుకుని వస్తుండగా %జీఐవీ% ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు కిడ్నాప్ చేశారు. దీంతో అతడి తల్లిదండ్రులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.ఉపాధి కోసం జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరును వదిలి విదేశాలకు వెళ్లిన ఓ యువకుడు ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా బండసోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడిని ఆఫ్రికాలో ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఆందోళనను సృష్టించింది. తమ బిడ్డ ఎలా ఉన్నాడోనని తల్లి మహేశ్వరి, తండ్రి జంగయ్య తల్లడిల్లుతున్నారు.వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన నల్లమాస జంగయ్య, మహేశ్వరి దంపతుల రెండో కుమారుడు ప్రవీణ్ ఉపాధి కోసం గతేడాది నవంబరులో ఒక బోర్‌వెల్ కంపెనీ తరఫున ఆఫ్రికాలోని మాలి దేశంలోని కోబ్రి ప్రాంతానికి వెళ్లారు. ఎంత పనిలో ఉన్నా.. ప్రవీణ్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల సమయంలో తప్పనిసరిగా తల్లిదండ్రులతో మాట్లాడేవాడు. అయితే గత నెల 22న చివరిసారిగా ఇంటికి కాల్ చేసిన ప్రవీణ్.. మరుసటి రోజు నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ప్రవీణ్ కిడ్నాప్ అయిన విషయాన్ని బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు డిసెంబర్ 4 అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసి ధ్రువీకరించారు. గత నెల 23న ప్రవీణ్ విధులు ముగించుకుని తాను ఉంటున్న గది వద్దకు వెళ్తుండగా.. జేఎన్ఐఎం (%జీఐవీ%) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు అతడిని కిడ్నాప్ చేశారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అంతకుముందు కూడా అదే ప్రాంతంలో ఆ సంస్థ కొంతమంది విదేశీయులను కిడ్నాప్ చేసినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలుసుకున్న బండసోమారం గ్రామ ప్రజలు, ప్రవీణ్ కుటుంబ సభ్యులకు కన్నీటి పర్యంతమవుతున్నారు. అతని క్షేమం గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం ప్రవీణ్ ఆచూకీ కోసం బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు ఢల్లీలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రవీణ్‌ను సురక్షితంగా విడిపించేందుకు భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ విజ్ఞప్తి చేస్తున్నారు. విదేశీ గడ్డపై ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్న తమ బిడ్డను త్వరగా స్వదేశానికి తీసుకురావాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. మాలిలో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో.. ప్రవీణ్ త్వరగా క్షేమంగా తిరిగి వస్తాడనే ఆశతో బండసోమారం గ్రామం మొత్తం ఎదురుచూస్తోంది.

# వివాహ వయస్సు రాకున్నా సహజీవనం చేయొచ్చు..
## రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు

రాజస్థాన్: యువతీయువకుల సహజీవనం విషయంలో రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహ వయస్సు రాకున్నా సరే యువతీయువకులు మేజర్లయితే పరస్పర ఆమోదంతో సహజీవనం చేయొచ్చని స్పష్టం చేసింది. వివాహ వయస్సు రాలేదన్న కారణంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాదనలేమని పేర్కొంది. ఈ మేరకు 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడి సహజీవనం కేసులో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. యువకుడికి వివాహ వయస్సు రాలేదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. యువతి కుటుంబ సభ్యుల నుంచి హాని ఉందన్న యువకుడి ఆందోళన నేపథ్యంలో ఆ జంటకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. రాజస్థాన్ హైకోర్టులో 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడు ఓ పిటిషన్ దాఖలు చేశారు. తామిద్దరమూ పరస్పర అంగీకారంతో సహజీవనం చేస్తున్నామని అందులో పేర్కొన్నారు. అయితే, యువతి కుటుంబం దీనిని వ్యతిరేకిస్తూ తమను చంపేస్తామని బెదిరిస్తోందని, తమకు రక్షణ కల్పించాలని యువకుడు కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆ జంట ఆరోపించింది. ఈ జంటలో యువకుడికి వివాహ వయస్సు (21 ఏళ్లు) రాలేదని, సహజీవనం కొనసాగించేందుకు అనుమతి ఇవ్వకూడదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు విన్నవించారు. అయితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయస్సు రాలేదనే కారణంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన స్వేచ్ఛా హక్కును హరించలేమని పేర్కొంది. భారతీయ చట్టాల ప్రకారం సహజీవనాన్ని నిషేధించలేమని.. దీనిని నేరంగా కూడా చూడలేమని జస్టిస్ అనూప్ ధండ్ స్పష్టం చేశారు.

## శాంతిభద్రతలపై రాజీపడేది లేదు

ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి.. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీడాన్స్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది' అని సీఎం గుర్తుచేశారు.

## యువతను దోచుకుంటున్నారు

తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుంటున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, పోస్టుల భర్తీ విషయంలో ముందుకెళ్లకుండా న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో అకడమిక్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె. కిశోర్‌కుమార్‌రెడ్డి, మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించారు. నెలవారీ గౌరవవేతనం ప్రాతిపదికన.. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు సింగిల్ జడ్జి వీరి అభ్యర్థనను తిరస్కరించడంతో ధర్మాసనం దగ్గర అప్పీల్ చేయగా విచారణ జరిపింది.. స్టే విధించింది. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీని తప్పుబడుతూ.. భర్తీ ప్రక్రియపై స్టే ఇవ్వొద్దన్న ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. విశ్వవిద్యాలయం అక్టోబర్ 31న ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వివిధ విభాగాలలో అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని చూస్తోంది. అయితే, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను పాటించడం లేదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ పోస్టులకు నెలవారీ గౌరవవేతనం మాత్రమే ఇస్తున్నారని, ఇది శాశ్వత నియామకాలకు విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు తాజాగా ఏపీ హైకోర్టు స్టే విధించింది.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

## ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్తితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్ఠంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభిజించారు. 500 కిలోమీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలోమీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాఉ. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు. కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రస్తావించారు. దీనికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

## విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్
### - మానవతా సంక్షోభం నెలకొందని పిల్
### - తక్షణమే జోక్యం చేసుకోవాలని కోర్టుకు అభ్యర్థన

న్యూఢల్లీ: ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. గత కొన్ని రోజులుగా 1,000కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్' పేరుతో న్యాయవాది నరేంద్ర మిశ్రా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. విమానాల రద్దు, తీవ్ర జాప్యం కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో 'మానవతా సంక్షోభం' తలెత్తిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వృద్ధులు, పసిపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారితో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీరు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పౌరుల జీవించే హక్కు (ఆర్టికల్ 21)కు తీవ్ర విఘాతం కలిగించడమేనని తెలిపారు. పైలట్ల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన విమాన డ్యూటీ సమయ పరిమితి నిబంధనల అమలులో ప్రణాళిక లోపం వల్లే ఈ అంతరాయాలు ఏర్పడ్డాయని ఇండిగో బహిరంగంగా అంగీకరించింది. అయితే, ఈ మార్పులను ముందుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవడంలో ఇండిగోతో పాటు డీజీసీఏ కూడా విఫలమయ్యాయని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని కీలక మార్గాల్లో టికెట్ ధరలను రూ.50,000 వరకు పెంచి ప్రయాణికులను బందీలుగా మార్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విమానాల రద్దు వల్ల చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఇతర విమానాల్లో లేదా రైళ్లలో ఉచితంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ఇండిగోను ఆదేశించాలని అభ్యర్థించారు. అలాగే డీజీసీఏ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సమగ్ర నివేదిక సమర్పించేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు.

# యూనిలేటరల్ బైపోర్టల్ ఎండోస్కోపీ స్పైన్ సర్జరీల'పై కాన్ఫరెన్స్ లైవ్ వర్క్ షాప్

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశ్రీ పుల్లెల గోపీచంద్**





**హైదరాబాద్, (నినాదం):** యశోద హాస్పిటల్స్-హైటెక సిటీ ఆధ్వర్యంలో "యూనిలేటరల్ బైపోర్టల్ ఎండోస్కోపీ"పై 2 రోజుల అంతర్జాతీయ కానరేన్స్ , లైవ్ వర్క్ షాప్ ను విజయవంతంగా నిర్వహించారు. లైవ్‌హెవర్క్‌షాప్‌లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న బ్యాడ్మింటన్ కోచ్ పద్మశ్రీ పుల్లెల గోపీచంద్, యశోద హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి. యస్.రావుతో కలిసి సదస్సును ఈ ప్రారంభించారు. పద్మశ్రీ పుల్లెల గోపీచంద్, మాట్లాడుతూ... దేశంలో ముఖ్యంగా స్పోర్ట్స్ ఇంజురీస్ (క్రీడల వల్ల ఏర్పడే గాయాలు) చాలా తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. క్రీడా గాయాలు, వెన్నెముక సమస్యలు, ముఖ్యంగా నడుము నొప్పి ఎల్‌బీపీ, భారతీయ అథ్లెట్లలో చాలా సాధారణం అన్నారు. క్రీడలలో శ్రేష'తను పెంపొందించడానికి ఖచ్చితత్వం, నైపుణ్యం నిరంతర అభ్యాసం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ యశోదా హాస్పిటల్ గ్లోబల్ యుబీఈ కాన్-2025 ప్రపంచ స్థాయి క్రీడల్లో కనిపించే అదే క్రమశిక్షణ , ఆవిష్కరణ సూర్తిని సూచిస్తుందనీ. సర్జన్లకు సూర్తినిచ్చే ఇలాంటి కార్యక్రమంలో నేను భాగం కావడం నాకు ఎంతో గౌరవంగా ఉందని, పుల్లెల గోపీచంద్ అన్నారు. యశోద గ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి. యస్. రావు , మాట్లాడుతూ.. మినిమల్లీ ఇన్వాసివ్ , ఎండోస్కోపిక స్పైన్ సర్జరీ వైద్య విభాగం ఇప్పుడు ఎంతో అత్యాధునికతను సంతరించుకుంటూ, రోజు రోజుకూ తన పరిధిని విస్తరించుకుంటున్నదన్నారు. వైద్య విజ్ఞాన శాస్త్రంలో చోటుచేసుకుంటున్న సరికొత్త ఆవిష్కరణలపై దృష్టిసారించేందుకు, ఈ గ్లోబల్ యు.బి.ఇ. కాన్-2025 ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. వివిధ దేశాల వైద్య నిపుణులతో, మన వైద్యులు తమ వైద్య విజ్ఞానాన్ని పంచుకోవడానికి, పెంపొందించుకోవడానికి ఇది ఒక ముఖ్యమైన వేదికగా నిలిచిందని అన్నారు. గ్లోబల్ యు.బి.ఇ. కాన్-2025ను నిర్వహించడం ద్వారా క్లినికల్ ఎక్సలెన్స్, సర్జికల్ ఇన్నోవేషన్, గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ ను అభివృద్ధి చేయడంలోనూ, తెలుగు ప్రజలకు ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలు అందించడంలోనూ యశోద హాస్పిటల్స్ నిబద్ధతను తెలిపారు. యుబీఈ(యూనిలేటరల్ బైపోర్టల్ ఎండోస్కోపీ) ఇతర అధునాతన మినిమల్లీ ఇన్వాసివ్, ఎండోస్కోపిక స్పైన్ సర్జరీ విధానాలలో తన అసాధారణ నైపుణ్యానికి గుర్తింపు పొందిన డాక్టర్. బాలరాజశేఖర్ చంద్ర, అద్భుతమ్మైన ఫలితాలతో వేలాది సంక్లిష్ట వెన్నెముక శస్త్రచికిత్సలు చేశారనీ. ఆయన మార్గదర్శక కృషి ఆయనను ప్రపంచ వెన్నెముక శస్త్రచికిత్స సమాజంలో అత్యంత గౌరవనీయమైన వ్యక్తులలో ఒకరిగా నిలిపిందని. డాక్టర్. జి. యస్. రావు , తెలిపారు. యశోద హాస్పిటల్స్-హైటెక సిటీ, సీనియర్ న్యూరో , ఎండోస్కోపిక స్పైన్ సర్జన్ డాక్టర్. బాలరాజశేఖర్ చంద్ర మాట్లాడుతూ.. "గ్లోబల్ యు.బి.ఇ. కాన్-2025 అనేది కేవలం ఒక సమావేశం కాదు! ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోగులకు మినిమల్లీ ఇన్వాసివ్ ,ఎండోస్కోపిక వెన్నెముక శస్త్రచికిత్సను ఖచ్చితమైనదిగా, సురక్షితమైనదిగా అందుబాటులోకి తీసుకురావడానికి ఒక వేదిక అని తెలిపారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎండోస్కోపిక స్పైన్ సర్జరీ విధానంతో రోగులకు అతితక్కువ కోత, అత్యంత తక్కువ హాస్పిటల్ స్టే, అతి తొందరగా ,అత్యంత సురక్షితంగా రోగి కోలుకునే అవకాశాలు కూడా చాలా ఎక్కువయ్యాయన్నారు. ఈ రెండు రోజుల అంతర్జాతీయ కానారేన్స్,లైవ్ వర్క్ షాప్ ప్రముఖ జాతీయ ,అంతర్జాతీయ వైద్య నిపుణుల సమక్షంలో ఆచరణాత్మక, పరిశీలన ఆధారిత అభ్యాసం ద్వారా ఎండోస్కోపిక వెన్నెముక శస్త్రచికిత్స నైపుణ్యాలను మెరుగుపరచడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ముఖ్యమైనవి లైవ్ ఎండోస్కోపిక వెన్నెముక శస్త్రచికిత్సలు,హెు హ్యాండ్స్-ఆన్ శిక్షణ వర్క్‌షాప్, నమూనా ఎండోస్కోపిక స్పైన్ సర్జరీ శిక్షణా సెషన్‌లు ,కేసు ఆధారిత చర్చలు అత్యంత అధునాతన నైపుణ్యాలతో సర్జన్లను శక్తివంతం చేయడం మరియు ఎండోస్కోపిక వెన్నెముక శస్త్రచికిత్స యొక్క భవిష్యత్తును రూపొందించడం మా లక్ష్యం" అని డాక్టర్. బాలరాజశేఖర్ చంద్ర అన్నారు.


## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI

పిబిబి జూబ్లీహిల్స్ బ్రాంచ్ (04155), ప్లాట్ నెం. 1272, రోడ్ నెం. 63, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033.

**జప్తు చేయబడిన కారు ఇ-వేలం**

క్రింద తెలిపిన మా రుణగ్రహీత కారును "ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే" నిబంధనపై ఇ-వేలము వేయుట కొరకు ఇ-కొటేషన్లు కోరబడుతున్నారు. రుణగ్రహీత నెలసరి వాయిదాలు చెల్లించుటలో విఫలమైనందున బ్యాంకు వారు కారును జప్తు చేసి వాటిని **తేది: 13.12.2025న ఆన్‌లైన్** ద్వారా వేలం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు ఖాతా నెం. & బ్రాంచ్ పేరు | కార్ల వివరణ, రిజిస్ట్రేషన్ నెంలు./ మోడల్/తిరిగిన కి.మీ.లు | రిజర్వుధర & ధరావత్తు | వేలము సమయం | కారు వివరములు కొరకు సంప్ర. నెంలు. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ పరిచూరి సతీష్ ఖతా నెం. 35311733185 బ్రాంచ్ పేరు: పిబిబి జూబ్లీహిల్స్ బ్రాంచ్ (04155) | MARUTI SUZUKI INDIA LIMITED MARUTI SWIFT - ZXI BSIV / KMS 263479 MFG 2015 / TS 07 ET 3220 / PETROL Chassis No: MA3EHKD1S00886080DF | రూ. 1,80,000/- & రూ. 18,000/- | ఉ. 11.30 గంll నుండి మ. 12.00 గంll వరకు | విరించి అసోసియేట్స్ 9346796663 |

ఇ-వేలము యొక్క నియమనిబంధనలు: (1) పైన తెలిపిన ఇ-వేలమును "ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే పద్ధతిన" "ఆన్‌లైన్" ద్వారా నిర్వహించబడును. సదరు వేలమును బ్యాంకు వారి ఆమోదిత సర్వీసు ప్రొవైడరు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బిఎం ధరణి (9948182222) వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలము బిడ్ ఫారమ్ (అనుబంధము-2, అనుబంధము-3) డిక్లరేషన్ ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నిబంధనలు మరియు షరతులు కలిగిన ఇ-వేలము టెండరు డాక్యుమెంట్ https://www.bankeauctions.com నందు లభించును. (2) అధీకృత అధికారికి తెలిసిన సమాచారం ప్రకారము చరాస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు చరాస్తి యొక్క రుణమునకు సంబంధించి బిడ్ దాఖలుకు పూర్వమే చరాస్తులపై ప్రభావితమగు క్లయిములు/హక్కులు/బకాయిలపై వారంతట వారే క్షుణ్ణంగా విచారించుకొనవలెను. ఇందుకు సంబంధించి ఇ-వేలము ప్రకటనపై బ్యాంకు వారు ఎటువంటి హామీలకు కట్టుబడరని గమనించగలరు లేదా ఎటువంటి వినతులకు తావులేదు. బ్యాంక్‌కు తెలిసి లేక ప్రస్తుతమున్న మరియు భవిష్యత్ రుణములతో చరాస్తులు అమ్మబడును. అయినప్పటికి ఏవైన థర్డ్ పార్టీ క్లయిములు/హక్కులు/బకాయిలపై అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు. (3) రిజర్వు ధరలో 10% మొత్తమును **బ్రాంచ్ మేనేజర్, పిబిబి జూబ్లీహిల్స్ బ్రాంచ్**, వారి పేరున **తేది: 12.12.2025న సా. 04.00 గంllలలోగా** డిడి (డిమాండ్ డ్రాఫ్ట్) రూపంలో చెల్లించవలెను. విజయవంతమైన బిడ్డరు మిగిలిన మొత్తమును పైన తెలియజేయబడిన ఖాతాకు అదే రోజున వేలము ముగిసిన వెంటనే అమ్మకం ధరను చెల్లించవలెను. లేనిచో ఇప్పటికే చెల్లించిన బయానాను స్వాధీనము చేసుకొనబడును మరియు సదరు చరాస్తిని తిరిగి వేలం వేయుటకు బ్యాంక్‌కు పూర్తి స్వేచ్ఛ కలిగియుండును. (4) సదరు అమ్మకము బ్యాంకు వారు సూచించిన రూల్స్/నిబంధనలకు లోబడి అంతేగాక ముందస్తుగా ఎటువంటి కారణం తెలుపకుండా అన్నియు/ఏదైనా ఆఫర్లను స్వీకరించుట లేదా నిరాకరించుటకు బ్యాంకుకు పూర్తి హక్కు కలదు. (5) అన్ని అవసరమైన పత్రములను విజేత బిడ్డరుకు అతని పేరు మీద బ్యాంక్ వారు వాహనమును బదిలీ చేయుదురు. (6) వాహనములను **తేది: 11.12.2025 & 12.12.2025** నుండి ప్రదర్శించబడును. (7) రూ. 5,00,000/- కంటే తక్కువగా ఉంటే బిడ్ ఇంక్రిమెంట్ రూ. 2,000/-గా ఉండును & రూ. 5,00,000/- కంటే మించినచో రూ. 5,000/-గా ఉండును. (8) వేలము యొక్క వ్యవధి అరగంట సమయముతో ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమితంగా పొడిగించబడును. (9) వేలములో పాల్గొనుటకు వినతి పత్రము/కెవైసి పత్రములు/ధరావత్తు చెల్లింపు ధృవీకరణ పత్రములు మొ॥నవి దాఖలు/అప్‌లోడింగ్ కొరకు తేది మరియు సమయం: **12.12.2025న సా. 04.00 గం॥లలోగా** దాఖలు చేయవలెను.

**తేది: 06.12.2025** — సం/-అసిస్టెంట్ జనరల్ మేనేజర్


# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భక్తి శోభ

**ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో**

**ఘనంగా అయ్యప్ప పడిపూజ**





**గోదావరిఖని, డిసెంబర్ 6 (నినాదం):** గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం శుక్రవారం ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయింది. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, వారి సతీమణి మనాలి ఠాకూర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప పడి పూజ ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఆలాపనలతో, భక్తుల నినాదాలు మారుమోగగా, అస్తమయ వేళ వెలిగించిన దీపాల కాంతిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు ప్రాంత ప్రజల ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి కోసం అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. దీపాల కాంతిలో సాగిన హారతులతో క్యాంప్ కార్యాలయం ఆవరణ మరింత పవిత్రతను సంతరించుకుంది. పడి పూజకు హాజరైన భక్తులు సన్నిధిలో నిండైన భక్తిశ్రద్ధతో ప్రార్థనలు చేశారు.స్థానిక నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం మరింత సందడిగా మారింది. రాత్రి వేళ స్వామివారి నామస్మరణలతో సాగిన ఈ వేడుక రామగుండం ప్రాంతంలో భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది.


## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, "కనకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000. బ్రాంచ్: కరీంనగర్

**అమ్మకం సహిత వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ అమ్మకపు నోటీసును జారీ చేస్తున్నాము, ఈ తేది నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడినట్లుగా వారి రుణ బాధ్యతను క్లియర్ చేయమని సలహా ఇస్తున్నాము, విఫలమైనచో బకాయిలను వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8లోని సబ్ రూల్ 6లోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల ప్రకారం ఈ క్రింద తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. క్ర.సం 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు సదరు చట్టము క్రింద వేలం నోటీసుగా కూడా ఇది పరిగణించబడుతుంది.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/ల & హామీదారు/ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనత తేది | రావలసిన బకాయి మొత్తం రూ. లలో | రిజర్వు ధర మరియు బయానా మొత్తం రూ. లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | MHL0109 0008162 | తుంగపిండి పద్మ, తుంగపిండి ప్రేమ్ కుమార్ & తుంగపిండి శ్రావణ్ కుమార్ | తెలంగాణ, పిన్: 505514, కరీంనగర్, అంథర్గాన్ టెక్స్‌టైల్స్ పి.ఓ., కరీంనగర్, అంబేద్కర్ విగ్రహం దగ్గర, పెద్దపల్లి, అంథర్గాన్, అంబేద్కర్ నగర్, ఇంటి నెం. 2-7 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** దేరవేణి ఎల్లమ్మ ఖాళీ స్థలం, **పడమర:** జి.పి. రోడ్డు, **దక్షిణం:** తుంగపిండి లక్ష్మినారాయణ ఇల్లు, **ఉత్తరం:** కాంపెలి దేవేంద్ర ఖాళీ స్థలం. | 07-10-2025 | రూ. 10,11,282/- | రూ. 10,50,000/- & రూ. 2,62,500/- | 13-12-2025 | 10-01-2026 మ. 03.00 గం॥ల వరకు |

**వేలం ప్రదేశం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, భవనము నెం. 3-5-339, 1వ అంతస్తు, ఎస్‌బిఐ ఎదురుగా, గాంధీ రోడ్డు, కరీంనగర్ జిల్లా, తెలంగాణ, పిన్-505001.

**నియమ నిబంధనలు:** (1) వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి గల బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి ద్వారా బయానా సగదును డిపాజిట్ చేయాలి. (2) విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన బయానాను మినహాయించి అతని/ఆమె పేరున నిర్ణయించబడిన అమ్మకము పై వెంటనే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, మిగిలిన అమ్మకంపు ధరను అమ్మకం తెలియజేసిన తేది నుండి 15 రోజులలోపు చెల్లించాలి. (3) విజయవంతమైన బిడ్డరు చెల్లింపులను అమలు చేయడంలో విఫలమైనట్లయితే లేదా ఏదైనా పద్ధతిలో అమ్మకపు నిబంధనలకు కట్టుబడి ఉండటంలో విఫలమైతే, ఇంతకుముందు డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు అతను/ఆమె సదరు జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్రెయిమును కలిగి ఉండరు. (4) ఏదైనా కారణం చేత, బహిరంగ వేలం రోజున, రిజర్వు ధర కార్యరూపం దాల్చకపోతే, అప్పుడు ఆ తర్వాత అనుకూలమైన తేదీన సంబంధిత ఆస్తితో లావాదేవీ చేయుటకు రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందాన్ని పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంటుంది. (5) అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన ఉంటుంది, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం/ సెమీ ప్రభుత్వం నుండి క్లైయిములు/బకాయిల ఏవైనా ఉంటే వాటి గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయి ఉన్న ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించాలి. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో కలుపుకొని అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. (6) అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన/అమ్మకం యొక్క ఏవైన నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం లేకుండా అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి హక్కును కలిగి ఉన్నారు. (7) బయానా మొత్తాన్ని చెల్లించడానికి ఆసక్తి గల బిడ్డరు వేలం తేది కంటే ముందుగా కార్యాలయ వేళల్లో కంపెనీచే నిర్వహించబడిన ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించుకొనవచ్చును. (8) ఇది పైన తెలిపిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని గమనించగలరు. కానీ వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి సాధారణ ప్రజలకు ఆహ్వానం మాత్రమే.

**తేది: 07.12.2025, ప్రదేశం: కరీంనగర్, తెలంగాణ,** — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున


# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం) :** నగర శివారులో ని ఖానాపూర్ చౌరస్తా వద్ద బీహార్ కి చెందిన రాంనాథ్ మెహతా అనే వ్యక్తి గంజాయి అమ్ముతున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు మూడో టౌన్ ఎస్సై హరి బాబు అరెస్ట్ చేశారు. అతని వద్ద 250 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొన్నారు. అక్కడే గంజాయి సేవించిన ఏడుగురిని పట్టుకొని, వారికి టెస్ట్ చేయగా పాజిటివ్ గా వచ్చింది.గంజాయి అమ్మే వ్యక్తి పై గంజాయి తాగిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు : రామకృష్ణారెడ్డి



**రాజేంద్రనగర్ డిసెంబర్ 6 (నినాదం) :** భారత రాజ్యాంగ నిర్మాత మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా మణికొండ లోని శివాజీ నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృషా?రెడ్డి .ఈ సందరరేగా శనివారం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భారతదేశానికి దిశా-దశలను చూపిన మహోన్నత వ్యక్తి. బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమైనది. సమాన హక్కులు, సామాజిక న్యాయం, మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేలా రూపొందించిన చట్టాలు ఆయన దూరదృష్టికి నిదర్శనం అని పేర్కొన్నారు. "తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ప్రపంచవ్యాప్తంగా విశ్వ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ అనేక దేశాలకు ఆదర్శమూర్తి. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు అందరికీ మార్గదర్శకాలను కొనసాగించడం మనందరి బాధ్యత" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్ , నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు , నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ , నాయకులు బషీర్ , శ్రవణ్ కుమార్ , గంగాధర్ , సంతోష్ కుమార్ , మణికొండ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాల్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సిబ్బంది కొరత

**సిబ్బంది లేక విలవిలలాడుతున్న ప్రజలు**

**పట్టించుకోని పై అధికారులు**



**అల్వాల్, డిసెంబర్ 4( నినాదం) :** మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో గత నెల రోజులుగా నుంచి స్వయంగా సబ్ రిజిస్టర్ రెడ్డిపల్లి శ్రీకాంత్ ప్రజలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిమగ్నమై తనే ప్రజల ఈ కె వై సి తీసుకోవటం, చెక్ లిస్ట్ వంటి పనులు చేయటం జెరుగుతుందని ప్రజలు తెలియజేశారు. నూతనంగా ఉప్పల్ కార్యాలయం నుంచి మల్కాజ్గిరిరిజిస్ట్రేషన్ కార్యాలయంకు వచ్చిన ఉద్యోగి మహేష్ తన పనులని సకాలంలో చేయక పోగా, కాలయాపన చేస్తూ, అటు ప్రజలకు వెంటనే ఇవ్వవలసిన ఈసి, సిసి, మార్కెట్ విలువల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వకుండావారినిరెండు రోజులు కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నాడని, దీనిపై సబ్ రిజిస్ట్రార్ కి ఫిర్యాదు చేయగా, తాను కొత్తగా వచ్చాడు, సమయం పడుతుందని తెలపడంవిడ్డురంగా ఉందని ప్రజలు వాపోయిస్తున్నారు. మరోపక్క సబ్ రిజిస్ట్రార్ తెలియజేస్తూ సీనియర్ అసిస్టెంట్కు ఆరోగ్య సమస్య వల్ల తనవిధులని పూర్తి చేయలేకపోవటం బాధాకరంగా ఉందని అందుకే అన్ని బాధ్యతలు తనే చేపట్టి రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు పూర్తి చేస్తున్నాని తెలియబరిచ్చారని అన్నారు. ప్రతి రిజిస్ట్రేషన్కు రెండు గంటల సమయం పడుతుందని ఇలా అయితే స్లాట్ పద్ధతి ఎందుకు ఉందని ప్రజల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు స్లాట్ విధానం మొదలైతే సబ్ రిజిస్టర్ మాత్రం 11:30 గంటలకు కార్యాలయానికి రావటం ఏంటని ప్రజలు నిలదీస్తున్నారు. ఇష్టనుసారంగా మారిన మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయ సబ్ రిజిస్ట్రార్ రెడ్డి పల్లి శ్రీకాంత్ పై చర్యలు చేపట్టాలని రెవెన్యూ శాఖను కోరుతున్నారు. ఇప్పటికే పేరుకుపోయిన ఈసీ, సిసి, పాత మరియు కొత్త మార్కెట్ విలువలతో పాటు, వివాహ ధ్రువీకరణ పత్రాల జారికొరకు నాలుగైదు రోజుల జాప్యం జరుగుతున్నదని, రిజిస్ట్రేషన్ పూర్తనా దస్తవేజులు కూడా మూడు రోజుల తర్వాత స్కానింగ్ చేస్తున్నారని ప్రజలు తీవ్రంగా మండి పడుతున్నారు. ఇకనైనా వెంటనే సమస్యపై జిల్లా రిస్టార్ దృష్టి సారించి వెంటనే సమస్యలని పరిష్కరించాలని అదేవిదంగా మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబందిని భర్తీ చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. స్లాట్ బుక్ చేసుకున్న వారి రిజిస్ట్రేషన్లని సమయంలో పూర్తి చేయాలనీ, వృద్ధులు, ఎన్ఆర్ఐ, వివిఐపి వ్యక్తులు కోరుతూ, కొన్ని సమయంలో కార్యాలయ సిబ్బంది తమ ఈకేవైసీ రావటం లేదని, వివిధ రకాల సమస్యలు చూపిస్తూ గంటల తరబడి ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన ప్రకారం రిజిస్ట్రేషన్ కార్యకలాపాలలో సులువైన పద్ధతి తెచ్చామాని పలికే రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్యులు స్వయంగా మల్కాజ్గిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వచ్చి చూస్తే ప్రజలు పడే ఇబ్బంది అవుతుందని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్టర్ చొరవ తీసుకొని మల్కాజిగిరి కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తూ తమ విధులైన ఈసి, సిసి, వివాహ, మార్కెట్ విలువలను నిర్లక్ష్యం చేయకుండా వేణు వెంటనే ఇచ్చేవిదంగా ఆదేశాలు జారిచేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

# వేదాలు సరిగా చెప్పలేదని చితకబాదారు


**మాస్టర్ ఈకె పాఠశాల ప్రిన్సిపాల్ దాష్టీకం**

**ఆరో తరగతి విద్యార్థి ఒంటిపై, చెవిపై తీవ్ర గాయాలు**

**యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలి**

**పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు బి.వీరభద్రం**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబరు6(నినాదం) :** కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని మాస్టర్ ఇకే పాఠశాలలో జయసూర్య అనే 6 తరగతి చదివే విద్యార్థి పాఠశాలలో వేదాలు నేర్పే క్రమంలో విద్యార్థి సక్రమంగా వేదం చదవలేదని ప్రిన్సిపల్ చితకబాదారు. విద్యార్థి ఒంటిపై, చెవిపై తీవ్ర గాయాలయ్యాయి. విద్యార్థి తల్లిదండ్రులు పిడిఎస్ యూ జిల్లా నాయకత్వాన్ని ఆశ్రయించగా వెంటనే డిఇఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. డీఈఓ విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందరరేగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బి.వీరభద్రం మాట్లాడుతూ.. మాస్టర్ ఈకే పాఠశాలలో వేదాలు, శ్లోకాలు పేరుతో విద్యార్థులను మతతత్వ రొంపిలోకి దింపి చిన్న వయసులోనే తమ మెదడులను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. మాటలు సరిగ్గా రాని విద్యార్థిపై తనకు కాస్త నత్తి ఉందని చెప్పినప్పటికీ వేదాలు సక్రమంగా చదవలేదని ప్రిన్సిపల్ తీవ్రంగా కొట్టారని తెలిపారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. తల్లిదండ్రులు ఎందుకు కొట్టారని నిలదీయగా పొంతనలేని సమాధానాలు చెబుతూ, బెదిరింపులకు దిగారని, ఈ ఘటన పట్ల జిల్లా విద్యాశాఖ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి, లేనియెడల పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# సామాజిక సేవలో యువత భాగస్వాములు కావాలి

**స్వామి వివేకానంద సేవ బృందం అధ్యక్షుడు శివకుమార్**




**కల్వకుర్తి, డిసెంబర్ 06 (నినాదం) :** సామాజిక సేవలో యువత భాగస్వాములు కావాలని స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు జాతీయ యువజన అవార్డు గ్రహీత శివకుమార్ పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద సేవా బృందం,భారతదేశ ఐక్యరాజ్య సమితి వాలంటీర్స్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ వాలంటీర్స్ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువత నాయకత్వ లక్షణాలు దేశంలో సామాజిక సేవల వలన ఉపయోగాలపై స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ యువత సామాజిక సేవలో ముందుకు రావడం వల్ల దేశాభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఐక్యరాజ్య సమితి వాలంటీర్స్ సంస్థలో ప్రతిఒక్కరు ఆన్లైన్ లో వాలంటీర్స్ గా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఐక్యరాజ్యసమితి వాలంటీర్స్ సంస్థలో పేరు నమోదు చేసుకోవడం వల్ల యువతకు అంతర్జాతీయ స్థాయిలో పని చేసే అవకాశం దొరుకుతుందని తెలిపారు.యువత చదువుతో పాటు సామాజిక స్పృహ పెంచుకొని దేశ సమస్యలపై యువత కొత్త ఆలోచనలు తయారు చేయాలని కోరారు. యువతకు ప్రభుత్వాలు చాలా అవకాశాలు కల్పిస్తున్నాయని, వాటిని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందరరేగా ఆయన సూచించారు.అనంతరం కల్వకుర్తి ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు జాతీయ యువజన అవార్డు గ్రహీత శివకుమార్ ఐక్యరాజ్య సమితి వాలంటీర్స్ టీషర్ట్స్,డైరీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి, అధ్యాపకులు, స్వామి వివేకానంద సేవా బృందం సభ్యుడు లక్ష్మినర్సింహ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**డీఎస్పీవెంకట్ రెడ్డి**

**స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన**

**కల్వకుర్తి, డిసెంబర్6 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు స్వేఛాయుత వాతావరణంలో తమ ఓటును వినియోగించుకోవాలని కల్వకుర్తి డీఎస్పీ వెంకట్ రెడ్డి సూచించారు.శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని లింగసానిపల్లి,గుండూరు మార్చాల,గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ సైరెడ్డి వెంకట్ రెడ్డి పరిశీలించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడుతూ, ఓటర్లు స్వేఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఎన్నికల వేళ సంఘ విద్రోహ శక్తులు ఎలాంటి దౌర్జన్యాలకు,బెదిరింపులకు పాల్పడిన పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఈ సందరరేగా ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంట ఎస్సై మాధవరెడ్డి,సిబ్బంది ఉన్నారు.



# జమ్మికుంట గడ్డమీద దుమ్ము లేపుతున్న మల్లన్న పాట

**సిడి ఆవిష్కరించిన పొనగంటి మల్లయ్య**



**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం) :** జమ్మికుంట పట్టణ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నగంటి మల్లయ్య పై నితీష్ పటేల్ ఆధ్వర్యంలో నిమ్మల వెంకటేష్ రాసిన పాట సిడిని శనివారం ఆవిష్కరించారు. మున్సిపల్ పరిధిలోని లైబ్రరీ సమీపంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మల్లయ్య చేసిన అభివృద్ధి పనులపై పాట రూపంలో అందిస్తూ విడుదల చేసిన పాట ప్రజల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ పాటల సిడిని మల్లయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా పొన్నగంటి మల్లయ్య మాట్లాడుతూ, తన రాజకీయ ప్రస్థానంలో చేసిన అభివృద్ధి పనులను పాటల రూపంలో మలిచి తనపై అభిమానంతో అందించిన నితీష్ పటేల్ ను మల్లయ్య అభినందించారు. భవిష్యత్తులో కూడా తన జీవితం ప్రజాసేవకే అంకితం అని సాధ్యమైనంతవరకు ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని ఆయన తెలిపారు. గతంలో నేను చేసిన సేవలను మరోసారి గుర్తు చేయడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఇదేవిధంగా ప్రజాసేవకు అంకితం అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మానుపాటి సూర్య నాయకులు తిరుపతి శ్రీనివాస్ ప్రభుదాస్ పాతకాల ప్రవీణ్ డాన్ రమేష్ తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నైరాశ్యంలో యువత..

**నిరుద్యోగం ప్రధాన సమస్య**

**ధర్మపురిలో యువకుడి ఆత్మహత్య**



**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం) :** నానాటికి యువతలో ఆందోళన, నిరాశ స్థాయిలు పెరగటం మూలాన అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఒత్తిడిని తట్టుకోలేక కొందరు , ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనలేక కొందరు బలహీనమైన క్షణం లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ డేటాతో పాటు వివిధ అధ్యయనాల ప్రకారం దేశంలో ప్రతి గంటకూ కనీసం ఒకరు ఆత్మ హత్య చేసుకుంటున్నారంటే వారిలో ఉన్న ఒత్తిడి ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల కాలంలో ప్రధానంగా యువతను మానసిక సమస్యలు పీడిస్తున్నాయి. చదువుల ఒత్తిడిలో విద్యార్థులు, కెరీర్, ఉద్యోగాలు అంటూ యువత తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొలేక ఆందోళనను సమస్యలను కుటుంబ సభ్యులకు బంధువులకు చెప్పుకోలేక ఇబ్బందుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈయువతరం ఎదుర్కొంటున్న పరిస్థితి సమాజంలో అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. తాజాగా ధర్మపురి పట్టణంలో మానసిక వేదనకు గురై ఒక యువకుడు ఉరివేసుకొని మృతి చెందిన ఘటన పట్టణంలో తీవ్ర విషాదం నింపింది. ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురికి చెందిన చెరుకు రాకేష్ (33) అనే వ్యక్తి నాలుగు నెలల క్రితం ఉపాధి నిమిత్తం కువైట్ దేశం వెళ్ళి అక్కడ పని సరిగా లేక వారం రోజులకే ఇంటికి తిరిగి వచ్చాడు. అప్పటినుండి తాను కువైట్ వెల్లడం వల్ల చాలా డబ్బు నష్టపోయానని తరచూ బాధపడుతూ ఉండేవాడు. కుటుంబ సభ్యులు , స్నేహితులు ఎన్నిసార్లు సర్ది చెప్పినా వినకుండా బాధపడుతూ ఎప్పుడు ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా ఉండేవాడు. శనివారం ఉదయం తన తండ్రి చెరుకు సత్తన్నతో కువైట్ వెళ్లి డబ్బు నష్టపోయిన విషయాన్ని గురించి చెప్పుకొని బాధపడ్డాడు. మధ్యాహ్నం ఒక గంట సమయంలో స్నేహితుడైన కాశెట్టి నాగరాజు ట్రావెల్స్ షాప్ కి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి ట్రావెల్ షాపులో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కి చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడినట్లు ఎస్ ఐ తెలిపారు. ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్న రాకేష్ కు భార్య ఇద్దరు కొడుకులు సంతానం ఉన్నారు. తండ్రి చెరుకు సత్తన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప దీక్షాపరులకు బిక్ష ఏర్పాటు

**గుండాల, డిసెంబర్ 6 (నినాదం):**

మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప పీఠం వద్ద శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది అయ్యప్ప దీక్షాపరులకు అన్నదానం( భిక్ష ) ఏర్పాటు చేశారు. పోలీస్ సిబ్బంది స్వయంగా వారే వంటావార్పు చేపట్టి, సుమారు 40 మంది అయ్యప్ప దీక్షాపరులకు అన్నప్రసాదాన్ని వడ్డించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం అయ్యప్ప దీక్షా పరులు దాతలైన పోలీస్ సిబ్బందికి ఆ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. దాతలు మాట్లాడుతూ అయ్యప్ప దీక్షాపరులకు ఈ కార్యక్రమం చేపట్టడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, కార్తీక మాసం వచ్చిందంటే అయ్యప్పలు గ్రామంలో తిరుగుతుంటే సాక్షాత్తు ఆ అయ్యప్ప స్వామే దిగి వచ్చినట్టు అనిపిస్తుందని ఉద్వేగంగా తెలిపారు. ఈ భిక్ష కార్యక్రమంలో గురు స్వాములు తౌడోజు సురేష్ స్వామి, వెలిశాల నరేష్ స్వామి, గడ్డం నారాయణ స్వామి, గుండెబోయిన నాగరాజు స్వామి, అయ్యప్ప దీక్షాపరులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 06 (నినాదం)**




పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు వేసేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎన్నికల విధులు నిర్వహిం చే ఓటర్లకు, అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుం దని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ సెంటర్/ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసి నట్లు కలెక్టర్ తెలిపారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓ టు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8న, రెండవ విడతలో పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్ని కల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 12న, మూడవ విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వ హించే సిబ్బంది డిసెంబర్ 15న ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవా లని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





## మలబార్‌లో బ్రైడల్ జువెలరీ షో

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):**

నిజామాబాద్ నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో 'బ్రైడల్ జువెలరీ షో' ని ప్రారంభించారు. ఈనెల 5 నుండి 14 వరకు బ్రైడల్ షో కొనసాగుతుందని స్టోర్ హెడ్ అక్షయ్, మేనేజర్ ప్రశాంత్ అన్నారు. శుక్రవారం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ నందు "బ్రైడల్ జువెలరీ షో" కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు , సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి అని అన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు , హస్తకళారూపాలు ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో" సందర్భంగా ప్రతి కొనుగోలు లో, బంగారం, రత్నాభరణాలు, అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై 30 శాతం వరకు తగ్గింపు ఉంటుందని, వజ్రాభరణాలపైన వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు జనవరి 18 వరకు మాత్రమే ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## చెరువు మాదారం వైద్య ఆరోగ్యశాఖ కేంద్రం తనిఖీ

**జిల్లా వైద్య అధికారి డాక్టర్ రామారావు**

**పాలేరు డిసెంబరు 06 ( నినాదం)**

నేలకొండపల్లి మండల కేంద్రం నుండి చెరువు మాదారం గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తరలించు చర్యలలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి శ్రీజ గారి ఆదేశానుసారం ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు గారు మరియు జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ చెరువుమాదారం గ్రామమును సందర్శించి హాస్పిటల్ కు కేటాయించిన భవనము యొక్క మరమ్మత్తుల పనితీరును పరిశీలించి వాటిని మరింత వేగవంతం చేయాలని సూచించారు అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వివిధ రిపోర్టులను రికార్డులను పరిశీలించి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించుటలో సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంట జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ ,మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, వైద్యాధికారులు డాక్టర్ సన, డాక్టర్ నాగమణి హెచ్ఈవోలు చంద్రశేఖర్ వీరన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ నైపుణ్యం అత్యంత కీలకం..

- ఆధునిక కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి
- భవిష్యత్తులో రాణించాలంటే విద్యతోనే సాధ్యం
- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ మాధవి దేవి తరంగిణి





**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 6 (నినాదం)**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ తరగతి గదిని ప్రారంభించిన, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ మాధవి దేవి తరంగిణి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను, ప్రొజెక్టర్, డిజిటల్ తరగతి గదిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి శనివారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, డిఇఓ రమేష్ కుమార్, దాతలు డాక్టర్ సునీల్ చౌదరి కాజా ఇతర పూర్వ విద్యార్థులతో కలిసి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి తంగిరాల జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలతో పాటు ఈ తరానికి డిజిటల్ నెపుణ్యం అత్యంత కీలకమని టెక్నాలజీ నేర్చుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలోనైనా ముందంజలో ఉంటారన్నారు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి అవకాశాలు అందుకోవాలని మీరు పొందుతున్న ఈ సౌకర్యాలను సమర్థంగా వినియోగించి, మీ కృషితో కుటుంబం, సమాజం, దేశానికి గౌరవం తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడ ఇతర రంగాల్లో రాణించేలా, విద్యార్థుల్లో డిజిటల్ లిటరసీ పెంపుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఆమె సూచించారు. ఇతర దేశంలో ఉంటూ మాతృదేశానికి సేవ చేయాలనే ఉద్దేశంతోనే అమెరికాలో స్థిరపడి తెలుగు డాక్టర్స్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందించ తగ్గ విషయమని ఆమె విద్యార్థులు కొరకు ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన డిజిటల్ విద్యను అందించేందుకు దాతలు ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ డిజిటల్ తరగతులను విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా వినియోగించుకుని, మరింత ఆధునిక కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో రాణించాలంటే ప్రధానంగా చదువు ఒక్కటే మార్గమని, విద్యార్థులు



చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులకు మార్గదర్శకమౌతూ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రణాళికల రచించాలన్నారు . గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యాలను అభివృద్ధి చెందే విధంగా కంప్యూటర్ల వినియోగంతో పాటు ఇతర అంశాల వారీగా దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలంటే విద్య ద్వారానే సాధ్యమన్నారు హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో 1975 లో తను ఈ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిగా చదువుకుని నేడు ఈ స్థానంలో వచ్చానంటే అందుకు ఆనాటి గురువులు తమకు నేర్పిన విద్య ప్రధాన కారణమని విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని, దేశభక్తి తో పాటు దైవ భక్తితో రాణించి మాతృభూమికి కృషి చేసేలా ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో రాణించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా సూచించారు. పూర్వపు విద్యార్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నట్లు సుధాకర్ గౌడ్ ఈ సందర్భంగా ప్రకటించారు. అంతకు ముందు ఎన్సిసి విద్యార్థులు ముఖ్య అతిథులకు స్వాగతం పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అతిథులకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ మాధవి దేవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ముఖ్య అతిథులను శాలువాలతో ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లత, పూర్వపు విద్యార్థులు అర్థం రవి, సుధాకర్ గౌడ్, నర్సింగారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం

**విజయవంతంగా ముగిసిన నామినేషన్ల ఉపసంహారణ**

**పాలేరు డిసెంబర్ 06 ( నినాదం)**

నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామపంచాయతీలలో మూడు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఆచార్లగూడెం సర్పంచ్ గా కొలికపొంగు ఉప్పలమ్మ, కట్టుకాచారాం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బీ.సైదులు,ఆజయ్ తండా సర్పంచ్ గా తేజావత్ శివాజీ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం నిర్వహించిన నామినేషన్ల ఉపసంహారణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.కాంగ్రెస్ కు పలు చోట్ల వేసిన రెబల్స్ నామినేషన్లు ఉపసంహారించుకున్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో రెండు వార్డులకు సమయం మించి పోవటంతో ఉపసంహారణ చేసుకోలేకపోయారు. ఏకగ్రీవం కోసం రామచంద్రాపురం, కోరట్లగూడెం చివర నిమిషం వరకు కొనసాగిన చర్చలు విఫలమైయ్యాయి. 29 గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్. ఉపసంహారణ





చేసుకోలేకపోయారు. ఏకగ్రీవం కోసం రామచంద్రాపురం, కోరట్లగూడెం చివర నిమిషం వరకు కొనసాగిన చర్చలు విఫలమైయ్యాయి. 29 గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నది. ప్రశాంతంగా ఉపసంహారణ కార్యక్రమం ముగియటంతో అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. ఏకగ్రీవమైన పంచాయతీలలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు





## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ!

**పాలేరు డిసెంబర్ 06 ( నినాదం)**

నేలకొండపల్లిలోని సామాజిక ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు,ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను పరిశీలించి తనిఖీ చేసినారు హాస్పిటల్ యందు గల ఆపరేషన్ థియేటర్ ను,ఫార్మసీని, టీకాలు నిల్వ ఉంచు గదిని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలను తెలియజేశారు మరియు వివిధ రికార్డులను రిపోర్టులను పరిశీలించి గత 15 రోజుల క్రితం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ సూచించిన విధముగా ఆపరేషన్ థియేటర్ ను పున: ప్రారంభించు పనుల ప్రగతిని పరిశీలించి వాటిని వేగవంతము చేసి సాధ్యమైనంత త్వరగా ఆపరేషన్ థియేటర్ ప్రారంభించవలనని సూచించినారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రాజేష్ డాక్టర్ కవిత డాక్టర్ సన డాక్టర్ నాగమణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్లాక్ డే సందర్భంగా అప్రమత్తమైన పోలీసులు








**జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 06 (నినాదం)**

బాబ్రీ మసీదు కూల్చివేత జరిగిన డిసెంబర్ 6వ తేదీని బ్లాక్‌డేగా ని ర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా వ్యా ప్తంగా పోలీసులు అప్రమత్త మ య్యారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు శాంతి భద్రత లకు ఎలాంటి విఘాతం కల గకుం డా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) ప్రసాద్ రావు ఆధ్వ ర్యంలో జిల్లా అంతటా విస్తృత స్థాయిలో ముందస్తు తనిఖీలు ని ర్వహించారు. రైల్వే స్టేషన్లు, బస్టాం డ్లు, హోటళ్లు, దేవాలయాలు, షా పింగ్ మాల్స్, జన సంచారం అధి కంగా ఉండే ప్రాంతాలు, చారిత్రక కట్టడాల పరిసరాల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బృం దాలు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాయి.బ్లాక్‌డే సందర్భంగా ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని, సామాజిక మాధ్యమా ల్లో వ్యాప్తి చేసే పుకార్లకు దూరంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశా రు.అనుమానాస్పద వ్యక్తులు, శాం తిభద్రతలకు భంగం కలిగించే చర్య ల్లో పాల్గొనే వారి కదలికలపై నిఘా పెంచారు. చట్టవిరుద్ధ కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతియుత వాతావరణం కొనసాగేందుకు జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కో రారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచిం చారు. జిల్లా వ్యాప్తంగా శాంతిభ ద్రతలు పరిరక్షించడమే లక్ష్యంగా అన్ని ముందస్తు చర్యలు అమలు చేస్తున్నామని పోలీసు అధికారులు స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ రాజ్యాంగంను కాపాడేందుకు పాటు పడుతుంది

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం)**

కాంగ్రెస్ భవన్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా జిల్లా, నగరకాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమహనీయునికి నివాళులు అర్పించారు. అనంతరం పులాంగ్ లోని అంబేద్కర్ విగ్రహానికిపూలమాల వేసి నివాళులు అర్పించిన తర్వాత నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగాజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి మాట్లాడుతూ... అంబేద్కర్ దేశంలో అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కొరకు ఎంతో కృషి చేసిన వ్యక్తి అన్నారు. దేశంలో అన్నిమతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల తదితర వర్గాల సమ న్యాయం జరిగేలా, సర్వసత్తాకసార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్నిరూపొందించారు అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక కూడా విద్య, న్యాయం, సామాజిక అభ్యున్నతి కోసం ఆయన నిరంతరం పోరాడే ప్రజలకు స్వేచ,స్వాతంత్రపు హక్కులు కల్పించారన్నారు. కానీ దానిని బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవ



మానిస్తుంది. ప్రజలకు ఆయనఇచ్చిన హక్కులను కాలారాస్తుంది అని ఆరోపించారు. అంబేద్కర్ నిపేరును కనుమరుగు చేసే విధంగా బీజేపీ ప్రయత్నిస్తుంది. కానీ కాంగ్రెస్పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని కాపాడుతూ సంవిధాన బచావో కారక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అరికెలనర్సారెడ్డి, నూడ చైర్మన్ కేశ వేణు,డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజా రెడ్డి,సీనియర్ నాయకులు భక్తవత్సలం, సీనియర్ఉ పాధ్యక్షుడు మీసాల సుధాకర్ రావు,రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, ఓబీసీఅధ్యక్షుడు రాజా నరేందర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, ఏఐసీసీ అసెంబ్లీ కో ఆర్డినేటర్ కాపుకర్ గన్ రాజ్,నగర మహిళాఅధ్యక్షురాలు రేవతి,సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు పోల ఉష,చంద్రకళ, విజయ రాణితదితరులు పాల్గొన్నారు

# క్రీడా వికాసం విలసిల్లేలా..

- న్యూఢిల్లీ మోటా సంస్థ ద్వారా వికాసం స్కూల్ భద్రాచలంలో ఏర్పాటు
- కనుసైగలు, చేతులతోనే వీరికి విద్యాభ్యాసం..
- క్రీడల్లోనూ రాణించేలా క్రీడా సామాగ్రి అందజేత
- పాఠశాల అభివృద్ధికి ఐటిడిఏ సహకారం
- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్6(నినాదం)**

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలో నడపబడుతున్న వికాసం పాఠశాల (చెవిటి, మూగ, రేచీకటి) బాల బాలికలకు చేతులు, కనుసైగల ద్వారా చదువుతోపాటు వారికి నచ్చిన క్రీడలలో నిష్ణాతులుగా చేయడానికి క్రీడా వస్తువులు అందజేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. దివ్యాంగుల దినోత్సవం రోజున భద్రాచలం పట్టణంలోని వికాసం పాఠశాల మూగ, చెవిటి, రే చీకటి పిల్లలతో పీవో దంపతులు సరదాగా గడిపి 60 వేల రూపాయల విలువగల క్రీడా సామాగ్రి టేబుల్ టెన్నిస్ సెట్,





చెస్, క్యారం బోర్డ్, టెన్నికాయిట్ ఆట వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 సంవత్సరంలో న్యూఢిల్లీ మోటా సంస్థ ద్వారా వికాసం స్కూల్ భద్రాచలంలో స్థాపించారని, ఆ సమయంలో కరోనా ఉండడం వలన 2022 ఏప్రిల్ మాసంలో పాఠశాల ప్రారంభమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏల ఆధ్వర్యంలో నడపబడుతున్న ఏ ఒక్క వికాసం పాఠశాలలో కూడా ఐటీడీఏ తరపున ఆట వస్తువులు ఇవ్వడం జరగలేదని, ముఖ్యంగా టేబుల్ టెన్నిస్ క్రీడా సెట్టు 46 వేల వ్యయంతో కొనుగోలు చేసి ఇవ్వడం జరిగిందని, మొట్టమొదటిసారి భద్రాచలం వికాసం స్కూల్లోనే టేబుల్ టెన్నిస్ క్రీడను ప్రారంభించడం జరిగిందని అన్నారు. వికాసం పాఠశాల అభివృద్ధి చేసి అధిక సంఖ్యలో బాల బాలికలను చేర్చుకోవడానికి నిధుల కోసం మోటా సంస్థ న్యూఢిల్లీకి ప్రతిపాదనలు పంపించడం జరిగిందనీ, ప్రస్తుతం ఈ పాఠశాలలో పనిచేసే సిబ్బందికి విద్యార్థిని విద్యార్థుల సౌకర్యం కోసం ఐటిడిఏ ద్వారా నిధులు సమకూరుస్తున్నామని అన్నారు. ఈ పాఠశాల్లో 60 మంది బాలబాలికలు విద్యనభ్యసిస్తున్నారని, ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు క్లాసులు నడుస్తున్నాయని అన్నారు. ఆడపిల్లలు-38 మంది, మగ పిల్లలు-22 మంది ఉన్నారని, వీరిలో చెవిటి, మూగ కలిపి-48 మంది, రేచీకటి-12 మంది పిల్లలు ఉన్నారని అన్నారు. ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్ అరుణకుమారి, ప్రియాంక, కృష్ణవేణి, అరుణ టీచర్లు పనిచేస్తున్నారని అన్నారు.




## రాజ్యంగం అంబేద్కర్ దేశానికి అందించిన గొప్ప వరం: నేలకొండపల్లి

**పాలేరు డిసెంబర్ 06 ( నినాదం)**

రాజ్యంగం ను అంబేద్కర్ దేశానికి అందించిన గొప్ప వరమని వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. మండలం లోని బైరవునిపల్లి లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుండపనేని లక్ష్మణావు శనివారం అంబేద్కర్ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రతీ ఒక్కరి హక్కుల భద్రత కు పునాది అన్నారు. రాజ్యంగం లోని ప్రతీ అక్షరం సామాజిక న్యాయానికి ఇచ్చిన గ్యారంటీ అన్నారు. అంబేద్కర్ చూపిన ప్రతీ మార్గం నేటి తరం కు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన కార్యక్రమంలో నేలకొండపల్లి'మేజర్ పంచాయతీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు

**పరకామణి దొంగతనం చిన్నది ఎలా అవుతుంది**
**దానిని సెటిల్‌మెంట్ ఎలా చేస్తారు**
**జగన్‌కు దేవుడన్నా లెక్కలేకుండా పోయింది**
**జగన్ మూలంగా మాఫియాలు తయారయ్యారు**
**శాంతిభద్రతలపై రాజీపడేది లేదు**
**మీడియా చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబునాయుడు**



**అమరావతి, డిసెంబం6(నినాదం):** శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ విస్మయానికి గురిచేశాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు. సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యలా..? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తులు ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగతనికి సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నారు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తిరుమలలో దోపిడీ ఏ స్థాయిలో జరిగిందో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలన్నా, ఆలయాల పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులూ వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది.

గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా రాజకీయ నేరాలు మాఫియాలు విస్తరింపజేశారు. లేడీడాన్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నా. అధికారం చేపట్టిన నాటికి ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది' అని సీఎం గుర్తుచేశారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

**ఐదుగురు ఏపీ భక్తులు మృతి**

**అమరావతి, డిసెంబం6(నినాదం):** తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

# ఏపీలోని పట్టణాలకు.. రూ. 281కోట్ల నిధులు

**జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల**

**అమరావతి, డిసెంబం6(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

# ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా విక్రమ్ పూల

**అమరావతి, డిసెంబం6(నినాదం):** మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నియామకంతో పాటు అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను కూడా ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో ఆంగ్ల భాష వాడకాన్ని నియంత్రించి, తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో తెలుగు వాడకం ఏ స్థాయిలో ఉందో తనిఖీలు చేసే అధికారాన్ని సంఘానికి కల్పించింది. తనిఖీల అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. తెలుగు భాష వినియోగంలో సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అధికార భాషాభివృద్ధికి అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కూడా ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరించింది.

# జోగి రమేష్ అండతోనే మద్యం దందా

**నకిలీ మద్యంపై సిట్ ఛార్జిషీట్**



**విజయవాడ, డిసెంబం6(నినాదం):** వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నంలో అద్దేపల్లి జనార్ధన్రావు నకిలీ మద్యం దందా మొదలుపెట్టారని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. కూటమి ప్రభుత్వంలో ఊరూరా నకిలీ మద్యం తయారవుతోందని దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా ఆయనతో ములకలచెరువులో జోగి రమేష్ నకిలీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేయించారని అధికారులు గుర్తించారు. విజయవాడ నకిలీ మద్యం కేసులో సిట్ ఎనిమిది మంది నిందితులపై ఎక్సైజ్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో పలువురు వ్యక్తుల పాత్రను అధికారులు వివరించారు. నకిలీ మద్యం తయారీకి సంబంధించి ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు (ఎ1), ఆయన సోదరుడు జగన్మోహన్‌రావు (ఎ2) కీలక పాత్ర పోషించినట్లు సిట్ అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించింది. ఛార్జిషీట్ ప్రకారం.. జనార్దనరావు, జగన్మోహన్‌రావులు జోగి రమేష్, జోగి రాములకు రెండు మూడు నెలలకొకసారి రూ. 3-5 లక్షలు అందించేవారని, కొన్నిసార్లు జనార్దనరావు నేరుగా నగదు అందించారని దర్యాప్తులో అధికారులు గుర్తించారు. 2006?2019 మధ్య జోగి రమేష్, జనార్దనరావులకు వ్యక్తిగత పరిచయాలు ఉండేవని పేర్కొంది. రమేష్, రాము స్వర్ణ బార్‌లో భాగస్వాములుగా ఉన్నారని, 2019లో దాని పేరు చెర్రీస్ బార్‌గా మార్చారని, 2017లో ఇబ్రహీంపట్నం బార్ల సిండికేట్‌లో రమేష్, రాములు కీలక పాత్రలో ఉన్నారని అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు.

# యువతను దోచుకుంటున్నారు

**విద్యావ్యవస్థ నాశనం అవుతున్నాయి**
**నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోం**
**ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు**
**అకడమిక్ కన్సల్టెంట్ల నియామకాలపై స్టే**



**అమరావతి, డిసెంబం6(నినాదం):** తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల తాత్కాలిక నియామకాలపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. యువతను దోచుకుంటున్నారని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ఘాటుగా స్పందించింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. రిజర్వేషన్ నిబంధనలు పాటించట్లేదని, చట్టంలో లేని పోస్టులను భర్తీ చేస్తున్నారని కోర్టు పేర్కొంది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025-26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుంటున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, పోస్టుల భర్తీ విషయంలో ముందుకెళ్లకుండా న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో అకడమిక్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె. కిశోర్‌కుమార్‌రెడ్డి, మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించారు. నెలవారీ గౌరవవేతనం ప్రాతిపదికన.. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆక్షేపించారు. హైకోర్టు సింగిల్ జడ్జి వీరి అభ్యర్థనను తిరస్కరించడంతో ధర్మాసనం దగ్గర అప్పీల్ చేయగా విచారణ జరిపింది.. స్టే విధించింది. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీని తప్పుబడుతూ.. భర్తీ ప్రక్రియపై స్టే ఇవ్వొద్దన్న ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. విశ్వవిద్యాలయం అక్టోబర్ 31న ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వివిధ విభాగాలలో అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని చూస్తోంది. అయితే, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను పాటించడం లేదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ పోస్టులకు నెలవారీ గౌరవవేతనం మాత్రమే ఇస్తున్నారని, ఇది శాశ్వత నియామకాలకు విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు తాజాగా ఏపీ హైకోర్టు స్టే విధించింది.

# ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

**ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు**
**పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు**
**రామ్మోహన్ నాయుడు**




**న్యూఢిల్లీ, డిసెంబం6(నినాదం):** ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్తితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్‌ంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభజించారు. 500 కిలోవీరీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలో వీరీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాడు. మా మంత్రిత్వశాఖ పూర్తి ద ృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావ ృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు. కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రస్తావించారు. దీనికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

**అమరావతి రెండవ విడత భూ సమీకరణపై**


# మండిపడ్డ టీడీపీ నేత



**అమరావతి, డిసెంబం6(నినాదం):** రెండవ విడత భూ సమీకరణ పై నేడు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. అభివ ృద్ధి వికేంద్రీకరణ చర్చా వేదిక ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి,టీడీపీ సీనియర్ నేత వడ్డే శోభనాద్రీశ్వరరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ - డా.సి.రామచంద్రయ్య, రాష్ట్ర అభివ ృద్ధి కమిటీ సామాజిక కార్యకర్త వసుంధర, అమరావతి రైతు బుచ్చి తిరుపతిరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు, వివిధ ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు. వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. లోగడ భూములు ఇచ్చిన రైతులకు నేటికీ న్యాయం జరగలేదు. మళ్లీ రెండో విడత భూ సమీకరణ పేరుతో భూములు తీసుకోవడం సరికాదు. అమరావతి రైతుల పై పెట్టిన కేసులు ఇంకా ఎందుకు తీసేయలేదు. చంద్రబాబు పగటి కలల కోసం కోట్లాది మంది ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదు. 24 ప్లాట్ ఫామ్‌లతో రైల్వేస్టేషన్ కడతానంటున్నాడు. రెండు లక్షలు జనాభా కూడా లేని అమరావతికి అంత పెద్ద రైల్వేస్టేషన్ అవసరమా. 5వేల ఎకరాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు కడతానంటున్నారు. 2500 ఎకరాల్లో స్పోర్ట్ సిటీ కడతానంటున్నారు. అన్ని ప్రాంతాల ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత చంద్రబాబుకి లేదా? చంద్రబాబు ఆలోచనలు చూస్తుంటే అమరావతి వ్యయం ఎక్కడికి వెళుతుందో అనే భయం కలుగుతోంది. ఐకానిక్ బ్రిడ్జిల పేరుతో హంగామా చేస్తున్నాడు. బ్రిడ్జిల నిర్మాణం అంటే పంట కాలువల పై చెక్క వంతెనలు కట్టినంత సులభం అనుకుంటున్నాడు. మన జనాభా ఎంత...అప్పుడు అవుటర్ రింగ్ రోడ్డు అవసరమా అంటూ ఆయన చంద్రబాబుపై మండిపడ్డాడు.

**పవన్‌కళ్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై..**

# స్పందించిన ఉండవల్లి



**తూర్పుగోదావరి, డిసెంబం6(నినాదం):** పవన్ కల్యాణ్ 'దిష్టి' వ్యాఖ్యలపై ఉండవల్లి అరుణ్‌కుమార్ స్పందించారు. కోనసీమకు తెలంగాణ 'దిష్టి' తగిలిందన్న వ్యాఖ్యలు సరికాదన్నారు. శనివారం ఆయన రాజమండ్రిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భారీగా పెట్టుబడులు తెస్తానంటున్న చంద్రబాబు తన వ్యాపారాలను ఏపీలో ఎందుకు పెట్టడం లేదంటూ ప్రశ్నించారు. రాజధాని నిర్మాణానికి నేను వ్యతిరేకం కాదు.. అన్ని వేల ఎకరాలు ఎందుకనేదే నా ప్రశ్న" అంటూ ఉండవల్లి వ్యాఖ్యానించారు. కాగా, పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో దుమారం రేపిన సంగతి తెలిసిందే. గోదావరి జిల్లాలో కనిపించే పచ్చదనంపై తెలంగాణ నాయకులు దిష్టి పెట్టారని.. నరుడి దిష్టికి రాయి కూడా పగిలిపోతుందని అంటారు అని పవన్ చేసిన కామెంట్లపై తెలంగాణ నాయకులు భగ్గుమన్న సంగతి తెలిసిందే. పవన్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందిస్తూ.. పవన్ క్షమాపణలు చెప్పకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వార్నింగ్ కూడా ఇచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు తనను బాధించాయని కోమటిరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు పవన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెప్పక పోతే తెలంగాణలో ఆయన సినిమాలు ఆడనివ్వం. మంత్రిగా చెబుతున్నా.. ఒక్క థియేటర్లో కూడా పవన్ సినిమా విడుదల కాదు. పవన్ ఏం మాట్లాడుతారో ఆయనకే తెలియదు. రాజకీయ అనుభవం లేకనే ఇలా మాట్లాడుతున్నాడంటూ కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీబీఐ దర్యాప్తునకు టీడీపీ ఎమ్మెల్యేలు సిద్ధమా?

**కాకాణి సవాల్**



**నెల్లూరు, డిసెంబం6(నినాదం):** వరుస తుపాన్లు, వరదల కారణంగా రైతులు నష్టపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని, కూటమి ప్రభుత్వానికి వ్యవసాయంపై నిర్లక్ష్యం కాగా, సీఎం చంద్రబాబుకు రైతులంట ఏహ్యాభావమని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపించారు. మొంథా తుపాను, తాజా దిత్వా తుపానుతో నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు పరిహారం, ఇన్‌ఫుట్ సబ్సిడీ ఏదీ ఇవ్వలేదని ఆయన విమర్శించారు. అధికార పార్టీ నేతలు వరద సాయాన్ని దొంగ బిల్లులు పెట్టి దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారే తప్ప, రైతులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి వారిలో లేదని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దుయ్యబట్టారు. ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే..:

**అసలు ప్రభుత్వం అనేది ఉందా?:**
రాష్ట్రంలో గత నెల మొంథా తుపాన్, తాజాగా దిత్వా తుపాన్ ప్రభావంతో నెల్లూరు జిల్లా మొత్తం నష్టపోయినా ఇప్పటి వరకు ప్రభుత్వం పరిహారం ప్రకటించలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వలేదు. జిల్లాలో వరినాట్లు పూర్తిగా పాడైపోయాయి. ఎకరాకు రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు ఖర్చు పెట్టిన రైతులకు పైసా సహాయం లేదు. పంట నష్టం అంచనా వేసేందుకు అధికారులు గ్రామాలకు వెళ్లలేదు. ఇవన్నీ చూస్తుంటే, అసలు రాష్ట్రంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉందా అన్న సందేహం కలుగుతోంది. తుపాన్ల సమయంలో ప్రభుత్వం పట్టించుకోకపోతే, మా పార్టీ చాలా చోట్ల భోజన వసతి ఏర్పాటు చేసి ప్రజలకు అండగా నిల్చింది. గతంలో మా ప్రభుత్వ హయాంలో 2023లో ఇలాంటి పరిస్థితి తలెత్తితే, చాలా వేగంగా స్పందించాం. రైతులను వెంటనే ఆదుకున్నాం.

**మా ఎమ్మెల్యే ఆ మాటలు ఫాలో అవుతున్నారు:**
సీఎం చంద్రబాబు ఎప్పుడూ ఒక మాట అంటారు. 'సంక్షోభంలో అవకాశాలు వెతుక్కోండి' అని ఆయన చెబుతుంటారు. వాటిని మా సర్వేపల్లి ఎమ్మెల్యే గట్టిగా వంట బట్టించుకున్నాడు. అందుకే కష్టనష్టాల్లో ఉన్న రైతులను ఎలా ఆదుకోవాలని ఆలోచించకుండా, ఎక్కడ దొంగ బిల్లులు పెట్టుకోవచ్చని ఆలోచిస్తున్నారు. మా జిల్లాలోని అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఫ్లడ్ డ్యామేజ్ మరమ్మతుల పేరిట కోట్లు దోచుకుంటున్నారు. రైతుల పేరు చెప్పి గతంలో నీరు%--%చెట్టు కార్యక్రమంలో ఎలా అయితే దోచుకున్నారో.. ఈరోజు మరమ్మతు పేరిట మళ్లీ అదే చేస్తున్నారు.

**అరాచకంగా మారిన విజిలెన్స్ విభాగం:**
ఈరోజు విజిలెన్స్ దర్యాప్తు అన్న దానికి అర్థమే పూర్తిగా మారిపోయింది. అధికార పార్టీ నేతల ఆదేశాలను రాసి పెట్టే కార్యాలయంగా ఇక్కడి విజిలెన్స్ విభాగం తయారైంది. ఒకసారి జిల్లా విజిలెన్స్ అధికారుల కాల్ లిస్టులు బయటపెడితే, మంత్రి, ఎమ్మెల్యేలతో ఎలాంటి సంబంధాలు కొనసాగుతున్నాయి.. వారి ఆదేశాలు అధికారులు ఎలా అమలు చేస్తున్నారనేది బయటపడుతుంది. విజిలెన్స్, ఏసీబీ విభాగాలు.. జిల్లాలో అధికార పార్టీ నేతల ఇళ్లకు వెళ్లి, వారితో ఫోన్లలో మాట్లాడి, వారి ఆదేశాలు, సూచనలకు అనుగుణంగా రిపోర్టులు తయారు చేస్తున్నారు. ఇదే అత్యంత దారుణం. అరాచకం.

**దమ్ముంటే బహిరంగ చర్చకు రండి:**
మీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోంది. కూటమి ప్రభుత్వం ఏ ఒక్క రైతుకూ మేలు చేయడం లేదు. అదే గత మా వైయస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో రైతుల చేయి పట్టుకుని నడిపించాం. విత్తనం మొదలు, పంటల అమ్మకాల వరకు గ్రామాల్లో ఆర్బీకేలు రైతుల కోసం పని చేశాయి. అందుకే మీకు, దమ్ము, ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రండి. మీడియా, రైతుల సమక్షంలో ఎక్కడైనా కూర్చొని మాట్లాడుదాం. జగన్‌గారి హయాంలో రైతులకు ఎలా సహాయం జరిగింది? ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎలా దోపిడీ జరుగుతోంది.. అన్నదానిపై కూలంకషంగా చర్చిద్దాం. నా నియోజకవర్గం సర్వేపల్లిలోనే చర్చ మొదలు పెడదాం. మరి మీరు అందుకు సిద్ధమా?.

**విజిలెన్స్ రిపోర్టులపై సీబీఐ విచారణకు సిద్ధమా?:**
వరద సాయాన్ని అధికార పార్టీ నేతలు దొంగ బిల్లులతో దోచుకుంటున్నారు. వీటిని సీబీఐ విచారణ పెడితే ఎంత మంది అధికారులు ఇళ్లకు వెళ్తారో, ఎన్ని అవకతవకలు బయటపడతాయో తెలుస్తుంది. ఈరోజు ఫాల్స్ విజిలెన్స్ రిపోర్టులు తయారు చేసి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు. విచారణ సంస్థలు కూడా పూర్తిగా రాజకీయ బానిసలయ్యాయి. ఈ దుస్థితి కొనసాగితే సమాజంపై ప్రమాదకర ప్రభావం ఉంటుంది. అధికారంలో ఉండి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వ్యవసాయ మంత్రికి లెటర్ రాయడం విడ్డూరంగా ఉంది. ఆయనకు నేరుగా మంత్రితో, ప్రభుత్వంతో మాట్లాడే దమ్ము, ధైర్యం లేదా?. ఏదేమైనా కోట్ల రూపాయల దోపిడిపై సీబీఐ విచారణకు అధికార పార్టీ నేతలు సిద్ధమా?

**వ్యవసాయ మంత్రి పారిపోతున్నారు:**
వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడికి అసలు వ్యవసాయం గురించే తెలియదు. ఆయన రైతుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. గతంలో మేం చర్చకు సిద్ధమైతే అచ్చెన్నాయుడు తోక ముడుచుకుని పారిపోయాడు. ఇప్పుడు కూడా అచ్చెన్నాయుడు వేదిక, సమయం నిర?యిస్తే గత ప్రభుత్వ రైతు సంక్షేమం, ఈ ప్రభుత్వ వైఫల్యాలపై బహిరంగ చర్చకు మేం సిద్ధం. కానీ, ఆయన పారిపోతున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపించారు.

# విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

**ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ట్వీట్**



**అమరావతి, డిసెంబం6(నినాదం):** విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే ధృడ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి నారాలోకేష్ చేస్తున్న కృషికి అభినందనీయమని ప్రశంసించారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసేలా నిర్వహిస్తున్న మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్స్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు.


## పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ నేతలు !

సంపాదకీయం

అసమర్థ రాజకీయాల వల్ల ప్రజా సమస్యలపై పోరాడడంలో కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాక రాహుల్ వైఫల్యం చూశాం. ఆయన ఓ రకంగా పారిపోయాడనే చెప్పాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన లేదు. అందుకే రాహుల్ ఎప్పుడూ విఫల నాయకుడిగానే ఉంటున్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓ ఎజెండా ఉండాలి. కానీ రాహుల్‌కు అలాంటిదేమీ లేదని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఓట్ చోరీ, గద్దీ చోడ్ అంటూ నినాదాలు, పార్లమెంట్ సమయాన్ని వృధా చేయడం, పేరుకు ఖర్గేను అధ్యక్షుడిని చేయడం వంటివన్నీ పనిచేయవని గుర్తించడం లేదు. వంశపారంపర్య రాజకీయాలు చేయడం మానుకోవడం లేదు. వారి ఇంటినుంచే ముగ్గురు ఎంపిలో ఉన్నారు. తల్లీకొడుకు, కూతురు ఎంపిలు. అల్లుడు రాబర్ట్ వాద్రా కూడా రెడీగా ఉన్నాడు. పాదయాత్ర తప్ప రాహుల్ చేసింది, దేశానికి ఒరగబెట్టిందీ ఏమీ లేదు. గత పదేళ్ల యూపిఏ పాపాలను ప్రజల మరచిపోలేదు. మోడీ పాలనను, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. అయితే సమస్యలను ఎండగట్టే ప్రయత్నం చేయకుండా కేవలం..రచ్చ చేయడం ద్వారా మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తోంది. అలా చేసి గత ఎన్నికల్లో ధమాల్ మంది. మరో నాలుగేళ్ల వరకు ఆ అవకాశం లేదు. ఈ లోగా కాంగ్రెస్ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రజా సమస్యలపై దీర్ఘకాలిక పోరాటం చేయడం విపక్ష నేతగా రాహుల్ పనిచేయాలి. కర్నాటకలో సిఎం కుర్చీ కోసం కుమ్ములాటలు సాగుతున్నాయి. దీనిని సమర్థంగా పరిష్కరించే ధైర్యం రాహుల్‌కు లేదు. ఎందుకంటే కరవమంటే కప్పకు..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కర్నాటక వ్యవహారం ఉంది. రెండున్నరేళ్లు అయ్యింది కనుక డికె శివకుమార్‌కు ఒప్పందం ప్రకారం సిఎం సీటు అప్పగించాలి. దీనిని కూడా సమర్థంగా నిర్వహించలేక పోతున్నారు. పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ మధ్య ఇటీవల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లు జరిగాయి. అయినంత మాత్రాన సమస్య సమిసిపోదు. ఏం చేయాలో కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఉన్న కార్నాటక నేత ఖర్గేకే తెలియదు. సమస్యను పరిష్కరించే సత్తా ఖర్గేకు లేదు. ఇంటిపోరునే పరిష్కరించుకోలేని నేతలు బిజెపిపై వేలెత్తి చూపడం ప్రజలు గమనించడం లేదనుకుంటే ఎలా? వీరి సమర్థత ఎలాంటిదో దీనిని బట్టి తెలుసుకోవచ్చు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గాడిన పెట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ హై కమాండ్ సుముఖంగా లేదు. అంతెందుకు శశిథరూర్ లాంటి వారిని కంట్రోల్ చేసుకునే ధైర్యం లేదు. అంతకుమించి రాజకీయ నైపుణ్యం రాహుల్‌కు లేదు. వందిమాగధులు చెప్పింది విని తలూపే రాహుల్‌కు రాజకీయ నాయకత్వ లక్షణాలు అస్సలు లేవు. అందుకే విఫల విపక్షంగా ఉండడం వల్లనే మోడీ ఓ రకంగా నిరంకుశ నేతగా ఎదిగారని చెప్పాలి. పార్టీలో సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా పార్టీ నాయకత్వానికి లేవని చెప్పాలి. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ బతికి బట్టకట్టింది. అది కేవలం మోడీపై వ్యతిరేకత కారణంగానే అని చెప్పాలి. ఈ పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని చెప్పడానికి లేదు. సొంత పార్టీ నేతల నుంచి ఆదరాభిమా నాలు కూడా ఇప్పుడు పెద్దగా దక్కడం లేదు. కర్నాటక, తెలంగాణల్లో స్థానిక పరిస్థితులు, స్థానిక నేతల వ్యూహాలే కాంగ్రెస్‌ను గెలిపించగలిగాయి. భారత రాజ్యాంగ ప్రతిని వెళ్లిన ప్రతిచోటా ఎత్తిచూపుతూ జాతి నిర్మాణానికి అంటూ ఆయన నినాదాలను వల్లె వేసినంత మాత్రాన కాంగ్రెస్ బతికి బట్టకట్టడం జరగదు. అనివార్యంగానే నెహ్రూ కుటుంబంపై ఉన్న ఆదరణతో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించాయి. కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడుగా ఆయన ఆవిర్భవించారు. మరి పార్టీపై మరింత పట్టు సాధించేందుకు ఆయన పూనుకున్నారా.. అంటే లేదనే చెప్పాలి. పార్టీ కార్యకలాపాలు అన్నిటినీ స్వయంగా పర్యవేక్షిస్తున్న దాఖలాలు లేవు. పార్టీ సంస్థాగత వ్యవహారాలను చాలావరకు తన విధేయులకు, మరీ ముఖ్యంగా కేసీ వేణుగోపాల్ లాంటి వరికి అప్పగించారు. ఆయన సూచనల మేరకే కర్నాటకలో మొన్న డికె శివకుమార్, సిద్దరమాయ్యలు పరస్పరం అల్పాహార విందు ఇచ్చుకున్నారు. ఇది చల్లారదని తెలుసు. సీటుకోసం పోటీలో సిద్దరామయ్య పట్టువీడడం లేదు. తనకు న్యాయంగా దక్కాల్సిన సిఎం సీటు దక్కలేదన్న ఆగ్రహంతో డికె ఉన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లోని అంతర్గత సమస్యను గట్టిగా పరిష్కరించలేని నాయకుడు రాహుల్. ఇదే పరిస్థితి రేపు తెలంగాణలో కూడా వస్తుంది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఒకరు, కైవసం చేసుకునేం దుకు మరొకరు కలహించుకుంటుండం అన్నది కాంగ్రెస్ నైజం. ఏ రాష్ట్రంలో అయినా ఇది పరిపాటిగా వస్తుంది. అందుకే కర్నాటక వ్యవహారంల పార్టీ హై కమాండ్ ఆ ఇద్దరినీ పిలిచి సమదుదాయించలేక పోతున్నది.దీనికి కారణం కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో లేకపోవడమే. కాంగ్రెస్ అధికారంలో ఉంటే రాష్ట్రాల్లో రాజకీయాలు నెరపడం సులువు. అటువంటి పరిస్థితులు ఇప్పుడు బొత్తిగా లేవు. అధికారం అన్నది కాంగ్రెస్‌కు చరిత్రగా మారింది. పార్టీలో నాయకుల మధ్య ఘర్షణలను సామరస్య పూర్వకంగా పరిష్కరించగల రాజకీయ సత్తా రాహుల్‌కు లేదు. నాయకత్వ తగాదాలకు పరిష్కారించగలిగే వ్యూహకర్తలు లేరు. గతంలో రాజస్థాన్‌లోనూ, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఈ పద్ధతిని అనుసరించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పార్టీలో అంతర్గత కలహాలు పెరిగిపోయాయి. ఫలితంగా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. తాజాగా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో బీహార్‌లో ఓటమి చవిచూసింది. ఓట్ చోరీ అని ప్రచారం చేసినా ఫలించలేదు. ప్రజల్లో ఉంటూ పోరాటాలు చేయడం నేర్చుకోవాలి. నినాదాలు కాకుండా విధానాలతో ముందుకు సాగాలి. అప్పుడే కాంగ్రెస్ బతికి బట్టకట్టగలదు.

# ముగిసిన పుతిన్ భారత పర్యటన

### కీలక మలుపు తిప్పిన పుతిన్ రాక



**న్యూఢిల్లీ, డిసెంబర్ 6(నినాదం):** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండురోజుల భారత పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. విందు ముగిసిన తర్వాత అక్కడి నుంచి పుతిన్ నేరుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. 'కలిసి సాగుదాం, కలిసి ఎదుగుదాం'.. అన్న నినాదంతో పుతిన్ తన భారత పర్యటనకు ముగింపు పలకడం విశేషం. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోడీ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్‌కు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా స్వాగతం పలికారు. భారత్– రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్ – రష్యా మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. రక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో రష్యన్ ఎడిషన్ భగవద్గీత, కాశ్మీరీ కుంకుమ పువ్వు, అస్సాం బ్లాక్ టీ, బెంగాల్ ముర్షిదాబాద్‌కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్రలో చేతితో తయారు చేసిన వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. పుతిన్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ మరో కీలక ప్రకటన చేశారు. రష్యన్లకు 30 రోజులపాటు ఉచిత ఇ టూరిస్టు, గ్రూప్ టూరిస్టు ఉచిత వీసాలను త్వరలో ప్రారంభిస్తామని మోడీ ప్రకటించారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్‌తో కలిసి సంయుక్తంగా జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని మోడీ వెల్లడించారు. అందువల్ల రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహార భద్రత, నౌకాయానం, ఎరువులు, విద్య, భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇవి దోహదపడ నున్నాయి. మాస్కోతో వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో ఢిల్లీకి సాయపడనున్నాయి. భౌగోళిక రాజకీయాలు ఎన్నెన్నో కుదుపులకు లోనైనప్పటికీ.. భారత్–రష్యా స్నేహం ధ్రువతారలా నిరంతరం వెలుగులీనుతూనే ఉందని పుతిన్‌తో భేటీలో మోదీ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత మార్గాల్లో ముగింపు పలకాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. భారత్–రష్యా బిజినెస్ ఫోరమ్‌లోనూ మోదీ, పుతిన్ పాల్గొన్నారు. గత 8 దశాబ్దాల్లో ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. మానవాళి అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్–రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచి ఉంది. పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం అనే పునాదులపై ఈ బంధం నిర్మితమైంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై పుతిన్, నేను చర్చించారు. భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

## వెనిజులా లక్ష్యంగా అమెరికా దాడులు



### మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలు

**వాషింగ్టన్,డిసెంబర్6(నినాదం):** వెనిజులా లక్ష్యం గా అమెరికా కరేబియన్ సముద్రతీర ప్రాంతంలో దాడులను కొనసాగిస్తుంది.. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నదన్న నెపంతో ఒక పడవపై అమెరికా వైమానికి దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారని పెంటగాన్ వెల్లడించింది.. ఉగ్రవాదసంస్థ అంతర్జాతీయ జలాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న పడవపై దాడి చేశామని యూఎస్ రక్షణ శాఖ కార్యదర్శి పీట్ హెగ్సేట్ ఎక్స్‌లో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా గగనతలాన్ని మూసేసిన అనంతరం ఈ దాడి జరగటం గమనార్హం. ట్రంప్ ప్రభుత్వంపై వెనిజులాపై దాడుల నేపథ్యంలో అమెరికన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రక్షణశాఖ ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని యూఎస్ సదరన్ కమాండ్ ధృవీకరించింది. కాగా యూఎస్ జరుపుతున్న వరుస దాడులపై అంతర్జాతీయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా అమెరికా ఖాతరు చేయడంలేదు. ఇటీవల మదురోతో ఫోన్‌లో మాట్లాడానని స్వయంగా ట్రంప్ వెల్లడించారు. అయితే ఏం మాట్లాడానో చెప్పనని మీడియా ఎదుట వాపోయారు. అనంతరం వెనిజులా తీరాలకు సమీపంలో అమెరికా భారీ సైనిక వనరులను మోహరించటం వేగవంతం చేసింది. త్వరలో మిలిటరీ దాడులు జరిగే అవకాశం ఉన్నదని పలువురు హెచ్చరిస్తున్నారు. అయితే వెనిజులా మాత్రం అమెరికా చర్యలను ఖండించింది. ధీటుగా సమాధానమిస్తున్నది.



## పెరుగుతున్న చలి తీవ్రత





**హైదరాబాద్,డిసెంబర్6(నినాదం):** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. గత పక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కారికెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటు వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో 10 డిగ్రీలు, అరకులో 11 డిగ్రీలు, పాడేరులో 12 డిగ్రీలు, చింతపల్లిలో 12.5 , గూడెంకొత్తవీధి: 5.5, జి.మాడుగుల: 10డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతోంది.

# ప్రపంచంలో గ్లోబల్ వార్మింగ్... వాతావరణ మార్పులు

:వాతావరణం అనేది ప్రపంచ స్థాయిలో స్థానిక స్థాయిలలో ఎంతో మార్పు చెందింది. ఇప్పుడు కూడా వాతావరణం ఎంతో మార్పుకు లోనవుతున్నా బయటకు కనిపించడం లేదు. ఒకానొక సమయంలో భూమి యొక్క ఎక్కువ భాగం మంచుతో కప్పబడి ఉన్నట్లుగా అనేక భూగర్భ ఆధారాల వల్ల తెలుస్తుంది. సహజ కారణాలతో సహా మానవ కార్యకలాపాలైన పారిశ్రామిక అభివ ృద్ధి వాతావరణం విషవాయుల ఉద్గారం మొదలైనవి గ్లోబల్ వార్మింగ్ కు ప్రధాన మూలం. మానవ కార్యకలాపాల వల్ల ఉత్పత్తి అయిన కార్బన్డయాక్సైడ్ వల్ల ప్రపంచపు ఉషో?గ్రతలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. శిలాజ ఇంధనాల దహనం వల్ల కూడా విడుదలయే ఈ వాయువు క్రమంగా వాతావరణం లో పెరుగుతున్నది. మిగతా వాయువులైన మిథేన్ ,క్లోరో ఫ్లోరో కార్బన్లు, మరియు నైట్రస్ ఆక్సైడ్ మొదలగు వాతావరణంలో తక్కువ పరిణామములో ఉన్నప్పటికీ కార్బన్డయాక్సైడ్ తో కలిపి ఈ వాయువులను హరిత (గ్రీన్ హౌస్ గ్యాస్) వాయువులు అని అంటారు. ఈ వాయువులు బాగా శోషించుకొని ఉపరితల ఉషో?గ్రత పెరుగుదలకు తోడ్పడతాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం 21వ శతాబ్దం చివరి నాటికి సగటున సముద్రమట్టం 48 సెంటీమీటర్లు పెరుగుతుందని అంచనా. దీనివల్ల వరదల సమస్య పెరుగుతుంది. శీతోష?స్థితిలోని మార్పుల వల్ల కీటకాల వల్ల కలిగే మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయి. వాతావరణంలోని మార్పుల వల్ల కొన్ని ప్రాంతాలలో అధిక వర్షపాతం కొన్ని ప్రాంతాల్లో అత్యల్ప వర్షపాతం వర్షపాతం లో అధిక వైవిధ్యం నమోదై వ్యవసాయంపై జీవన వైవిధ్యంపై అధికంగా ప్రభావాన్ని చూపుతున్నాయి. భారతదేశంలో తక్కువ స్థాయి వర్షపాతం వైవిధ్యం కూడా ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఎక్కువ వర్షపాతం వరదలకు దారితీయగా ఎళీళీతుపవనం కాలంలో వర్షం కురవకపోతే కరువు పరిస్థితులకు దారితీస్తుంది ఈ వాతావరణ మార్పులతో భారత దేశ రుతుపవనాలు ప్రభావం చూపుతున్నాయి. గ్లోబల్ వార్మింగ్ వల్ల ప్రకృతి వైపరీత్యాలు: గ్లోబల్ వార్మింగ్ అపక్షం వల్ల భూకంపాలు తుపానులు వరదలు కరువు కాటకాలు టెలినోళ్లు సునామీలు లాంటివి ప్రక ృతి వైపరీత్యాలు ఉష? పర్వాహాల దిలలో మార్పులు రావడం వల్ల వాతావరణంలో ఏర్పడే వేడి నీటిని ఎల్ నేనో అంటారు దీనివల్ల ఆఫ్రికాలోనూ ఆగ్నేయాస్య దేశాల్లోనూ అనావ ృశ్యతో కరువు కాటకాలు వస్తున్నాయి మంచు తుఫానులు వరదలు ఎండాకాలంలో ఉషో?గ్రత పెరగడం ఇవన్నీ ఎల్లినో ప్రభావం వల్ల మానవుల స్వార్థం వల్ల పుట్టిన కాలుష్య ప్రభావం వల్ల ఏర్పడే వైపరీత్యాలు ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాదిమంది చనిపోతున్నారు దాదాపు 20వేల కోట్ల ఆస్తి నష్టం జరుగుతుంది. నేల నీరు గాలి వ ృక్షాలు జంతువులు ఇవన్నీ ఎవరి ఒక్కరి సొంతం కాదు ప్రకృతి మనకు ప్రసాదించిన ఆస్తి వీటిని ఉపయోగించుకొని



మనం మన అవసరాలకు తగ్గట్లుగా వివిధ వస్తువులను తయారు చేసుకుంటున్నాము గ్రామాలలోని చెరువులు కుట్టలు దేవాలయాలు పాఠశాలలో ప్రభుత్వ ఆస్తి అందరికి ఉపయోగపడేది వీటిని కాపాడుకోవడానికి అందరూ కలిసి పని చేయవలసి ఉంటుంది ఇది అందరి బహిత అందువల్ల పర్యావరణ పరిరక్షణ కావాలంటే అందరూ కలిస్తేనే సాధ్యమవుతుంది. పర్యావరణ సమస్యలు:ప్రపంచంలో అత్యంత ప్రమాధికారి అయిన పర్యావరణ సమస్యలు ఏవంటే వాయు కాలుష్యం దీనివల్ల శీతోష?స్థితిలో మార్పు ఉషో?గ్రతలలో పెరుగుదల వల్ల వాతావరణంలో మార్పులు సంభవించి వరదలు కరువు వివిధ రకాలైన అనారోగ్యం సంభవించి లక్షలాదిమంది చనిపోతున్నారు వాయు కాలుష్యం వల్ల ఓజోన్ కొరకు ముప్పు వాటిల్లడం దానివల్ల మానవులలో శ్వాస సంబంధమైన వ్యాధులకు సంబంధించి సంవత్సరానికి ఆరు లక్షల మంది చనిపోవడం జరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్నది.నగరికరణ గ్లోబల్ వార్మింగ్: అత్యంత వేగంగా పెరుగుతున్న నగరికరణం దానికి తగినట్లుగా పర్యావరణ చర్యలే లేకపోవడం వల్ల తీవ్రమైన సమస్యలు పరిణామాలు తరలిస్తున్నాయి నగర పర్యావరణం ప్రభావం వల్ల వివిధ రకాల లోనూ ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి ముఖ్యంగా క్యాన్సర్ గుండె జబ్బులు మానసిక జబ్బులు మొదలైనవి భారత దేశంలో తెలంగాణ రాష్ట్రంలో నగరికరణ చాలా ముందున్నది. పర్యావరణం రక్షించడానికి చేపట్టవలసిన చర్యలు: పర్యావరణం దానికి సంబంధించిన సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తులను పెద్ద సంఖ్యలో సమీకరించుకోవడం సమీకరించిన వ్యక్తులు ప్రస్తుతం పర్యావరణ సమస్యలను పరిష్కరించుకోవడానికి కొత్త సమస్యలు తలెత్తకుండా చేయడానికి వ్యక్తిగతంగాను సమిష్టి గాని క ృషి చేయాలి దానికి అవసరమైన జ్ఞానం నైపుణ్యం క ృతనిచ్చేయాలను అభివ ృద్ధి పరచాలి ఆరోగ్య పారిశుద్ధ్య భావనలు ఆరోగ్యంగా జీవించడం పరిసరాల శుభ్రత ఇంటి పరసారాలు సహజ పరిసరాలు ఆరోగ్యంగా ఉండేటట్టు చూసుకోవాలి. స్వభావిక భౌతిక పరిసరాల అవగాహన పరిసరాలలోని వనరుల పరిమితిని పెంచడం వాటిని భద్రపరచుకోవడం పరిసరాలను పరిరక్షణకు చైతన్యం కలిగించాలి. ఈ విధంగా పర్యావరణ క్షీణతకు భంగం కలిగించే కారకాలైన జనాభా, పట్టణీకరణ, పేదరికం అడవుల నరికివేత నేల కోతలు అరికట్ట గురించి తెలుసుకోవడం ప్రభుత్వం మంచినీటి గొట్టాల ద్వారా నేడు సరఫరా చేస్తున్నప్పటికీ ఆ నీరు కొన్నిచోట్ల కలుషితమై పోయి ఈ కారణాల వల్ల పట్టణాలలో అంటురోవాలైన కలరా టైఫాయిడ్ కామర్లు వస్తున్నాయి శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేసే గొట్టాలను క్రమకుదంగా ఎప్పటికప్పుడు మార్చకపోవడం వల్ల అది తుప్పు పట్టి రంధ్రాలు పడి మురుగునీరు మంచినీటితో కలవడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ప్రభుత్వ సంస్థల పాత్ర: నేడు ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలు వాహనాలు క్రిమిసంహారక మందులు వాడకం రోజురోజుకు పెరుగుతున్నందువల్ల ప్రపంచంలో కాలుష్య సమస్యలు తలెత్తుతున్నాయి తద్వారా గ్లోబలైజేషన్ ఏర్పడుతుంది మానవ జంతు వ ృక్షజాతుల మనగల సాధించాలంటే పర్యావరణ అన్నింటిని సంఘటితం చేసి అభివ ృద్ధి ప్రణాళికలు చేపట్టాలి దేనికోసం ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలు కూడా ముందుకు వచ్చి కలిసి పనిచేయాల్సి ఉంటుంది మన రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థలు చాలా ఉన్నాయి వీటిలో చాలా సంస్థలు పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తున్నాయి గ్రామీణ అభివ ృద్ధి అడవుల పెంపకం పర్యావరణాన్ని కలుగజేసే పరిశ్రమలపై పోరాటం మొదలైనవి వాటిని ప్రభుత్వ ప్రభుత్వ సంస్థలు చాలా ప్రణాళికలను సంయుక్తంగా చేపడుతున్నాయి పర్యావరణ పరిరక్షణ కొరకు 1972లో కేంద్ర ప్రభుత్వం నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ప్లానింగ్ కోఆర్డినేషన్ ప్రారంభించి 1980లో తివారి కమిటీ సిఫారసుల మేరకు పర్యావరణ విభాగాన్ని ఏర్పాటు చేసి ఈ విభాగం పర్యావరణ కార్యక్రమాలను ప్రణాళిక చేసి ప్రోత్సహిస్తున్నది. పర్యావరణం ఆరోగ్యం పై ద ృష్టి పెట్టి ప్రస్తుత ప్రభుత్వం 230 కోట్ల మొక్కలను రాష్ట్రవ్యాప్తంగా నాటి పచ్చదనానికి పెంపొందించుటకు ప్రణాళికలు చేసింది హరితహారం ఒక ప్రణాళికను తయారుచేసి తెలంగాణను హరిత హవానంగా మార్చడానికి తీవ్రంగా క ృషి చేస్తుంది దీనివల్ల అడవుల శాతం 33% విస్తీర?ంలో పచ్చదనం ఉంటుందని అంచనా వేశారు. గ్లోబల్ వార్మింగ్ స్థిర అభివ ృద్ధి: సుస్థిర అభివ ృద్ధి అనేది మానవాళి మనగడకే కాదు భవిష్యత్తు రక్షణకు కూడా. ప్రస్తుత మానవ చరిత్రలో ఇతర గొప్ప విప్లవాల మాదిరిగా హరిత విప్లవం మరియు పారిశ్రామిక విప్లవం లాగానే సస్య విప్లవం వేగంగా అనేక స్థాయిల్లో అనేక విభిన్న రంగాలలో ఏకకాలంలో జరగాలి. సాంకేతిక స్థాయిలో ఉదాహరణకు సూర్యుడు గాలి వాతావరణం వంటి పునరుత్పాదక శక్తుల ప్రయోజనానికి పొందే సాంకేతికతలను పునరుత్పాదకత శిలాజ ఇంధనాల ఉపయోగం ఆధారంగా స్థిరమైన సాంకేతిక కలిగి ఉంటుంది. పర్యావరణ పరిరక్షణ రీసైక్లింగ్ పద్ధతులు అనుసరించడం విస్త ృత స్థాయిలో మరింత శక్తి సామర్థ్యాలు సాంకేతికలను బదిలీ చేయడం పర్యావరణాన్ని నాశనం చేసే అభివ ృద్ధి వాణిజ్య పద్ధతులను సరిదిద్దడం ప్రజల అభివ ృద్ధి సంపద మరియు పరిసరాలను చక్కగా పంపిణీ చేయడం తదితర కార్యక్రమాల వల్ల పర్యావరణాన్ని దోపిడీ చేసే ఉత్పత్తులను బహిష్కరించడం, నిజమైన చట్టపరమైన నియంత్రణలు మరియు ప్రోత్సాహాల ద్వారా సుస్థిరమైన అభివ ృద్ధిని సాధించవచ్చు.

**–పందిరి శ్రీనివాసులు ఎంఏ ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె ( జర్నలిజం), పిజిడిసిజె (జర్నలిజం), ఉస్మానియా యూనివర్సిటీ.**

### రక్తం పంచుకున్న బంధాలపై

# మత్తు దాడి!

### చీకటి రాజ్యంలో చిన్నారులు..నైతికత నాశనం!

ప్రతి ఇంటికి ఒక కల ఉంటుంది. తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులవ్వాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నిరంతరం శ్రమిస్తారు. చదువులో చురుకుగా ఉన్న బిడ్డలను చూసి ఆనందించని అమ్మానాన్న ఉండరు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటే ఉపాధ్యాయులు గర్వపడతారు. కానీ, నేడు ఈ సంతోషం ఆవిరైపోతోంది. అనేక కుటుంబాలలో ఈ ఆశలు, కలలు గంజాయి, మాదక ద్రవ్యాల (డ్రగ్స్) రూపంలో వికటాట్టహాసం చేస్తున్న వ్యసనం కారణంగా ఛిన్నాభిన్నమవుతున్నాయి. ఇది కేవలం మనిషిని కాదు, అతని గుణాన్ని నిట్టనిలువునా చంపేస్తోంది, అతనితో ఉన్న ప్రతి సంబంధాన్ని నాశనం చేస్తోంది.?ఈ వ్యసనం మొదట్లో సరదాగా, 'ఒకసారి రుచి చూస్తే ఏమవుతుంది' అనే ఆలోచనతో ప్రారంభమై, క్రమంగా ఆ కుటుంబాన్ని కల్లోలంలోకి నెడుతుంది. మత్తుకు బానిసైన కొడుకు ప్రవర్తనలో వచ్చే విపరీత మార్పులు, విక ృత చేష్టలు చూసి తల్లి భయపడుతుంది. చిన్న చిన్న అవసరాల కోసం, చివరికి వ్యసనం కోసం డబ్బు కావాలని తెలిసి, నాన్న జేబులో డబ్బులు మాయం చేయడం, విలువైన వస్తువులు దొంగిలించడం ఆరంభమవుతుంది. ఈ నేరం క్రమంగా స్నేహితుల సెల్‌ఫోన్లు, అమ్మ నగలు, బైకులు దొంగిలించేంత వరకు వెళుతుంది. 'జేబులో పెట్టిన డబ్బులు తీసేస్తున్నది కన్న కొడుకే' అని తెలిసినప్పుడు ఆ తండ్రి గుండెలు పగిలేలా ఏడుస్తాడు. ఈ విషాదకర పరిస్థితి తల్లిదండ్రులకు కంటి నిండా నిద్రను దూరం చేస్తోందిబీ బిడ్డ భవిష్యత్తు ఏమవుతుందోనన్న భయం వారిని నిత్యం వెంటాడుతోంది.కుటుంబంలో మునుపటి నవ్వులు, ఆటలు, సంతోషాలు పూర్తిగా మాయమై, మౌనం ఆవహిస్తుంది. భార్యాభర్తలు కన్న అందమైన ప్రపంచం అద ృశ్యమవుతుంది. విద్యార్థులు తమ ఏకాగ్రతను, లక్ష్యాలను కోల్పోయి చదువులను అర్ధాంతరంగా ముగిస్తున్నారు. ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారుల గారాల కొడుకులు సైతం అత్యున్నత టెక్నాలజీ కాలేజీలలో చేరేందుకు తీవ్రంగా ప్రయత్నించినా, ఈ వ్యసనం కారణంగా వారి లక్ష్యం నీరుగారిపోతోంది. బెంగళూరులో మంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న యువకులు సైతం, కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులలో ఇంటి వద్ద పనిచేసే అవకాశం ఉన్నా, వ్యసనాన్ని కొనసాగించడం కోసం ఇంటికి రాకుండా గదికే పరిమితమై మత్తులో జోగుతున్నారు. ఈ ద ృశ్యాలు వారి తల్లిదండ్రులకు తీరని వేదన మిగిల్చాయి.వ్యసనం కుటుంబ బంధాలను విఛిన్నం చేయడమే కాక, సామాజిక విలువలను నాశనం చేస్తోంది. అన్న/తమ్ముడి ప్రవర్తన చూసి చెల్లి/అక్క రాత్రుళ్లు ఒంటరిగా నిద్రపోలేకపోతున్నారు. తాడేపల్లి వంటి ప్రాంతాలలో జరిగిన విషాద సంఘటనలు, అంటే వ్యసనానికి అలవాటైన కొడుకు ప్రవర్తనతో కలత చెందిన తండ్రి మరణించడం, ఆ తరువాత కొడుకుని మార్చలేక తల్లి ఆత్మహత్య చేసుకోవడం... ఈ వ్యసనం ఒక కుటుంబాన్ని ఎంతలా ఛిన్నాభిన్నం చేస్తుందో తెలియజేస్తున్నాయి. అంతకుమించి, మత్తులో ఉన్న కొందరు పిల్లలు వావి వరసలు మరిచిపోయి ప్రవర్తించి, తోబుట్టువులను గరవేతులను చేసేంత సమాజం సిగ్గుపడే దారుణాలకు పాల్పడుతున్నారు.వ్యసనం తీవ్రరూపం దాల్చినప్పుడు నేరాలు కూడా పెరుగుతాయి. దొంగతనాలతో మొదలైన నేరం, క్రమంగా దోపిడీలు, హత్యలు, అత్యాచారాలు వంటి తీవ్ర నేరాలకు దారితీస్తుంది.

**–వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

# మీ కాళ్లలో ఈ లక్షణాలు కనిపిస్తే..




## డేంజర్ వ్యాధికి సంకేతం కావచ్చు!

కొలెస్ట్రాల్ సమస్యలు గుండె సంబంధిత వ్యాధులకు దారి తీసినప్పటికీ దీని లక్షణాలు తరచుగా కాళ్లలో ఎక్కువగా కనిపిస్తాయి. ఈ విషయం చాలా మందికి తెలియదు. అందుకే వీటిని లైట్ తీసుకుంటారు. ఈ లక్షణాలు ఎక్కువగా మనం నడిచేటప్పుడు కనిపిస్తాయి. మన శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల కాళ్ళలోని సిరలు కుంచించుకుపోతాయి. దీంతో రక్త సరఫరా తగ్గుతుంది. ఇది కాళ్ళలో వివిధ సమస్యలకు దారితీస్తుంది. ఇలాంటి లక్షణాలు మీకు కనిపిస్తే మీరు వెంటనే అప్రమత్తం అవ్వాల్సి ఉంటుంది.

**శరీరంలో కొలెస్ట్రాల్ పెరుగుదలను సూచించే ఐదు లక్షణాలు ఇవే....**

నడిచేటప్పుడు నొప్పి: మీరు నడుస్తున్నప్పుడు మీ కాళ్ళు, తొడలు లేదా తుంటి భాగంలో తరచుగా నొప్పి లేదా తిమ్మిరిని అనిపించినా.. మీరు ఆగినప్పుడు అది మీకు హాయిగా అనిపించినా. అది మీ శరీరంలో రక్త ప్రసరణ సరిగా జరగట్లేదనే దానికి సంకేతం కావచ్చు. అంటే మీ శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల మీ కాళ్ళలోని సిరలు (ధమనులు) ఇరుకుగా మారి, కండరాలకు సరైన రక్త ప్రసరణను జరగదు. కాళ్ళు త్వరగా అలసిపోవడం: మీ శరీరంలోని మిగిలిన భాగాలు బాగానే ఉన్నప్పటికీ, మీ కాళ్ళు మాత్రమే త్వరగా అలసిపోతే, అది కూడా రక్త ప్రసరణ సరిగా లేకపోవడానికి సంకేతం కావచ్చు. మీ సిరల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల మీ కండరాలు శక్తిని కోల్పోతాయి, మెట్లు ఎక్కడం లేదా ఎక్కువ దూరం నడిచినప్పుడు మీరు ఇంతకు ముందు కన్నా.. ఎక్కువ కష్టాన్ని అనుభవించవచ్చు. ఒక పాదం మరొక పాదం కంటే చల్లగా మారడం: ముఖ్యంగా నడిచిన తర్వాత ఒక కాలు మరొక కాలు కంటే పదే పదే చల్లగా అనిపిస్తే, దాని అర్థం పాదానికి రక్త సరఫరా సరిగ్గా జరగట్లేదని అర్థం. రక్తం శరీరానికి వెచ్చదనాన్ని అందిస్తుంది, కాబట్టి రక్త ప్రవాహం తగ్గడం వల్ల పాదంలో చల్లదనం కనిపిస్తుంది. కొన్నిసార్లు, చర్మం పాలిపోయినట్లు లేదా నీలం రంగులో కూడా కనిపించవచ్చు. పాదాలు లేదా వేళ్లలో తిమ్మిర్లు: మీ పాదాలలో తరచుగా జలదరింపు, తిమ్మిరి లేదా మంట అనిపిస్తే, అది రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల కూడా కావచ్చు. నరాలకు ఆక్సిజన్ లేకపోవడం వల్ల వాటి పనితీరు దెబ్బతింటుంది. ఇది చాలా కాలం పాటు కొనసాగితే, మీ పాదాలపై గాయాలు కూడా త్వరగా నయం కాకపోవచ్చు. నడిచిన తర్వాత పాదాల రంగు మార్పు: నడుస్తున్నప్పుడు మీ పాదాల చర్మం పాలిపోయినట్లు, మచ్చలుగా లేదా కొద్దిగా నీలం రంగులోకి మారితే, అది రక్త ప్రసరణ సరిగా లేకపోవడానికి సంకేతం. తీవ్రమైన సందర్భాల్లో, చర్మం మెరుస్తూ కనిపించవచ్చు, జుట్టు తక్కువగా పెరగవచ్చు లేదా గాయాలు నెమ్మదిగా నయం కావచ్చు.

# పిల్లలకు ఆవిరి ఎంత సేపు పట్టాలి ?



భారతదేశంలో శీతాకాలం తన ప్రభావాన్ని చూపించడం ప్రారంభించింది. దాంతో పాటు, ఇది అనేక అనారోగ్యాలను కూడా తెచ్చిపెట్టింది. జలుబు, ఫ్లూ, దగ్గు, ఒళ్లు నొప్పులు వంటి అనారోగ్యాలు శీతాకాలంలో అత్యంత సాధారణ సమస్యలు. వృద్ధులు, పెద్దలు ఈ వ్యాధులను తట్టుకోగలిగినప్పటికీ, చిన్నపిల్లలు గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొంటారు. శీతాకాలంలో, పిల్లలకు జ్వరం, దగ్గు, జలుబు కారణంగా ముక్కు దిబ్బడ, గొంతులో శ్లేష్మం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది తల్లిదండ్రులకు పెద్ద ఆందోళనగా మారుతుంది. శీతాకాలంలో ఇంట్లో పిల్లలు అనారోగ్యానికి గురైతే, తల్లిదండ్రులు వెంటనే ఇంటి నివారణలు లేదా ఆయుర్వేద చికిత్సలను ఆశ్రయిస్తారు. వాటిలో ముఖ్యమైనది ఆవిరి పట్టడం. జలుబు కారణంగా అనారోగ్యానికి గురయ్యే పిల్లలకు ఆవిరి పట్టడం అత్యంత ప్రభావవంతమైన చికిత్స అని ఆయుర్వేదం, వైద్య శాస్త్రం రెండూ నమ్ముతాయి. ఆవిరి పట్టడం వల్ల ముక్కు, గొంతులో వాపు తగ్గుతుంది. శ్లేష్మం పలుచబడి బయటకు వెళ్లడం సులభం అవుతుంది. వాయుమార్గాలు తెరుచుకుంటాయి. పిల్లలను వేడి నీటితో ఆవిరి పట్టాలని వైద్యులు కూడా సిఫార్సు చేస్తారు. కానీ తల్లిదండ్రులు తమ పిల్లలను ఆవిరి పట్టేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

పిల్లలకు ఆవిరి ఎందుకు ఇవ్వాలి?

భారతదేశంలో, జలుబు సంబంధిత వ్యాధులను తగ్గించడానికి లేదా నివారించడానికి వైద్యులు క్రమం తప్పకుండా ఆవిరి పీల్చాలని సిఫార్సు చేస్తారు. జలుబు, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడకు ఆవిరి పీల్చడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వెచ్చని, తేమతో కూడిన గాలి ముక్కు గొంతులో మంటను తగ్గిస్తుంది. శ్లేష్మం పలుచగా చేస్తుంది. వాయుమార్గాలను క్లియర్ చేస్తుంది. తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది శీతాకాలపు తలనొప్పి నుండి గణనీయమైన ఉపశమనాన్ని కూడా అందిస్తుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం, పిల్లలకు ఆవిరి పీల్చడం చాలా ముఖ్యం. ఎందుకంటే వారు తమ అసౌకర్యాన్ని సరిగ్గా వ్యక్తపరచలేరు. ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుంది. అందువల్ల, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వారు బాగా నిద్రపోయేలా చూసుకోవడానికి పిల్లలకు తేలికపాటి ఆవిరిని ఇవ్వడం చాలా అవసరం.

పిల్లలకు రోజుకు ఎన్నిసార్లు ఆవిరి పట్టాలి?

చాలా మంది తల్లిదండ్రులు చేసే ఒక సాధారణ తప్పు ఏమిటంటే, వారి పిల్లలకు రోజుకు చాలాసార్లు ఆవిరి పట్టడం. ఇది పూర్తిగా తప్పు. రోజుకు చాలాసార్లు ఆవిరి పట్టడం వల్ల చిన్న పిల్లలకు సమస్యలు వస్తాయి. పదే పదే ఆవిరి పట్టడం వల్ల గొంతులో నీరు తగ్గిపోతుంది. గొంతు నొప్పి, చికాకు వస్తుంది. రోజుకు 2-3 సార్లు మాత్రమే 5-6 నిమిషాలు ఆవిరి పట్టడం గుర్తుంచుకోండి. ఆవిరి ఉష్ణోగ్రత సాధారణంగా లేదా మధ్యస్థంగా ఉండాలి. కాబట్టి పిల్లవాడు దానిని సులభంగా తట్టుకోగలడు. 2-3 రోజుల ఆవిరి పట్టిన తర్వాత ఉపశమనం కొనసాగితే, లేదా పిల్లవాడు అధిక జ్వరం, గురక, తీవ్రమైన దగ్గు లేదా శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే పిల్లల వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.

# గుండెపోటు వచ్చే 2 రోజుల ముందు కనిపించే లక్షణాలు ఇవే..!

### బీఅలర్ట్.. లైట్ తీసుకున్నారో

### ఇక అంతే..

గుండెపోటు సైలెంట్ కిల్లర్.. ఒకప్పుడు 60 ఏళ్లు దాటిన తర్వాత గుండె జబ్బులు వచ్చేవి.. ఇప్పుడు చిన్న వయసులోనే వస్తున్నాయి. ప్రస్తుత కాలంలో చాలా మంది గుండెపోటు కారణంగా అకస్మాత్తుగా కుప్పకూలిపోతున్నారు. అయితే, శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరించడం వల్లే ఇలాంటి ఆకస్మిక మరణాలు సంభవిస్తున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. అయితే.. గుండెపోటు ఒకేసారి రాదు, శరీరం ముందుగానే కొన్ని సంకేతాలను ఇస్తుంది. మీరు వాటిని గుర్తించి సకాలంలో చర్యలు తీసుకుంటే, ప్రాణాలను కాపాడుకోవచ్చు. చాలా మంది అలసట, గుండెల్లో మంట, ఛాతీలో అసౌకర్యాన్ని తేలికగా తీసుకుంటారు. కానీ ఇవి గుండెపోటుకు ప్రారంభ సంకేతాలు కావచ్చు. వాటిని విస్మరించడం చాలా ప్రమాదకరం. ముఖ్యంగా రెండు రోజుల ముందు స్పష్టమైన లక్షణాలు కనిపిస్తాయి. వాటిపై శ్రద్ధ చూపడం చాలా ముఖ్యమని వైద్య



నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు ముందు కనిపించే లక్షణాలు ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందాం..

గుండె కండరాలకు రక్త ప్రసరణ ఆగిపోయి నప్పుడు వచ్చే తీవ్రమైన పరిస్థితిని గుండెపోటు అంటారు.. ఇది గుండెలోని రక్తనాళాలు అడ్డుప డటం వల్ల జరుగుతుంది.. దీనివల్ల గుండెకు ఆక్సిజన్ అందదు. ప్రధానంగా.. గుండెపోటు లక్షణాలు.. అలసట ఛాతీ నొప్పి, శ్వాస ఆడకపో వడం, వికారం, తీవ్రమైన చెమటలు అని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. గుండెపోటు అకస్మాత్తుగా రాదు, శరీరం ముందుగానే కొన్ని సంకేతాలను ఇస్తుందని.. వాటిని గుర్తించి సకాలంలో చర్యలు తీసుకో వాలని సూచిస్తున్నారు. కొంతమందికి శ్వాస ఆడకపోవడం జరుగు తుంది. అలసట లేదా శారీరక శ్రమ లేకుండా మెట్లు ఎక్కేటప్పుడు వారికి శ్వాస ఆడకపోవ డం లాంటివి సంభవించవచ్చు. ఈ సంకేతాలు గుండెకు రక్త ప్రసరణలో అంతరాయాలను సూచిస్తాయి. మునుపటి అధ్యయనాల ప్రకారం, 70 శాతం మంది గుండె రోగులు ప్రారంభ దశలోనే ఈ లక్షణాలను అనుభవిస్తారు. అందుకే ఈ సంకేతాలను తీవ్రంగా పరిగణించాలి.

**ఇతర సంకేతాలు:** గుండెపోటుకు ముందు కొన్ని ఊహించని లక్షణాలు కనిపించవచ్చు. అకస్మాత్తుగా చలితో కూడిన చెమటలు పట్టడం, ఎటు వంటి కారణం లేకుండా జిగటగా అనిపించడం గుండె సమస్యలకు సంకేతం కావచ్చు. కొంత మందికి కడుపు ఉబ్బరం, వాంతులు లేదా తల తిరగడం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. హృదయ స్పందన రేటులో మార్పులు వేగవంత మైన హృదయ స్పందనను కూడా హెచ్చరికగా పరిగణించాలి.

**ఎలాంటి వారు జాగ్రత్తగా ఉండాలి:**

కొంతమందికి గుండెపోటు ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటు లేదా మధుమేహం ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. అధిక బరువు - ఒత్తిడితో బాధపడేవారు కూడా జాగ్రత్తగా ఉండాలి. ధూమపానం చేసేవారు, కుటుంబ చరిత్ర కలిగిన వారికి గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. భారతదేశంలో 30-40 సంవత్సరాల వయస్సులో కూడా గుండె జబ్బులు సర్వసాధార ణంగా మారుతున్నాయి. అందుకే జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

**తీసుకోవలసిన చర్యలు:**

ఈ లక్షణాలు కనిపిస్తే, సమీపంలోని ఆసుపత్రిలో వెంటనే చేయించుకోవాలి. సొంతంగా మందులు చాలా ప్రమాదకరం. కాబట్టి వైద్యుడిని సంప్రదించకుండా మందులు వాడ కండి. గుండెపోటు విషయంలో ప్రతి నిమిషం ముఖ్యం. ఆలస్యం చేయడం వల్ల పరిస్థితి మరింత దిగజారి పోతుంది. గుండెపోటు లక్షణాలను ముందుగానే గుర్తిస్తే, సకాలంలో చికిత్స చేయడం వల్ల 90 శాతం కేసులలో ప్రాణాలను కాపాడవచ్చని వైద్యులు అంటున్నారు.

**ఆరోగ్యకరమైన జీవనశైలి:**

ప్రమాదాన్ని తగ్గించడానికి రోజువారీ జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. ఉదయం 30 నిమిషాలు నడవండి లేదా యోగా చేయండి. తక్కువ కొవ్వు ఉన్న ఆహారం తీసుకోండి. ధూమపానం-మద్యం సేవించడం మానేయండి. ధ్యానం లేదా శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని నియంత్రించడంలో సహాయపడతాయి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయడం వల్ల రక్తపోటు - చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం ద్వారా గుండె సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు..

### గోధుమ రంగు, తెలుపు గుడ్లు..

# పోషకాలు ఎందులో ఎక్కువ

సాధారణంగా మనం బజారులో తెలుపు రంగులో, గోధుమ రంగులో ఉండే గుడ్లను చూస్తుంటాం. గోధుమ రంగు గుడ్లు దేశీ గుడ్లని, తెలుపు గుడ్ల కంటే అవి చాలా మంచివని, రుచిలోనూ, పోషక విలువల్లోనూ తేడా ఉంటుందని చాలా మంది భావిస్తుంటారు. అయితే, వాస్తవానికి ఈ రెండు రకాల గుడ్ల మధ్య చెప్పుకోదగిన తేడాలు ఏవీ లేవని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ గుడ్ల రంగు వెనుక ఉన్న కారణం ఏమిటి?

**తేడా ఏంటి..**

గుడ్డు పెంకు రంగులో తేడా ఉండటానికి ప్రధాన కారణం ఆ గుడ్లను పెట్టే కోడి జాతి. అంతే తప్ప, దానికి గుడ్డులోని పోషకాలతో ఏ మాత్రం సంబంధం లేదు. సాధారణంగా వైట్ లెగోర్న్ వంటి తెల్లటి ఈకలు ఉన్న కోళ్లు తెలుపు రంగు గుడ్లను పెడతాయి. ఈ కోళ్లు చిన్నవిగా ఉండి, తక్కువ మేతతో ఎక్కువ గుడ్లు పెట్టగలవు. అందుకే వాణిజ్యపరంగా వీటి ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. 'రోడ్ ఐలాండ్ రెడ్స్' లేదా 'ప్లైమౌత్ రాక్స్' వంటి ముదురు రంగు లేదా ఎరుపు-గోధుమ రంగు ఈకలు ఉన్న కోళ్లు గోధుమ రంగు గుడ్లను పెడతాయి. ఈ కోళ్లు సాధారణంగా తెల్ల కోళ్ల కంటే పరిమాణంలో పెద్దగా ఉండి, కొంచెం ఎక్కువ మేత తీసుకుంటాయి. కోడి శరీరంలో ఉత్పత్తి అయ్యే 'ప్రోటోపోర్ఫైరిన్ ఐఎక్స్' అనే వర?ద్రవ్యం వల్లే గోధుమ రంగు గుడ్లకు ఆ రంగు వస్తుంది. గుడ్ల రంగు ఏదైనా సరే, వాటి పోషక విలువల్లో పెద్దగా తేడా ఉండదు.





### పెరుగుతున్న అనిల్ అంబానీ కష్టాలు..

# భారీగా ఆస్తులను జప్తు చేసిన ఈడీ



అనిల్ అంబానీ, అతని గ్రూప్‌పై మనీలాండరింగ్, బ్యాంకు మోసం దర్యాప్తు ముమ్మరం అవుతోంది. ఒక ప్రధాన చర్యలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.1,120 కోట్లకు పైగా విలువైన 18 ఆస్తులు, స్థిర డిపాజిట్లు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు, వాటాలు, జాబితా చేయని పెట్టుబడులను తాత్కాలికంగా జప్తు చేసింది. యెస్ బ్యాంక్‌లతో ముడిపడి ఉన్న అనుమానాస్పద లావాదేవీల ఆధారంగా ఈ చర్య తీసుకుంటోంది....

**ఏ కంపెనీల ఆస్తులను జప్తు చేశారు?**

ఈ చర్య కింద రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్‌కు చెందిన అనేక కంపెనీల ఆస్తులను జప్తు చేశారు, వాటిలో.. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ 7 ఆస్తులు రిలయన్స్ పవర్ లిమిటెడ్ 2 ఆస్తులు రిలయన్స్ వాల్యూ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ - 9 ఆస్తులు అలాగే వివిధ గ్రూప్ కంపెనీల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, అన్‌లిస్టెడ్ పెట్టుబడులు ఈ విధంగా స్వాధీనం చేసుకున్న మొత్తం రూ.1,120 కోట్లకు చేరుకుంది. మునుపటి చర్యల వివరాలు, మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తి: ఈ తాజా చర్యకు ముందే వంటి కంపెనీలపై జరిపిన దర్యాప్తులో ఈడీ రూ.8,997 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. కొత్త చర్యతో మొత్తం ఆస్తుల అటాచ్‌మెంట్ రూ.10,117 కోట్లకు చేరుకుంది. రిలయన్స్ గ్రూప్‌కు చెందిన అనేక కంపెనీలు ప్రజా నిధులను దుర్వినియోగం చేసి మోసపూరితంగా ఉపయోగించాయని ఈడీ చెబుతోంది.

**అయినా అసలు విషయం ఏమిటి?**

2017-2019 మధ్య యెస్ బ్యాంక్‌లో రూ.2,965 కోట్లు, రూ.2,045 కోట్లు పెట్టుబడి పెట్టింది. కానీ డిసెంబర్ 2019 నాటికి ఈ పెట్టుబడులు %చీూూ%లు (నిరర్థక ఆస్తులు)గా మారాయి. ఆ తర్వాత RHFLలో రూ.1,353.50 కోట్లు, RCFL రూ.1,984 కోట్లు మిగిలిపోయాయి. RHFL, RCFL రూ.11,000 కోట్లకు పైగా ప్రజా నిధులను అందుకున్నాయని, ఈ మొత్తాన్ని అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలకు వృత్తాకార





మార్గాల ద్వారా మళ్లించారని %జుణ% దర్యాప్తులో తేలింది. సెబీ నిబంధనలను ఉల్లంఘించకుండా ఉండటానికి మ్యూచువల్ ఫండ్ల ద్వారా పరోక్ష పెట్టుబడులు పెట్టాయి. ఒక కంపెనీ ఒక బ్యాంకు నుండి రుణం తీసుకుని, ఆ డబ్బుతో మరొక కంపెనీ బ్యాంకు రుణాన్ని చెల్లించింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఎవర్‌గ్రీనింగ్ కోసం రూ.13,600 కోట్లు ఖర్చు చేసింది. అనుసంధానించబడిన పార్టీలకు రూ.12,600 కోట్లకు పైగా బదిలీ చేయబడింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ.1,800 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టారు.

**బిల్లు డిస్కౌంటింగ్ దుర్వినియోగం**

దర్యాప్తు ప్రకారం, రుణ ఆమోదం పత్రాల నిబంధనలను ఉల్లంఘించి రుణ మొత్తాన్ని వినియోగించారు. సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు కొనసాగుతోంది. అనిల్ అంబానీ గ్రూప్ రుణ ఖాతాలను తొమ్మిది బ్యాంకులు మోసపూరిత ఖాతాలుగా ప్రకటించాయి. అలాగే రూ.40,185 కోట్లు ఇంకా బకాయి ఉన్నాయని పేర్కొన్నారు. అనిల్ అంబానీ గ్రూప్‌పై దర్యాప్తు పట్టు ఇప్పుడు మరింత కఠినతరం అవుతోందని %జుణ% చర్య స్పష్టం చేస్తోంది.

### ఇన్సూరెన్స్ తీసుకునే ముందు

# ఈ విషయాలను తెలుసుకోండి



ఈ మధ్య కాలంలో ప్రతి ఒక్కరికి జీవత, ఆరోగ్య బీమాలు తీసుకుంటున్నారు. మీరు కూడా లైఫ్ ఇన్సూరెన్స్ లేదా హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని అనుకుంటే కొన్ని విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేక పోతే మీరు ఎమర్జెన్సీ సమయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి మీరు ఏ ఇన్సూరెన్స్ తీసుకున్నా.. ముందుగా తెలుసు కోవలసి విషయం ఏమిటంటే.. కంపెనీ తక్కువ ప్రీమియం ఇస్తుందని కాదు.. ఏ కంపెనీ ఎక్కువ క్లైమ్ రెషియోను కలిగి ఉంది.. అది ఎంత త్వరగా మన క్లైమ్స్‌ను సెటిల్‌మెంట్ చేస్తుందని. కాబట్టి మంచి బీమా కంపెనీని ఎలా ఎంచుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం...

**బీమా కంపెనీని ఎంచుకునేప్పుడు తెలుసుకోవాల్సిన అంశాలు**

**క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో**

ప్రస్తుతం మార్కెట్‌లో చాలా బీమా కంపెనీలు ఉన్నాయి. వాటిలో చాలా కంపెనీలు కస్టమ ర్లను ఆకర్షించేందుకు తక్కువ ప్రీమియంను ఆఫర్స్ చేస్తుంటాయి. కాని తక్కువ ప్రీమియం ఉంది కదా అని మీరు ఆశపడితే పప్పులో కాలేసినట్టే. కాబట్టి మీరు ఏదైనా కంపెనీ నుంచి బీమా తీసుకోవాలనుకుంటే ఫస్ట్ ఆ కంపెనీ క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియోను తెలుసుకోండి. మీరు బీమా తీసుకోవాలనుకునే కంపెనీ ఎంత శాతం క్లైమ్ సెటిల్మెంట్ అందిస్తోందో తెలుసుకోండి. ఉదాహరణకు, 98-99% క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో ఉన్న కంపెనీలను మీరు నమ్మవచ్చు. అంతకంటే తక్కువ రేషియో ఉన్న కంపెనీల్లో బీమా తీసుకొని వేస్ట్

**తక్కువ ఫిర్యాదులు**

అలాగే మీరు బీమా తీసుకోవాలనుకున్న కంపెనీ రేటింగ్‌ను కూడా చూడండి. ఆ కంపెనీపై కస్టమర్లు ఫిర్యాదులు ఎలా ఉన్నాయి అనేది చెక్ చేయండి. ఒక వేళ కంపెనీపై ఎక్కువ ఫిర్యాదులు ఉంటే దాన్ని అవైడ్ చేయండి. దాంతో పాటు మంచి క్లెయిమ్ సెటిల్మెంట్ రికార్డ్ ఉన్న కంపెనీని ఎంచుకోండి. మరో ముఖ్యమైన విషయం ఏ కంపెనీలో అయితే కస్టమర్లు తమ బీమాను తరచుగా పునరుద్ధరించుకుంటే, ఆ కంపెనీ మంచిదని గుర్తుంచుకోండి

**కంపెనీ స్థిరత్వం**

మీరు ఏదైనా కంపెనీ నుంచి బీమా తీసుకోవాలనుకుంటే మీరు ఆ కంపెనీ స్థిరత్వ నిష్పత్తిని చెక్ చేయడం చాలా ముఖ్యం. ఎందకంటే స్థిరత్వ నిష్పత్తి అనేది కంపెనీ కస్టమర్లకు అందించే సేవను తెలియజేస్తుంది. ఉదాహరణకు ఒక కస్టమర్ తన ప్రీమియంను సకాలంలో చెల్లిస్తూ.. తన పాలసీని ఎక్కువ కాలం అదే కంపెనీలో కొనసాగిస్తున్నాడంటే.. ఆ కంపెనీ వాళ్లకు సంతృప్తి నిచ్చే సేవలను అందిస్తుందని అర్థం. కాబట్టి కంపెనీని ఎంచుకునే ముందు ఇది తెలుసుకోండి

**సాల్వెన్సీ రేషియో**

నిబంధనల ప్రకారం, ప్రతి బీమా కంపెనీ కనీస రుణ కవరేజ్ నిష్పత్తి 1.50 (150%) కలిగి ఉండాలి. అయితే, 2.00 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న కంపెనీలు దీర్ఘకాలంలో సురక్షితమైనవి, మరింత స్థిరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నిష్పత్తి అనేది కంపెనీ కస్టమర్లకు సకాలంలో చెల్లింపులు చేస్తుందనే దానికి సూచిస్తుంది.

**ఇవి కూడా తప్పక గుర్తుంచుకోండి**

IRDAI వెబ్‌సైట్ నుంచి మీరు ఎంచుకునే కంపెనీ రేటింగ్ తెలుసుకోండి. అలాగే ఆ కంపెనీపై కస్టమర్ల ఫిర్యాదులను తనిఖీ చేయండి. ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సి విషయం.. ఏజెంట్ మాటలు నమ్మి మాత్రం అస్సలు పాలసీని కొనుగోలు చేయవద్దు

# బంగారం రుణాలలో సౌత్ ఇండియా టాప్

బంగారు రుణాలు. ఇవి అత్యవస సమయాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. పెద్దగా డాక్యుమెంటేషన్ లేకుండా, కొన్ని నిమిషాల్లోనే బంగారంపై రుణం తీసుకోవచ్చు. అందుకే చాలా మంది ఈ రుణాలపై ఆసక్తి చూపుతుంటారు. దీనికి సిబిల్ స్కోర్ అవసరం లేదు.. ఇతరుల ష్యూరిటీ అవసరం లేదు. ఇతర బ్యాంకు రుణాలకు అయితే చాలా ప్రాసెస్ ఉంటుంది. చివరకు అది మంజూరు అవుతుందా? లేదా అనేది తెలియదు. అదే బంగారంపై రుణాలకు చాలా తక్కువ ప్రాసెస్‌లో తక్కువ సమయంలోనే రుణం పొందవచ్చు. చాలా కుటుంబాల్లో రుణం అనగానే ఠక్కున గుర్తుకు వచ్చేది బంగారంపై రుణం. మిగతా రుణాలతో పోల్చుకుంటే గోల్డ్ లోన్ రావడం చాలా సులభంగా ఉంటుంది. దీనికి ఎక్కువగా పత్రాలు అవసరం ఉండవు. ఈ రుణాల్లో తెలంగాణ, ఏపీ వాటా కూడా ఎక్కువే ఉందని నివేదికలు చెబుతున్నాయి. అంటే ఈ రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బంగారంపైనే రుణాలు తీసుకుంటున్నారట.



అగ్రస్థానంలో తమిళనాడు:

ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 2025 నాటికి భారతదేశంలో మొత్తం బంగారు రుణాలు రూ.14.5 లక్షల కోట్లకు చేరుకున్నాయని నివేదికలు చెబుతున్నాయి. దక్షిణ భారత రాష్ట్రాలు మార్కెట్‌లో 76.55 శాతం వాటా కలిగి ఉన్నాయి. రూ.4.9 లక్షల కోట్లతో తమిళనాడు అగ్రస్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్, కర?టక, తెలంగాణ, కేరళ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జాతీయ బంగారు రుణ మార్కెట్‌లో దక్షిణాది రాష్ట్రాలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి.

**రూ.14.5 లక్షల కోట్లలో టాప్ 10 రాష్ట్రాలు!**

ఇక రూ.14.5 లక్షల కోట్లలో టాప్ 10 రాష్ట్రాలు ఉన్నాయి. మిగిలిన అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కేవలం రూ.1.3 లక్షల కోట్లు మాత్రమే బంగారం రుణాలు తీసుకున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ సంవత్సరం జూలై-సెప్టెంబర్ కాలంలో 3.63 కోట్ల మంది వినియోగదారులు రూ.6 లక్షల కోట్ల విలువైన బంగారు రుణాలను పొందారు. ఇది గత సంవత్సరం కంటే రుణ విలువలో 53 శాతం వృద్ధిని, కస్టమర్ బేస్‌లో 16 శాతం పెరుగుదలను సూచిస్తుంది.

**తమిళనాడు:** 4.9 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్: 3.4, కర?టక: 1.4 లక్షల కోట్ల రుణాలతో టాప్ 3లో ఉన్నాయి. తర్వాతి స్థానాల్లో తెలంగాణ, కేరళ ఉన్నా యి. కనీస డాక్యుమెంటేషన్, సౌకర్యవం తమైన షరతులను అందిస్తున్నందున ఈ బంగారం రుణాలపై చాలా మంది ఆసక్తి చూపుతున్నారు.

### జనవరి నుంచి ఈ పాన్ కార్డులు

# చెల్లవు.. అప్పుడేం చేయాలి?





ఆధార్ కార్డు, పాన్ కార్డు నేటి కాలంలో అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి. అయితే పాన్ కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేయడం చాలా అవసరం. మీరు ఇంకా లింక్ చేయకపోతే వెంటనే చేయండి. డిసెంబర్ 31 లోపు మీరు మీ ఆధార్-పాన్ కార్డును లింక్ చేయకపోతే జనవరి 1 నుండి పాన్ కార్డు నిష్క్రియంగా మారుతుందని ఆదాయపు పన్ను శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139 ప్రకారం.. ఆధార్-పాన్ కార్డు లింక్ అందరికీ తప్పనిసరి.

**సమస్య ఏమిటి?**

మీకు ఆధార్ కార్డు, పాన్ కార్డు లింక్ లేకపోతే పాన్ కార్డు నిష్క్రియం అవుతుంది. దీనివల్ల ఆదాయపు పన్నులు దాఖలు చేయడం, పన్ను వాపసులు, బ్యాంకింగ్ లావాదేవీలు లేదా స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడంలో సమస్యలు తలెత్తవచ్చు. పాన్ కార్డు నిష్క్రియం చేయబడితే %ఙణూ/ఙజూ% మరింత తగ్గించబడుతుంది. అదనంగా సీనియర్ సిటిజన్లకు అందుబాటులో ఉన్న వివిధ రాయితీలు. పొదుపు ఖాతాలు అందుబాటులో ఉండవు. బ్యాంకుల్లో కేవైసీ కారణంగా అకౌంట్ నిలిపివేయవచ్చు. ఈ ఏడాది ఏప్రిల్ 3న CBDT మార్గదర్శకాలను జారీ చేసింది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీని ఉపయోగించి పాన్ కార్డులను పొందిన వారు డిసెంబర్ నాటికి ఆధార్-పాన్ కార్డ్ లింక్ చేయడం తప్పనిసరి.

**ఆధార్-పాన్ లింక్ చేయడం ఎలా?**

మీరు ఇంటి నుండే మీ ఆధార్-పాన్ కార్డును లింక్ చేసుకోవచ్చు. దీని కోసం మీరు ముందుగా ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్‌కి వెళ్లాలి. తరువాత లింక్ ఆధార్ ఆప్షన్ పై క్లిక్ చేయండి. ఇప్పుడు పాన్, ఆధార్ నంబర్, పేరును నమోదు చేయండి. తర్వాత నమోదు చేయండి. మీరు సకాలంలో లింక్ చేయకపోతే మీకు రూ.1000 జరిమానా విధించబడుతుంది. ఇప్పుడు లింక్ అభ్యర్థనను సమర్పించండి. మూడు నుంచి ఐదు రోజుల్లో ఆధార్-పాన్ లింక్ అవుతుంది. పాన్ కార్డ్ ఇన్‌యాక్టివ్‌గా ఉంటే ఏమి చేయాలి? మీ పాన్ కార్డ్ ఇప్పటికే డీయాక్టివేట్ అయి ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ముందుగా ఆదాయపు పన్ను పోర్టల్‌కి వెళ్లండి. ఇప్పుడు మీరు ఇ-పే టాక్స్ ద్వారా రూ. 1,000 జరిమానా చెల్లించాలి. తర్వాత పాన్-ఆధార్ లింకింగ్ ప్రక్రియను పూర్తి చేయండి. మీ పాన్ కార్డ్ ఇప్పుడు 30 రోజుల్లో యాక్టివేట్ అవుతుంది. ఈ కాలంలో ఎటువంటి పెద్ద లావాదేవీలు చేయకపోవడమే మంచిది.

### రూ. 4590కే వాషింగ్ మెషీన్,

# రూ.5,999కే స్మార్ట్ టీవీ..

### ఫ్లిప్‌కార్ట్‌లో బై బై 2025 సేల్.. ఎన్నడు లేని ఆఫర్లు!

ఫ్లిప్‌కార్ట్ ప్రస్తుతం బై బై 2025 సేల్‌ను నిర్వహిస్తోంది. ఈ సేల్ సందర్భంగా చాలా కంపెనీలు అదుతేమైన డీల్‌లను అందిస్తున్నాయి. ఇప్పుడు థామ్సన్ కూడా ఈ జాబితాలో చేరింది. కంపెనీ తన స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషీన్‌లపై ఇప్పటివరకు అత్యంత దూకుడుగా ఆఫర్‌లను విడుదల చేసింది. ఆఫర్‌ల కింద వాషింగ్ మెషీన్‌లు రూ.4,590 నుండి, స్మార్ట్ టీవీలు రూ.5,999 నుండి ప్రారంభమవుతాయి.

**థామ్సన్ టీవీలు: రూ.5999 నుండి ప్రారంభం:**

థామ్సన్ 24 అంగుళాల టీవీ ప్రారంభ ధర రూ.5,999గా నిర్ణయించగా, 32 అంగుళాల మోడల్ రూ.8,299 నుండి ప్రారంభమవుతుంది. కంపెనీ మినీ టీవీలను కూడా ప్రవేశపెట్టింది.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**అల్వాల్, డిసెంబర్ 6 (నినాదం) :** భారత రాజ్యాంగ నిర్మిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజ్ గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముందుగా క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. అనంతరం వెంకటాపురం డివిజన్ భూదేవి నగర్ అంబేద్కర్ సర్కిల్ అల్వాల్ డివిజన్ వెంకట్రావుపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం మార్గం ప్రతి భారతీయుడికి శాశ్వత స్ఫూర్తి. ఆయన ఆలోచనలు తరతరాలకు మార్గదర్శకం." అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లు శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శ్రీనివాసులు,పవన్ శరణగిరి, రేవంత్ రెడ్డి, మోసిన్ ,సురేష్, విజయ్ రాజేందర్, జనార్ధన్, ముత్యాలు, సోమయ్య, ప్రభాకర్, అరవింద్,అరుణ్ , లోకేష్, జావీద్, మహేష్, బీఆర్ఎస్ నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు రాజు, రమేష్ సెంథిల్, ప్రేమ్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జెర్రిపోతుల ప్రభుదాస్



**కాప్రా, డిసెంబర్6 (నినాదం) :** బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ ఇంద్రనగర్ చౌరస్తాలోని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్ర పటానికి మరియు రాజీవ్ నగర్, కైలాసగిరి కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహనీయుడు బి.ఆర్.అంబేద్కర్ అని తెలిపారు. దేశ సామాజిక వ్యవస్థ ఆధారంగా నిరుపమాన అధ్యయనంతో జాతీయోద్యమ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ సేవలు ఆలోచనలు మానవ మర్యాద కోసం, అంతరాల్లేని సమాజం కోసం, దోపిడీ పీడనలు లేని వ్యవస్థ కోసం నిర్విరామ కృషి చేశారని అన్నారు. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణపై అంబేద్కర్ అభిప్రాయాలు, ఏర్పాటుచేసిన ప్రకరణ 3 తెలంగాణ రాష్ట్ర పోరాటానికి తాత్విక సమర్థనను ఇచ్చాయని, రాష్ట్ర సాధనలో ఆయన భాగమయ్యారని అన్నారు. దేశ ప్రజలందరికీ ఆదర్శం అని, ఆయన ఆశయాలు సాధించే దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాకాల ఎల్లయ్య, యాదగిరి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్, బాలరాజు, సామ్ సన్, రామ్ దాస్ నాయక్, రాజు, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వరాచారి చేసిన త్యాగం చరిత్రలో నిలిచిపోతుంది



**జవహర్ నగర్, డిసెంబర్ 6 (నినాదం) :** బీ తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వలేరని వాటికి నిరసనగా ఆత్మబలిదానం చేసుకున్న మొట్టమొదటి అమరుడు సాయి ఈశ్వరాచారికి జవహర్ నగర్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం బాలాజీ నగర్ బీసీల ఐక్యవేదిక అధ్యక్షులు సోమాచారీ అధ్యక్షతన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, జవనగర్ మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,హాజరైమాట్లాడుతూ చరిత్రలో ఆయన త్యాగం మరువలేనిదనీ, రిజర్వేషన్లు రాలేదని యువకులు ఎవరు అధైర్య పడద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు, తాటికొండ శ్రీరాములూచారి, రంగుల శంకర్ నేత, కొండల్ ముదిరాజ్, కారింగుల రాజు గౌడ్, లింగాల సూరిబాబు, సోమ నరసింగరావు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శనిగరం నరసింహా రజక, కోశాధికారిగా రేగోటి సురేష్ నేత , బీసీల ఐక్యవేదికఉపాధ్యక్షులు గొడుగు వేణు, మారోజు రమేష్ బాబు,పల్లె కృష? గౌడ్,కె, రాజు యాదవ్ , కార్యదర్శులు, కాసోజు,యాక చారిపాక దేవేందర్, వడ్డెర మల్లేష్, అశోక్ యాదవ్, గాలయ చారి, కర్ణ కంటి పుల్లయ్య చారి, కాసోజు ఆంజనేయులు చారి. ఏ రాజు యాదవ్, కాసోజు రమేష్ చారి, ప్రచార కార్యదర్శి వజ్రోజు వెంకటాచారి, చారి, బిజెపి పార్టీ జవ హర్ నగర్ అధ్యక్షులు కమలాకర్ చారి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బండకింది ప్రసాద్ గౌడ్, జవహర్ నగర్ విశ్వబ్రాహ్మణజేఏసీగౌరవసలహాదారులు ,వెంకటరమణాచారి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోయాడ వెంకటేష్, విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ కేకే చారి, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దిగోజు బ్రహ్మచారి, ముత్తుస్వామి కాలనీ వీరబ్రహ్మేంద్రస్వామి గుడిఅధ్యక్షులు ఆకునూరి నగేష్, అంబేద్కర్ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, బీ.జె.ఆర్,నగర, విశ్వబ్రాహ్మణసంఘం,రామాచారి ఆదర్శనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం రమేష్ చారీ, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, చేతి వృత్తిదారుల సంఘం లింగాచారి, విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి సీనియర్ నాయకులు సాగర్ చారి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**మహేశ్వరం డిసెంబర్ 6 (నినాదం) :** వెల్దండ మండల కేంద్రంలో వెల్దండ గ్రామానికి చెందిన వ్యక్తి గోరటి రాజు నిన్న తను వ్యవసాయ పొలంలో పనిచేసుకుంటున్న కార్యక్రమంలో గోరేటి రాజు అనే వ్యక్తికి పాముకాటు వేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు ఎన్నం హాస్పిటల్ లో వారిని పరామర్శించడం జరిగింది ఆరోగ్య పరిస్థితి డాక్టర్ని అడిగి తెలుసుకోవడం జరిగింది వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు తక్షణం ఆర్థిక సాయం కింద. రూపాయలు.5000 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. వెల్దండ మండల %దీ=హా% పార్టీ ముఖ్య నాయకులు. 4 వ వార్డు అభ్యర్థి. జంగిలి సునీత ఆనంద్. మాజీ ఎంపిటిసి చలి చీమల జ్యోతి నిరంజన్. మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి. కుడుముల శ్రీనివాస్ రెడ్డి. జంగిలి ప్రవీణ్. గోరేటి సంజీవ. మట్ట శ్రీనివాస్ గౌడ్. కురుమిద్దె యాదగిరి. జంగిలి శ్రీనివాస్ .జంగిలి రవికుమార్. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు




**రాజేంద్రనగర్ డిసెంబర్ 6 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా అబ్కారీ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ ని శనివారం కలిసి వినతి పత్రం అందజేసిన మణికొండ బి ఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా మణికొండ టిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ్ల మాట్లాడుతూ మణికొండ లోని సాయిరాం , ఫ్రెండ్స్ కాలనీ , లాలమ్మ గార్డెన్స్ కూడలి సమీపంలో తరచు ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న విషయం గురించి డిసికి వివరించమని ఆయన అన్నారు. డి సి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు. వైన్ షాపు, హోటల్ బార్ అండ్ రెస్టారెంట్ కారణంగా ట్రాఫిక్ సమస్యతో రోజు నరకయాతన అనుభవిస్తున్నమని స్థానిక ప్రజలు అంటున్నారు . ఈ కార్యక్రమంలో యాదయ్య, సత్యనారా యణ, నర్సింహ రావులతో పాటు బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సుమ నళిని తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అన్ని ప్రాంతాలకు ప్రాధాన్యత

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**అల్వాల్, డిసెంబర్ 6( నినాదం) :** మల్కాజ్గిరి నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలకు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు విస్తరించుకోవడం జరుగుతుందని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు.వెంకటాపురం డివిజన్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి కానాజిగూడ లోని తెలంగాణ పిండి వంటలు వద్ద మానస సరోవర్ , గ్రాండ్ విస్టా వద్ద రూ. 8 లక్షల వ్యయంతో, కానాజీ గూడ దగ్గర ప్రకాష్ రావు నగర్ కాలనీ లో రూ. 11 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి సబిత అనిల్ కిషోర్ గౌడ్, కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మ రాజశేఖర్ రెడ్డి కానాజిగూడ మానస సరోవర్ , ప్రకాష్ రావు నగర్ కాలనీ నగర్‌లో పర్యటించి, డ్రైనేజీ పనులు అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, అదేవిధంగా పద్మారావు నగర్ లో డ్రైనేజి, త్రాగునీరు, పైపులైన్ పనులు చేపట్టాలని జిహెచ్ఎంసి , జలమండలి, విద్యుత్ శాఖల, అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి ఈ ప్రశాంతి,ఏ.ఈ అరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు, జలమండలి వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్, కార్పొరేటర్ శ్రీమతి సబితాఅనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శోభన్ బాబు,శ్రీనివాసులు,పవన్ శరణగిరి, రేవంత్ రెడ్డి, మోసిన్ ,సురేష్, విజయ్ రాజేందర్, జనార్ధన్, ముత్యాలు, సోమయ్య, ప్రభాకర్,అరవింద్ ,అరుణ్ లోకేష్, జావీద్, మహేష్, నాయకులు, రాజు, రమేష్ ,సెంథిల్, ప్రేమ్, కార్యకర్తలు స్థానిక కాలనీవాసులు బాలకృష?, మనీష్, కృష? ప్రసాద్ అసిఫుద్దిన్ ,సూర్య ప్రకాష్, సురేష్, రామ్ రెడ్డి వెంకటేశ్వరరావు సదానంద రెడ్డి, తిరుపతిరావు, దుర్గ ప్రసాద్, యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 'సఖి' ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ శ్రీ కన్వెన్షన్ లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సఖి ఎగ్జిబిషన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులను అర్థం చేసుకుంటూ వ్యాపారాభివృద్ధిలో నూతన ఉత్పత్తులను రూపొందించడంలో ఎగ్జిబిషన్లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలో రోల్ మోడల్‌గా నిలుస్తుంది

**అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ**
**గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమావేశం**
**నిర్వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

**రంగారెడ్డి బ్యూరో, డిసెంబర్6 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి అనేక రంగాల్లో విశేష గుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. గడచిన రెండు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు 2037 విజన్, 2047 విజన్ ఈ రెండు సెక్టార్లకు సంబంధించిన ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ రోజు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తి స్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన పోటీపడే విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సూచించారు. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్ పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై ఎప్పటికప్పుడు వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీస్తున్నారని చెప్పారు. మంత్రి వెంట ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాగారంలో ల్యాండ్ మార్క్ కాన్వెంషన్లో రన్‌వే ఎక్స్పో ప్రారంభోత్సవం



**కీసర, డిసెంబర్6 (నినాదం) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ల్యాండ్ మార్క్ కాన్వెంషన్లో జరిగిన రన్ వే ఎక్స్పో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చామకూర మల్లారెడ్డి నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, నాగారం మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గూడూరు ఆంజనేయులు గౌడ్, తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు విచ్చేసి ఎక్స్పో లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించడం జరిగింది.

# ఆకట్టుకున్న పెయింటింగ్స్..

**ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్**

**చేవెళ్ల డిసెంబర్ 06 (నినాదం):** నాచారం సెయింట్ పయస్ డిగ్రీ అండ్ పీజీ మహిళా కళాశాల, తువక్కం ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) యూనిట్ 1,2 ఆధ్వర్యంలో చేవెళ్ళ మండల పరిధిలోని కమ్మెట, గొల్లపల్లి, గ్రామాల్లో డిసెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు స్పెషల్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పరిసరాల పరిశుభ్రత, రైతు వేదిక, ప్రభుత్వ పాఠశాలల ఆవరణలోని ప్లాస్టిక్ తొలగింపు, గ్రామాల్లోని ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన, విద్యార్థులకు పరిశుభ్రత, సెల్? కంట్రోల్, ఆహార పోషక విలువలు, విటమిన్ల ప్రాముఖ్యత, మహిళలకు సబ్బులు, దూప్‌స్టిక్స్ , కొవ్వొత్తుల తయారీ విధానం నేర్పించడం, బస్ స్టాప్, పాఠశాల, వైద్యశాల ఆవరణలో ఆర్ట్ వర్క్ (పెయింటింగ్) వేయ డం, తెలంగాణ సంప్రదాయం, వాటి గొప్ప తనం తెలియచేస్తూ సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. శనివారం కమ్మెట గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణను శుభ్రం చేసి గోడలపై వేసిన పెయింటింగ్ లు ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎ స్ఎస్ వలంటీర్లు వేసిన పెయింటింగ్‌ను తిల కించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్ర మంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం యూనిట్ 1,2 అధికారులు జి.ప్రీతి, డాక్టర్ స్వప్నప్రియ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు (విద్యార్థులు) పాల్గొన్నారు.




# ఎంఐఎం మెప్పు కోసమే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది

**చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**
**బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను చార్మినార్ జోన్ లో విలీనం చేయకూడదు : చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**
**బడంగ్‌పేట్‌ను ప్రత్యేక జోన్‌గా వెంటనే ప్రకటించాలి : శ్రీరాములు అందెల**

**మహేశ్వరం డిసెంబర్ 6 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న 27 అర్బన్ మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలనం చేస్తూ వాటికి జోన్ లను కేటాయిస్తూ విడుదలైనటువంటి జీవోలో భాగంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను సౌత్ జోన్ లో ఉన్నటువంటి చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీరకర్ణరెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బడంగ్ పేట్ కో బచావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించినటువంటి మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఎంఐఎం పార్టీ మెప్పు కోసమే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని... మెజారిటీ ప్రజల అభిప్రాయానికి గౌరవించి వెంటనే ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి యావత్ తెలంగాణ ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్తారని మండిపడ్డారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ.. బడంగ్ పేటను చార్మినార్ లో విలీనం చేయడం ద్వారా మరో 20 సంవత్సరాలు మన ప్రాంతం వెనుకబడుతుందని ఎలాంటి అభివృద్ధికి నోచుకోమని తెలిపారు. పాతబస్తీ లోని హిందువులందరూ అక్కడి బాధలు భరించలేక ఈ ప్రాంతంలో ప్రశాంతంగా నివసిస్తున్నారని మళ్లీ ఈ ప్రాంతాన్ని తీసుకెళ్లి చార్మినార్ లో కలిపి వారి మనోభావాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దెబ్బతీసిందని ఆరోపించారు. వెంటనే బడంగ్ పేట్ ను ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ నాయకులు, వివిధ కాలనీ అధ్యక్షులు, వివిధ కుల సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతును తెలిపారు.




## నకోడా కెమికల్స్ లిమిటెడ్‌లో కార్మికులకు ఉత్తమ అగ్రిమెంట్ సాధించిన మదన్ గౌడ్

**ఆనందం వ్యక్తం చేసిన కార్మికులు**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియాలోని నకోడా కెమికల్స్ లిమిటెడ్ లో డిప్యూటీ కమిషనర్, కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన అగ్రిమెంట్లో కార్మికులకు ఆనందం వ్యక్తం చేసే విధంగా వేతనాలు పెంచుటకు అంగీకారం తెలిపినట్లు శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్ గౌడ్ తెలిపారు. డిప్యూటీ కమిషనర్ యాజమాన్యం సమక్షంలో జరిగిన వేతన పెంపు ఒప్పందంలో అన్ని బెనిఫిట్స్ తో కలిపి రూ 10,754 ఒక్క కార్మికుని వేతనాలు పెరిగినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అగ్రిమెంటు ఎక్స్ రోడ్లోని అంజయ్య భవన్లో డిప్యూటీ కమిషనర్ సమక్షంలో వేతన ఒప్పందం జరిగింద న్నారు. కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత శ్రీ ముద్దాపురం మదన్ గౌడ్, నకోడా కెమికల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కార్యవర్గము వర్కింగ్ ప్రెసిడెంట్ లు సుభాష్, రాంబాబు, కార్యవర్గ సభ్యులందరూ వేతన ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు. (జనరల్ సెక్రెటరీ ఎండి పాషా, జాయింట్ సెక్రెటరీ సి సతీష్ కుమార్ ఆర్గనైజేషన్ సెక్రటరీ అనిల్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ బి శంకర్ రెడ్డి.) మేనేజ్మెంట్ వాళ్ళ పేరు, హెచ్ఆర్ చంద్రశేఖర్, జనరల్ మేనేజర్ ప్రమోద్, అడ్వైజర్ ఉమేష్ జతిన్ వేతన ఒప్పంద సమావేశంలో పాల్గొన్నారు పత్రికా ప్రకటనలో వివరించారు. కార్మికులకు ఒక్కొక్కరికి 10, 750 రూపాయలు ఓకే సార్ పెరగడంతో కంపెనీ కార్మికులందరూ ఆనందం వ్యక్తం చేశారని ఆయన తెలిపారు.



# అంబేద్కర్ భావితరాలకు ఆదర్శం

**మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి**
**చేవెళ్ల లో ఘనంగా వర్ధంతి వేడుకలు**

**చేవెళ్ల డిసెంబర్ 06(నినాదం):** అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు భవితరాలకు ఆదర్శం, దేశాన్ని సామాజికంగా,రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకెళ్లడానికి కృషి చేసిన గొప్ప దార్శనికుడు, రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని,బీజేపీ చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వార్ధంతిని పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి మాట్లా డుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదు , సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి నిరంతర పోరాటం చేసిన మహానేత అని అన్నారు. ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, స్వేఛాసిద్ధాంతాలు దేశాన్ని ముందుకు నడిపించే శాశ్వత మార్గదర్శకాలు అని పేర్కొన్నారు.అంబేద్కర్ విలువలను కాపాడుతూ, ఆయన ఆలోచించిన సమాజ నిర్మాణ దిశగా బీజేపీ కట్టుబడి పనిచేస్తుందని నేతలు చెప్పారు. సామా జికంగా వెనుకబడిన వర్గాల కోసం బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అమలు చేయడం కట్టుబడి ఉందని అన్నారు. అంబేద్కర్ జయంతి వార్ధంతులను కేవలం కార్యక్రమాలుగా కాకుండా, ఆయన సంకల్పించిన సమాజ సాధన కోసం ప్రతీరోజూ పాటించాల్సిన ఆత్మవిశ్వాసం, ధృఢ సంకల్పం గల ఆలోచనలుగా భావించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేత్కర్ సంఘం చేవెళ్ల అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ బీజేపీ నాయకులు జయశంకర్ గౌడ్, కృష్ణ గౌడ్, చీర శ్రీనివాస్ బందారు చంద్రశేఖర్ రెడ్డి పాగా వెంక టేష్, చాకలి శ్రీనివాస్, దామోదర్ చారి, మహేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, బాలరాజ్ లక్ష్మీనారాయణ జై సింహ రెడ్డి పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్

**అల్వాల్, డిసెంబర్ 6 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ బాలాజీ ఎంక్లేవ్ వెంకటేశ్వర కాలనీ లో పలు సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ ఎంక్లేవ్ వెంకటేశ్వర కాలనీ లో దాదాపు 35 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు. డివిజన్ లో పెండింగ్లో ఉన్న మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి కాలనీ లో ఉన్న పార్కు ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పి.సత్య నారాయణ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి, రాజిరెడ్డి ,భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి ,అను, మమత, రజిత కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి ,వెంకటేష్, దేవేందర్,లడ్డు, స్వామి మరియు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఎస్ సి సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం)**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని కోర్ట్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట జిల్లా కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం హాజరై జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ శ్రావణ్ నాయక్ మడుపు మోహన్ తో పాటు పలువురు నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించినారు.
అనంతరం నగర కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా



అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ , కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పార్లమెంట్ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు తో పాటు పలువురు నేతలు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు మన దేశాన్ని ఆదర్శంగా తీసుకునేలా మనం రూపొందించుకున్న రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించి స్వాతంత్రానికి పూర్వం స్వతంత్ర అనంతరం ఉన్న పరిస్థితుల్లో కుల మత వర్గ విభేదాల వైశమ్యాలకు అంతిమ గీతం పాడేలా అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ మనుషులంతా ఒక్కటే అని రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ చేసిన గొప్ప ఆలోచన విధానాలను సూర్యచంద్రులు ఉన్నంతవరకు గుర్తుంచుకోవాలని, నేడు ఈ దేశంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తున్న ఆలోచనలను ప్రతి పౌరుడు గమనించాలని, అంబేద్కర్ చూపిన మార్గాలను అన్వేషిస్తూ వారి ఆశయాల సాధన కోసం ముందు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీని, ప్రజా పాలన ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరుతున్నాం అని అన్నారు.
ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, మడుపు మోహన్, శ్రావణ్ నాయక్, కర్ర రాజశేఖర్, కలువల రాంచందర్ ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,నిహాల్,బోనాల శ్రీనివాస్,షబానా, హనీఫ్, సలీముద్దీన్,దన్ను సింగ్, హసీనా, మహమ్మద్ చాంద్, మునిగంటి అనిల్ దండి, రవీందర్,మంద మహేష్,మాదాసు శ్రీనివాస్, మూల జైపాల్,కుంభాల రాజకుమార్, విక్టర్,బషీరుద్దీన్, పర్వత మల్లేశం, బత్తుల రాజకుమార్, కటకం కృష్ణ, తీట్ల ఈశ్వరి, శిల్ప,జ్యోతి రెడ్డి, సర్రిల్లి రతన్ రాజు,సుంకరి గణపతి, శ్రీరాముల రమేష్, జాఫర్, హైమద్, సర్వర్,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం)**

బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించిన ప్రజా సంఘాల, నేతలు కళా నాయకులు. ఈ సందర్భంగా మానవహక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిరి రమేష్ ద్రావిడ కళామండలి నాయకులు రామంచ భరత్ లు మాట్లాడుతూ, పీడిత ప్రజల కోసం రాజ్యాంగాన్ని రచించి భారత రాజ్యాంగ నిర్మాతగా మారారని ఈరోజు మనం దేశంలో ప్రశాంతంగా జీవిస్తున్నామంటే రాజ్యాంగం కల్పించిన హక్కులే అని వారు తెలిపారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు హక్కు అనే ఆయుధాన్ని కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే రాజ్యాంగ ధర్మమని అలాంటి అపర మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకొని ఘన నివాళులు అర్పించడం జరిగిందని వారు తెలిపారు. బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి ఆలోచన విధానాన్ని ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, కేడీసీసీ బ్యాంకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్ గారు, ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి అధ్యక్షులు రామంచ భరత్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ఆవాల హరిబాబు, విద్యార్థి నాయకులు అఖిల్ గౌడ్ ప్రముఖ గాయకులు పుల్ల వెంకన్న, సామాజిక కార్యకర్త ఏపూసి ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో

# సాయి ఈశ్వర్ చారికి ఘన నివాళులు

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావేమో అని మనోవేదనకు గురై ఆత్మహుతి చేసుకొని అమరుడైన సాయి ఈశ్వర చారికి బీసీ జేఏసీ నాయకులు ఘన నివాళులు అర్పించారు.శ్రీధర్ రాజ్ మాట్లాడుతూ, ఇది ముమ్మాటికి ప్రభుత్వం హత్యే అని ఆ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, అలాగే సాయి ఈశ్వర్ చారి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగుల కనుకయ్య గౌడ్ మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి బీసీలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం పట్ల బీసీ సంఘాలు,కుల సంఘాలు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నాయి.ఆది మల్లేశం పటేల్ మాట్లాడుతూ,ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు పోతామని దేశంలో తెలంగాణ రోల్ మాడల్ అని వారు ఇచ్చిన మాట కట్టుబడకుండానే ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. తక్షణమే ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకొని 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ,ఆరోజు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం వల్ల బిసి సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేదన్నారు. నర్సింగోజు శ్రీనివాస చారి మాట్లాడుతూ, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బీసీలకి 42శాతం రిజర్వేషన్లు అమలయ్యే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచే విధంగా బీసీ బిల్లును పార్లమెంట్లో ప్రస్తావన చేసి రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చి బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే విధంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని తమ పార్టీ విశ్వసనీయతను,చిత్తశుద్ధిని చాటుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో బీసీ సంఘాలు,కుల సంఘాలు ముక్తకంఠంతో రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి అయినా సిద్ధంగా ఉంటారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొల్లం లింగమూర్తి, కేసిపెద్ది శ్రీధర్ రాజు, ఆది మల్లేశం పటేల్,నాగుల కనకయ్య గౌడ్, నర్సింగోజు శ్రీనివాస్ చారి ,నారోజు రాకేష్ చారి, దొగ్గలి శ్రీధర్,నల్లగొని శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్,ఉమామహేశ్వర్,దేవరకొండ సంతోషిని,బిసి సంఘాలు,కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన గుంజపడుగు హరిప్రసాద్

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోర్ట్ చౌరస్తాలోని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివళుల ర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు . ఈరోజుకు రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తు న్నామంటే అది అంబేద్కర్ కల్పించింది అన్నారు. అణగారిన కులాలు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే కారణం అంబేద్కర్ అన్నారు, అంబేద్కర్ ఆశయాలను, ఆలోచన విధానాలు కొనసాగిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు చంటి శ్రీనివాస్, జంగ అపర్ణ సాగర్, కుతాడి శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మణ్, శ్రీరాముల రమేష్, హుస్నాబాద్ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.




## 14న అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ పరీక్ష

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం)**

శ్రీనివాస రామానుజన్ భారతదేశంలోని శాస్త్రవేత్తల్లో అత్యుత్తమవారని, వారు చేసిన కృషి ఎంతో మందికి మార్గదర్శకమని ఆదర్శనీయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి అమాట్–2025 గోడ ప్రతి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రామానుజన్ స్మృతిలో ఈనెల 14వ తేదీన తెలంగాణలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో 3 నుండి 10 తరగతి సీబీఎస్ఈ – స్టేట్ – ఐసిఎస్ఇ విద్యార్థులకు చాలా గొప్పగా స్ఫూర్తిదాయకంగా అమాట్ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 14వ తేదీన ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహిస్తామని. ఈ పరీక్ష 100 మార్కులకని ప్రతి సరియైన జవాబుకు 4 మార్కులని, తప్పు జవాబుకు –1 మార్కు ఉంటుందని చెప్పారు. ప్రతి తరగతిలో మొదటి 20 స్థానాలలో ఉన్న విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 5000, 3000, 2000 నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు.విజేతలందరికీ ఈనెల 22వ తేదీన చాలా గొప్పగా నిర్వహింపబడే రామానుజన్ జయంతోత్సవాలలో, జాతీయ గణిత దినోత్సవాల్లో అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ చక్కటి అవకాశాన్ని ప్రతిభ గల వారందరూ సద్వినియోగం చేసుకుని విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఆసక్తి గలవారు ఈనెల 12లోగా పేరు నమోదు చేసుకోవచ్చని తెలుపుతూ మరిన్ని వివరాలకు 92469 34441,92469 34456 మరియు 9398230614 నందు సంప్రదించగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 14 కిలోమీటర్లు 40 నిమిషాల సమయం

**నరకం అనుభవిస్తున్న ప్రయాణికులు..**
**జమ్మికుంట హుజురాబాద్ ఆర్టీసీ బస్సు పరిస్థితి**

**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం)**

జమ్మికుంట హుజరాబాద్ మధ్య ప్రయాణ దూరం 14 కిలోమీటర్లు ఆర్టిసి బస్సు లో ప్రయాణం చేయాలంటే కనీసం 45 నిమిషాలు సమయం పడుతుంది. వన్ మెన్ సర్వీస్ తో ఆర్టీసీ నడుపుతున్న ఈ బస్సులో ప్రయాణికుల టికెట్ల కోసం డ్రైవరు ఊరు బయట ఆపి టికెట్లు తీసుకోవడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు అధిక లోడుతో బస్సు లొ ప్రయాణం చేయడం ఇబ్బందికరంగా ఉన్న సమయంలో కండక్టర్ లేకపోవడంతో సమయం వృధా అవుతుందని చిన్నపిల్లలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రయాణికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 14 కిలోమీటర్ల దూరానికి 40 నిమిషాల సమయం తీసుకోవడం ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జమ్మికుంట హుజూరాబాద్ రూటులో వన్ మెన్ సర్వీస్ కాకుండా డ్రైవర్ కండక్టర్ ఉన్న బస్సులను నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్ప



టికైనా అధికారుల స్పందించి ఈ సమస్య నుంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయలేక చాలామంది ప్రయాణికులు ఆటోలను సంప్రదిస్తున్నారు. ఆర్టీసీ ఉన్నత అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వన్ మెన్ సర్వీస్ కాకుండా డ్రైవర్ కండక్టర్ ఉన్న బస్సులను నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి, స్ఫూర్తి ప్రదాత

# బి.ఆర్.అంబేద్కర్

**యువనేత బత్తిని నరేష్**

**ధర్మపురి ప్రతినిధి ,6 డిసెంబర్ (నినాదం)**

దళితజన భాందవుడు,భారత రాజ్యాంగ నిర్మాత , తత్వవేత్త , భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకే కాకుండా అన్నివర్గాల ప్రజలకు రాజ్యాంగం ద్వారా దశ,దిశ చూపిన మహానుభావుడని కాంగ్రెస్ పార్టీ యువ నేత బత్తిని నరేష్ అన్నారు. శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ధర్మపురి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని, బడుగు బలహీన వర్గాలతోబాటు బీసీ, మైనార్టీలకు,ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆర్థిక అసమానతలను తొలగించేందుకు ఎస్సీ,ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేందుకు పాటుపడ్డారన్నారు. స్వేచ్ఛ సమానత్వం కోసం తుదిశ్వాస వరకు పనిచేశారని గుర్తు చేశారు.డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అంటరానితనం,




కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసి,కోట్లమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడని అన్నారు..ఈ కార్యక్రమంలో పారేపల్లి రాజమల్లయ్య, బొల్లారపు పోచయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చందోలి శ్రీనివాస్, ఓరుగంటి వంశీ, ముప్పట్ల నిరంజన్, దుమల పూర్ణచందర్, బడుగు అజయ్, బత్తిని వినయ్, భరత్, సుజిత్, పులి రఘు, లక్ష్మణ్ శివాజీ, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ పోలీస్‌ల విస్తృత వాహనాల తనిఖీ

**నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమాన**

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం)**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు, శనివారం రోజున కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు నగరంలో విస్తృత వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ తనిఖీలలో, ముఖ్యంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో, సరైన నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మొత్తం 73 వాహనాలను గుర్తించి, వాటి యజమానులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. జరిమానాలు విధించిన అనంతరం, ఆయా వాహనాలకు తక్షణమే సరైన నెంబర్ ప్లేట్లను బిగింపజేసి పంపినట్లు కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టరు కరీంఉల్లాఖాన్ తెలిపారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కరీంఉల్లాఖాన్ మాట్లాడుతూ, పౌరులు రోడ్డు భద్రతా నియమాలను, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సరైన నెంబర్ ప్లేట్లు కలిగి ఉండటం చట్ట ప్రకారం అత్యవసరమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.




## వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో అల్పాహార వితరణ

**కరీంనగర్, డిసెంబర్6(నినాదం)**

లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి ఆధ్వర్యంలో సందర్భము శ్రీమతి బొక్కల మనీషా బొక్కల సాయికిరణ్ పటేల్ పెళ్లి రోజు సందర్భంగా బొమ్మకల్ సెంటర్ లైటింగ్ ఇటుక బట్టీల వద్ద బాల బాలికలకు వలస కూలీలకు పండ్లు బ్రెడ్ వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు అల్పార వితరణ కార్యక్రమం ప్రభుత్వ వయో వృద్ధుల దివాంగుల వసతిగృహం కారణగడ్డ కరీంనగర్ పండ్లు బ్రెడ్ వితరణ చేయడము జరిగినది కార్యక్రమంలో లయన్స్ చింతల లావణ్య – కిషన్ పటేల్, బోక్కల రేణుక – జయరాం పటేల్, బోక్కాల హనుమక్క పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి

## నివాళులు అర్పించిన కేంద్ర మంత్రి సంజయ్

**కరీంనగర్, డిసెంబర్ 6(నినాదం)**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చైతన్యపురి కాలనీ లోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కార్యాలయం లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు,బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి,బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్**

**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం)**

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డా. బీ ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా, శనివారం జమ్మికుంట అంబేద్కర్ చౌక్ లో మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ సీనియర్ వకీల్ మోలుగూరి సదయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం కు పువ్వులమాల లు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎరం సతీష్ రెడ్డి, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరుకల వీరేష లింగం, కాంగ్రెస్ డీసీసీ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, అంబేద్కర్ సంఘ నాయకులు పాత సత్యం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సూర్య,యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, నాయకులు ప్రభుదాస్, చెంద్రగిరి శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, గుల్లి జెపాన్, చందపాషా,నరిగే సుమన్, పాతకాల ప్రవీణ్, అశోక్, దొడ్డె నవీన్,ఉడుగుల మల్లయ్య,ఏభూషి రాజయ్య వివిధ పార్టీల



నాయకులు వివిధ సంఘాలు నాయకులు మరియు మునిసిపల్ సిబ్బంది పాలుగోన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ప్రతి సిటిజన్ కి మతాలకు, వర్ణాలకు ఆదితంగా అందరికీ సమానంగాహక్కుల కలిపించడం జరిగిందని ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు కొనియాడారు. మోలుగూరి సదయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అందరికీ సమానంగా హక్కు కల్పించడంతో ప్రతి ఒక్కరికి లింగ భేదం లేకుండా ఓటు హక్కు అనే ఆయుధాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ బోధించు... సమీకరించి.... పోరాడు..... అనే సూక్తి ద్వారా ప్రజలను చైతన్య చేయడం జరిగిందని అన్నారు.

## మిర్యాలగూడ డివిజన్ గ్రామపాలన అధికారుల సంఘం నూతన కార్యవర్గం

**మిర్యాలగూడ డిసెంబర్ 6 (నినాదం):** మీడియా డివిజన్లో పనిచేస్తున్న గ్రామ పాలన అధికారులు శనివారం సమావేశమై పలు సమస్యలపై చర్చించారు. అనంతరం అందరి ఏకాభిప్రాయంతో డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు బూరుగు రూప్ రావు మిర్యాలగూడ. కార్యదర్శి కోడిరెక్క సంపత్ కుమార్ అనుముల మండలానికి చెందిన ఉపాధ్యక్షులు బట్టు నాగయ్య, తిరుమలగిరి సాగర్ చెందినకన్వీనర్ పడిగిపాటి నవీన్ కుమార్, పెద్దవూరకు చెందిన కోశాధికారి షేక్ రఫీ, తుపాతు కార్యవర్గ సభ్యులుగా గాలి శ్యామ్ (దామరచర్ల) మట్టపల్లి గురువయ్య (త్రిపురారం) నిడిగొండ నరేష్ (నిడమానూరు) కొర్రబాలాజీ(అడవిదేవులపల్లి) దిర్షనపు రాంబాబు (వేములపల్లి) కమిటీని జిల్లా బాధ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 7న డివిజన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించనున్నట్లు జిల్లా బాధ్యులు పేర్కొన్నారు.

## నేత్ర శస్త్ర చికిత్సకు రూ.వేయి వసూలు.!

### అందులో డాక్టర్‌కు రూ.500లు ?

**డోర్నకల్/మరిపెడ, డిసెంబర్ 06(నినాదం):** వైద్య ఆరోగ్య శాఖ ద్వారా కంటి శుక్లాలు జబ్బు కలిగిన వారికి ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ఉచిత కంటి పరీక్షలు,శస్త్ర చికిత్సలు నిర్వహిస్తుంది.అనారోగ్యానికి గురై వృద్ధాప్యంలో ఉన్న రోగుల అమాయకత్వం ఆసరా చేసుకుని గ్రామాల్లోని ఆశ కార్యకర్తలు రూ. వెయ్యి వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం.మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో ఇటీవల ఎనిమిది మందికి శస్త్ర చికిత్స జరుగగా వారి వద్ద నుండి స్థానిక ఆశ కార్యకర్త రూ. వెయ్యి చొప్పున వసూలు చేస్తూ...ఇందులో 500డాక్టర్ కు ఇవ్వాలని బాధితుల వద్ద నుండి తీసుకున్నట్లు తెలిసింది. వైద్య ఆరోగ్య శాఖ లో అవినీతి కి పాల్పడి పేదలను జలగలుగా పీల్చే వారి పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన నాయకులు



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 06(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఆనేపురం గ్రామపంచాయతీలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో అనేపురం మాజీ సర్పంచ్ దామెర్ల వీరన్న,లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్,కవులూరి శిరీష, మల్లి కంటి వసుమతి,కవులూరి హరీష్,కవులూరి శిరీష్,దామెర్ల పూజ,యూత్ నాయకులు మంద మహేష్,తండా నాయకులు గూగులోత్ లింగా నాయక్,తండా యువ నాయకులు రామా రావు,గ్రామ పెద్దలు దామెర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**మహదేవపూర్ డిసెంబర్ 6, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినికేతన్ హై స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ మేళాలో మహదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. పదవ తరగతి విద్యార్థి కోక్కు దత్త సాయి తయారుచేసిన మల్టీపర్పస్ డ్రం సీడర్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం విశేషం. అంతేకాకుండా మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ క్లీనర్ తయారుచేసిన అక్షిత సాయికి రెండవ బహుమతి, ఆంటీ స్లీప్ అలారం తయారు చేసిన చరణ్కు మూడవ బహుమతి, ట్రైన్ నుండి కరెంటు ఉత్పత్తి చేసే ప్రాజెక్టు తయారు చేసిన ఎస్కె ఆజానుకు మూడవ బహుమతి లభించడం పట్ల ప్రాజెక్టు ఫిజికల్ సైన్స్ టీచర్, గైడ్ టీచరుగా వ్యవహరించిన మడక మధు ఆనందం వ్యక్తం చేశారు. రైతాంగానికి ఉపయోగపడే విధంగా తమ మేదస్సుతో తయారుచేసిన పరికరం రైతులకు అధిక దిగుబడి వస్తుందని విద్యార్థి దత్త సాయి మీద నిదర్శనమని అన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక కావటం ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ప్రదర్శించిన తీరు పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధారాణి, సరిత, ఓలి పాషా, సరితా దేవి, వీరేశం, సమ్మయ్య, ప్రసూన, రజిత, వసుదప్రియ, లీలారాణి, శ్రీనివాస్, సాహెద బేగం, పూర్ణిమ, దీపిక, అజ్మత్ పాషా, ఆంజనేయులు, తో పాటు విద్యార్థులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# నిష్పాక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూడాలి

### జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, డిసెంబర్ 6 (నినాదం):** పారదర్శక, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం గణపురం మండలంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులు, స్టేజి 2 అధికారులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహణలో ఏమైనా సందేహాలుంటే సిబ్బంది శిక్షణా తరగతుల్లో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. 10 న పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు అదేరోజు చేరుకుని 11న పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్ధతిలో జరుగుతుందని, బయటికి కనిపించకుండా కంపార్ట్ మెంట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 11న ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాల్సి ఉంటుందని ముందుగానే అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ ప్రారంబానికి ముందు ముగిసిన తదుపరి ఏజెంట్లు సంతకాలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ వంటి గంట వరకు ముగుస్తుందని అప్పటికే ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగానికి వేచి ఉన్నట్టుయితే క్యూ లైన్ వెనుక నుండి ముందు వరకు సీరియల్ నంబర్ల స్లిప్పులు జారీ చేయాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తదుపరి 2 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభం కావాలని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డా కుమారస్వామి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, మాస్టర్ ట్రైనర్లు ఎస్ శ్రీధర్, బి.రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ డిసెంబర్ 6 (నినాదం):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించి, భారత రాజ్యాంగానికి ప్రాణంపోసిన అపరమేధావి, భారతరత్న డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమములో అన్నభిమోజు నాగార్జున చారి, ఎండి.మగ్దూం పాషా,ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి.మాజీద్, ఎండి.షోయబ్, మన్నెం శ్రీనివాస రెడ్డి, పందిరి వేణు, తిరుమలగిరి వజ్రం, యర్రమళ్ళ దినేష్,దైద వెంకటేష్, తిరందాస్ విష్ణు,గంగుల బిక్షం,ఎలుగుబెల్లి నాగరాజు,పెరుమాళ్ళ ధనమ్మ,చిత్రం ఉమా,సుదీర్.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువ సంఘం ఎస్సి వెల్ఫేర్ ఉద్యోగులు సభ్యులు. పేరుమళ్ల. కుమారి, మర్రి జోజి, కోడిరెక్క శౌరి, దైద కిరణ్ కుమార్ పోలేపాక. సురేందర్, దైద. సంజయ్ కుమార్, నందిపాటి. నరేష్, అవి రెండ్ల సందీప్ కుమార్, దైద. శరత్ కుమార్, దైద శ్రీకాంత్, దైద. సాయినాథ్, దైద పవన్, దైద గోపి, దైద. గణేష్, కొత్తపల్లి సైదులు కొత్తపల్లి భాస్కర్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, కే శంకరయ్య, ఎస్.కె గౌస్, దైద సంపత్, కేసరపు శంకర్, మాజీ కౌన్సిలర్ దైద వెంకయ్య, విహెచ్పిఎస్ నాయకులు, అహ్మద్ ఖాన్ చైతన్య రెడ్డి, వజ్జగిరి. విజయ్, కత్తుల అవినాష్, ఉబ్బపల్లి రాజు కందిగంటి విష్ణు, కత్తుల మని, గణేష్, దైద రాందాస్, కేసరపు శ్రీను, ఉబ్బపల్లి నాగేష్ ఉబపల్లి ఎల్లయ్య, బొంగరాల వెంకటయ్య. బిజెపి నాయకులు ఎడ్ల రమేష్, గూడూరు శ్రీనివాస్, దైద రవిబాబు, కర్ణాకర్, దైద రవి ఎమ్మార్పీఎస్, డీఎస్పీ నాయకులు. తరి ఎల్లయ్య రాజశేఖర్, రెమిడాల వెంకటేష్, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి

### ఎమ్మెల్యేలు బిఎల్ఆర్, జైవీర్ రెడ్డి



**మిర్యాలగూడ డిసెంబర్ 6 (నినాదం):** భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాగార్జున సాగర్ నియోజకవర్గంలో శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడాక్టర్ అంబేద్కర్ భారత దేశానికి అందించిన సేవలను, ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను గుర్తు చేసుకుంటూ, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం అందరూ కృషి చేయాలని అన్నారు.ముఖ్యంగా యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు. క్యాంప్ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో స్కైలాబ్ నాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాస్, పలు కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపకర్తకు ఘన నివాళి



**మహాముత్తారం, డిసెంబర్ 06(నినాదం):** మహాముత్తారం మండల కేంద్రంలో డా. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆధునిక భారతదేశ చరిత్రలో అంబేద్కర్‌కు అత్యంత ప్రాముఖ్యం ఉందన్నారు. దేశ జనాభాలో పది శాతం ఉన్న అగ్రవర్ణాలు, తొంభైశాతం ఉన్న అణగారిన వర్గాల ప్రజల మెదళ్లకు బానిస సంకెళ్లు వేసి తరతరాలుగా వారితో వెట్టిచాకిరీ చేయించుకున్నారని, స్వాతంత్ర్యానంతరం ఇలాంటి పరిస్థితులను రూపుమాపి, దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను సరిసమానం చేసేందుకు కృషి చేసిన వ్యక్తి డా. బీఆర్ అంబేద్కర్ అని వివరించారు, దళిత కుటుంబంలో జన్మించి, ఎన్నో కష్టాలు పడి, పోరాటాలు, త్యాగాలు చేసి భారత రాజ్యాంగం అనే గ్రంథాన్ని రచించిన ఒక విశిష్ట సంఘ సంస్కర్త'గా మాత్రమే నేటి పాలకులు అంబేద్కర్‌ను పరిమితం చేశారని, కానీ, అణగారిన వర్గాలకు ఏ లక్ష్యాలను సాధించుకోవాలని చెప్పాడో వాటిని నేటి పాఠ్యాంశాల్లో చేర్చకపోవడం దేశ అగ్రవర్ణ పాలకుల స్వార్థబుద్ధికి నిదర్శనమన్నారు. భారత ప్రజలందరి మధ్య 'స్వేచ్ఛ, సమానత్వం, సోద రభావం, ప్రజాస్వామ్య, గణతంత్ర' భావాలు విరజిల్లాలని కలలుగని, ఆయా అంశాలను రాజ్యాం గంలో పొందుపరిచాడని. ఒక పక్క బ్రిటిష్ పాలకులపై రాజీపడని స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూనే, మరోపక్క నాటి అగ్రవర్ణ నాయకులతోనూ అంతే స్థాయిలో తీవ్ర పోరాటం చేశాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పీక కిరణ్. జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గ ఇంచార్జి కందుగుల రాజన్న. అల్ ఇండియా అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు రామగిరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి లింగమళ్ళ శంకర్ బోట్ల నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి




**మహాదేవపూర్ డిసెంబర్ 6, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ లింగాల రామయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు షైబుద్దిన్, దళిత సంఘాల నాయకులు నల్ల భూగ సమ్మయ్య, సారయ్య, పోచయ్య, నరసింహస్వామి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి అంబేద్కర్



**నల్గొండ ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబెద్కర్ వర్ధంతి కార్యక్రమం నల్గొండ పట్టణ మాజీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు అంబెద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ రచనలో కెలకపాత్ర వహించి అట్టడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ లు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కింది అన్నారు. అంబేద్కర్ గురువు అయిన మహాత్మ జ్యోతిబాపూలే యొక్క ఆశయాలను ఆయన కొంత మేరకు మానవళికి అందించి వీరిద్దరి స్ఫూర్తితో 1983 కీ. శే. నందమూరి తారక రామారావు గారు బడుగు బలహీన వర్గాల కోసం ఒక పార్టీ రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి దాని పేరు తెలుగుదేశం పార్టీగా పేరు నామకరం చేసి ఈరోజు వరకు పార్టీలో అనేకమంది బడుగు బలహీన వర్గాలు అత్యున్నత స్థానాలకు ఎదిగినారంటే అది తెలుగుదేశం పార్టీ అనే మేము భావిస్తా ఉన్నాం. అదేవిధంగా ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీని ముందుండి నడిపిస్తున్న గౌరవ నారా చంద్రబాబునాయుడు ఇప్పటివరకు బడుగు బలహీన వర్గాలనే ఎంతోమందిని ఉన్నత స్థానాల్లో ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణం. ఆనాటి అంబేద్కర్ అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే వారు వారి ఆశయాలని ముందుంచి తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్తా ఉన్నారు భారత దేశంలో తెలుగు ప్రజలకు ఏదైనా న్యాయం జరిగిన రాజకీయ పార్టీ ఉందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ అనే మేం భావిస్తా ఉన్నాం. ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ యొక్క వర్ధంతిని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, తేలు రవి యాదవ్, M.K.I..సిద్ధిక్, అందం తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ కేంద్రం ఏర్పాటు




**నల్లబెల్లి, డిసెంబర్ 6(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ రంగాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జె. శుభనివాస్ తెలిపారు, ఈ కేంద్రం ద్వారా ఉద్యోగులు తమ ఓట్లను సౌకర్యవంతంగా, సమయానికి వేసుకోవచ్చు. దాదాపు అన్ని ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఇప్పుడు తమ ఓటు హక్కును భర్తీ చేసుకోవడానికి కేంద్రానికి వచ్చి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయవచ్చు.అధికారి వివరించిన ప్రకారం, కేంద్రం ఏర్పాటులో ప్రత్యేకంగా ఓటర్ల సౌకర్యం, వేగవంతమైన కౌంటింగ్, నియంత్రణ నియమావళి ప్రకారం ఉద్యోగుల డేటా రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ పద్ధతి ద్వారా ఉద్యోగులు వేర్వేరు ప్రాంతాల నుండి వచ్చి తమ ఓటును సులభంగా నమోదు చేసుకోవచ్చు.పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ కేంద్రం ప్రారంభం సోమవారం నుండి ప్రారంభమయ్యిందని, అవసరమైతే కౌంటర్ ద్వారా ఓటు వేయవచ్చని అధికారులు తెలిపారు. ఉద్యోగులు, అధికారులు కూడా కేంద్ర ఏర్పాటును సౌకర్యవంతంగా,సమర్థవంతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ విధంగా, నల్లబెల్లి మండలంలోని ఉద్యోగులకు ఓటు హక్కు వినియోగంలో సౌకర్యాన్ని కల్పిస్తూ, ఎన్నికల నిర్వహణకు మన్నింపు చెల్లించనట్లు ఈ కేంద్రం ముఖ్యంగా పనిచేస్తుంది.

## ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తా : సర్పంచ్ అభ్యర్థి బానోత్ దివ్య- రాజ్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** సర్పంచ్ ఎన్నికల్లో తనను ఆదరించి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని విదాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం అన్‌సాన్‌పల్లి గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బానోత్ దివ్య రాజ్‌కుమార్ అన్నారు. నామినేషన్ వేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఈసారి సర్పంచ్ రిజర్వేష న్‌లో అవకాశం రావడంతోనే తాను పోటీలోఉన్నానని అన్నారు. గ్రామాభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా గ్రామాన్ని ఆదర్శగ్రామంలా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై తనకు అవగాహన ఉందని, ఆ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తానని ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం మీ దరికి చేర్చేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. ముఖ్యంగా తాగునీరు, మురికి కాల్వలు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి నిరంతరం మీ సేవకురాలిగా పని చేస్తానని ఆమె ప్రజలను అభ్యర్థించారు.

# తండాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుంది

### మూలమర్రి తండా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ధరావతు హుస్సేన్ నాయక్

### మాజీ జడ్పీటీసీ శారద రవీందర్ నాయక్



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 06(నినాదం):** తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందని మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్ అన్నారు.మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమర్రి తండ గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దారావతు హుస్సేన్‌నాయక్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో భారీగా ర్యాలీగా బయలుదేరి నామినేషన్ దాఖలు చేశారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి రెడ్యానాయక్ నియోజకవర్గాన్ని ఎల్లప్పుడూ కంటికి రెప్పలా కాపాడుతూ, అధికారంలో ఉన్న లేకున్నా 24 గంటలు ప్రజలకు అందుబాటులో డోర్నకల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ తీర్చుతున్న ఏకైక నాయకుడు రెడ్యానాయక్ అని అన్నారు. నియోజకవర్గాన్ని రోడ్ల మయంగా మార్చిన ఘనత కూడా మాజీ మంత్రి రెడ్యానాయక్ కే దక్కుతుందన్నారు. ప్రజల్ని దేవులుగా కొల్చే నాయకుడు డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు దొరకడం అదృష్టంగా భావించాలన్నారు.హైదరాబాదులో అసెంబ్లీ సమావేశాలు ఉంటే తప్ప, ఎల్లప్పుడూ స్వగృహం ఉగ్గంపల్లి లో ఉంటూ ప్రజల కష్ట సుఖాలను తెలుసుకునే నాయకుడు మన నాయకుడు రెడ్యానాయక్ అన్నారు.తండాలను గ్రామపంచాయతీలుగా చేసి తండాలలో అభివృద్ధి జరిగిందంటే కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు.స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుని గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. గతంలో తండా ప్రజల ఓట్లను సీట్లగా మార్చుకున్నారే తప్ప ఏ నాయకుడు పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే తండాల రూపు రేఖలు మార్చారన్నారు. మూలమర్రి తండ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ హుస్సేన్ నాయక్ 24 గంటలు తండాల్లోనే ఉంటూ, తండలో ఇంకా ఎలాంటి అభివృద్ధి జరగాలో,తెలిసిన నాయకుడు కావున భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,తండా ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అన్నారం, తాళ్ళపూసపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్, వార్డుసభ్యులు



**మహబూబాబాద్, డిసెంబర్ 6(నినాదం):** నియోజక వర్గంలోనీ కేసముద్రం మండలం అన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్, తాళ్ళపూసపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు బలపరిచిన వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిసంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు అన్నారం, తాళ్ళపూసపల్లి గ్రామలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా " భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ల సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, %=ూా% కమిషన్ మెంబర్ రావుల మురళి ,పీసీసీ మెంబర్ దాసురు నాయక్, అన్నారం గ్రామానికి చెందినా సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కదిరే సురేందర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పృథ్వీ రాజ్ గ్రామస్థులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్ సందర్శించిన గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు

**మహబూబాబాద్, డిసెంబర్ 6(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025, సందరరేగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) నీ శనివారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఈ సందరరేగా సాధారణ పరిశీలకులు మధుకర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు ప్రసారమయ్యే, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలలో ఎన్నికలకు సంబంధించి వస్తున్న వార్త కథనాలను శ్రద్ధగా పరిశీలించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం గమనిస్తూ ఉండాలని డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్‌కు తెలియజేశారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది కాల్వ రాము, కృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా వర్తింప చేయాలి**

**జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం**

**రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు**

**తెలంగాణ ఎస్సీ.ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 06 (నినాదం): కేంద్రంలో అధికారంలో ఉన్న బి.జె.పి. ప్రభుత్వం దాని అనుబంధంగా పనిచేస్తున్న ఆర్.ఎస్.ఎస్.సంస్థల విధానాల వల్ల డా.బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ప్రమాదం నెలకొంద ని,దాని ఫలితంగా దేశంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు, దళితులు గిరిజనులపై దాడులు జరుగుతున్నాయ ని,అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ దళిత గిరిజన జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి,దళిత గిరిజన,బడుగు బలహీనవర్గాల ఆరాధ్యుడు డా. బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారుఈ సందరరేగా తెలంగాణ ఎస్సీ.ఎస్టీ.వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బి.జె.పి ప్రభుత్వం దానికి గైడెన్స్ చేస్తున్న ఆర్.ఎస్.ఎస్ సంస్థలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రమాదాన్ని తలపెడుతున్నాయని తెలిపారు. ఫలితం గా దేశంలో దళితులు గిరిజనులు మైనార్టీలు బలుగు బలహీన వర్గాల ప్రజలపై ఆయా రాష్ట్రాలలో దాడులు అవమానాలు అనిచివేతలు జరుగుతు న్నాయని తెలిపారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా ఎస్సీ,ఎస్టీ,బి.సీల హక్కులు రిజర్వేషన్లను హరించి వేస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టులు మిగతా బడుగు బలహీన వర్గాల మైనార్టీల ప్రజలను అంబేద్కర్ సూర్తితో తమ వార్త కథనాల ద్వారా చైతన్యవంతం చేయాలని చెప్పారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్,అసెంబ్లీ ఎన్నికల ముందు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 2 సం,రాలు పూర్తి చేస్తుందని తెలిపారు. రెండు సం,రాలు పూర్తి చేసుకుని విజయోత్సవ సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు . ముఖ్యంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు,జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు రక్షణ చట్టం, ప్రమాదానికి గురవుతున్న అనారోగ్య బారిన పడుతున్న జర్నలిస్టుల కు ప్రమాద బీమా, జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో రాయితీ,జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి కైనా జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో దళిత గిరిజన జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ.ఎస్టీ.వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర నాయకులు ఆరెల్లి మల్లేష్, మొలుమూరి కమల్,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**-సందర్శించిన 320 జి జిల్లా గవర్నర్**



**సుల్తానాబాద్, డిసెంబర్ 06 (నినాదం):** సుల్తానాబాద్ లైయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తి రుమలరావుసేవలను జిల్లా320జి గవర్నర్ లయ న్ సింహరాజు కోదండరాములు ప్రత్యేకంగా అభి నందించారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ పాఠశాల ఆవరణలో ఏ ర్పాటుచేసిన ప్రత్యేక బోర్డు సభ్యుల సమావేశానికి అధికార పర్యటనలో భాగంగా జిల్లా 320 జి గవ ర్నర్లయన్ సింహరాజు కోదండరాములు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందరరేగా క్లబ్ యొ క్క స్థితిగతులను,రికార్డు లను, చేస్తున్న సామాజి క సేవా కార్యక్రమాల వివరాలను పరిశీలించిన అ నంతరం క్లబ్ అధ్యక్షుడు జూపల్లితిరుమల్ రావు ను అభినందించారు.అనంతరం బోర్డ్ సభ్యులు గవర్నర్ కు జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనం గా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా 320 జి కార్యదర్శి వాసుదేవరెడ్డి, కోశాధికారి గాలి పెల్లి వెం కట్, జి ఎల్ టి కో-ఆర్డినేటర్ ఇనుగుర్తి ర మేష్, జి ఈ టి కోఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, రీజి యన్ చైర్మన్ రేకులపల్లి శశాంక,జోన్ చైర్మన్ మా టేటి సంజీవ్ కుమార్, చీఫ్ కోఆర్డినేటర్ వలస నీ లయ్య, కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, సభ్యులు పూసాల సాంబమూర్తి, తమ్మన వేని సతీష్,వేణుగోపాల్, రాజు,సదానందం ,వెంక టేశం,ప్రభాకర్,వెంకన్న తదితరులుపాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



**గోదావరిఖని, డిసెంబర్ 6 (నినాదం):** భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందరరేగా ఆయనకు ఘన నివాళులర్పించారు. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, సతీమణి మనాలి ఠాకూర్ శనివారం అంతర్గాం మండల కేంద్రంలోని టి.టి.ఎస్. అంతర్గాం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.అంబేద్కర్ ప్రతిమ వద్ద పుష్పాంజలి సమర్పించిన మనాలి ఠాకూర్ అంతర్గాం ప్రజలతో మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ దూరదృష్టి అపారమని, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం ఈ తరానికి మార్గదర్శకమని అన్నారు. మహిళల విద్యాభివృద్ధి, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, యువతలో అవగాహన పెంపు వంటి అంశాలను అంబేద్కర్ చూపించిన మార్గాన్ని అనుసరించి ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైన ఉందని పేర్కొన్నారు.

## బ్లాక్ డే నేపథ్యంలో గోదావరిఖనిలో అలర్ట్

**బాంబు స్క్వాడ్, జాగిల్లతో విస్తృత తనిఖీలు**

**ప్రజా భద్రతకే ప్రాధాన్యం : ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి**



**గోదావరిఖని, డిసెంబర్ 6 (నినాదం):** బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే) నేపథ్యంలో ముందస్తుగా గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు శనివారం అప్రమత్తమయ్యారు. ఇన్స్పెక్టర్ ఇంద్ర సేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని లోని రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి బస్టాండ్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, లక్ష్మీనగర్ వ్యాపార సముదాయాలు, రమేష్‌నగర్, అడ్డగుంటపల్లి ప్రాంతాల్లో అడుగడుగునా సోదాలు నిర్వహించారు.ప్రజలు అధికంగా వచ్చే బస్టాండ్ పరిసరాల్లో అనుమానాస్పద బ్యాగులు, వాహనాలను సిబ్బంది పరిశీలించారు.. ప్రజల్లో భద్రతా భావన, మనోధైర్యం కల్పించడం మా బాధ్యత. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమీషనర్



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 06 (నినాదం)** ఇటీవల నూతనంగా ప్రారంభించిన పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల సరళి గురించి నామినేషన్ కేంద్రాలు(క్లస్టర్ల) వద్ద బందోబస్తు గురించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అదేవిధంగా రౌడీషీటర్ల వివరాలు తెలుసుకొని వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.గ్రామ స్థాయిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమతమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని,విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని,గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## ఈశ్వరాచారికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి..

**బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉషా డిమాండ్**



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 06 (నినాదం):** బీ.సీ రిజర్వేషన్ల కోసం హైదరాబాద్‌లో ఆత్మాహుతి చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం రూ.1కోటి ఎక్స్??? గ్రేషియా చెల్లించాలని బీ.సీ జే.ఏ.సీ పెద్దపల్లి జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉషా డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి బీ.సీల పట్ల జరుగుతున్న సామాజిక దాడులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలో జనరల్ స్థానంలో పోటీకి నామినేషన్ వేసిన బీసీ అభ్యర్థి భర్త పట్ల జరిగిన అనాగరిక సంఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు. అంతే కాకుండా బీసీ రిజర్వేషన్లను కోరుతూ ఈశ్వరాచారి ఆత్మబలిదానం తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇది ముమ్మాటికి ఆత్మహత్య కాదు.. ప్రభుత్వం చేసిన హత్యేనని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఈశ్వరాచారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాతో పాటుగా వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాల న్నారు.వారి పిల్లలకు పీజీ వరకూ ప్రభుత్వ ఖర్చులతో విద్యాభ్యాసం చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీ.సీ రిజర్వేషన్ల పేరిట కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలు ప్రాణాలను తీసుకొని బొందలో పడటం కాదని,ఆ పార్టీలనే బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. బీసీలను సంఘటితం చేస్తూ ఒక్కతాటిపైకి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని పేర్కొన్నారు. ఇందుకు గాను బీసీ బిడ్డలు ఇంటికొకరు ఉద్యమ బాట పట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా కన్వీనర్లు సలేంద్ర కొమురయ్య, పాల్గొన్నారు.

## హెూం గార్డుల సేవలు ప్రశంసనీయం

**-శాంతి, భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర: సీపీ అంబర్ కిషోర్ ఝా**



**గోదావరిఖని, డిసెంబర్ 6 (నినాదం):** శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో హెూం గార్డులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చెప్పారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన 63వ హెూం గార్డు రైసింగ్ డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. హెూంగార్డ్ ఆర్ఐ పెద్దన్న కమాండర్‌గా వ్యవహరించిన పరేడ్‌కు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శనను పరిశీలించారు.కమిషనర్ మాట్లాడుతూ హెూంగార్డుల త్యాగం, సేవాసూర్తి పోలీస్ శాఖకు బలం అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో హెూమ్ గార్డులు చూపే అంకితభావం అమూల్యమని తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసపత్రాలను అందజేశారు. అనంతరం కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో సీపీ, అధికారులు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ఐలు దామోదర్ శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సంపత్, ఆర్ఎస్ఐలు, హెూంగార్డు సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## బొగ్గుగని కార్మికుల కన్నీళ్లు కనిపించవా..?



**గోదావరిఖని, డిసెంబర్ 6 (నినాదం):** సింగరేణి మెడికల్ బోర్డు అన్యాయ ధోరణిపై టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆర్.జి .వన్.జీఎం ఆఫీస్ ముందు నిర్వహించిన ఒకరోజు నిరసన దీక్షలో పాల్గొన్న కార్మికులకు మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ సంఘీభావం తెలిపారు అనంతరం కొప్పుల ఈశ్వర్ మాట్లాడు తూ..గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం కారుణ్య నియామకాలను రద్దు చేయాలనే కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. మెడికల్ బోర్డులు పెట్టకుండా 9 నెలలు గడిపి, పెట్టిన రెండు బోర్డులు కూడా మొక్కుబడిగా నిర్వహించారు. తీవ్రమైన అనారోగ్యంతో నడవలేని కార్మికులను ఫిట్‌గా చూపించడం దారుణమని మండిపడ్డారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో కార్మికులు అడగకుండానే గౌరవం, హక్కులు లభించాయి. టీబీజీకేఎస్ గుర్తింపు కాలంలో 80 శాతం కార్మికులకు ఇన్వాలిడేషన్ ఇచ్చి కారుణ్య నియామకాలు కల్పించాం. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులపై అన్యాయానికి పాల్పడు తోందని ఆయన అన్నారు.గుండె జబ్బులు, పెరాలసిస్, మూత్రపిండాల వ్యాధులతో నెలల తరబడి బాధపడుతున్న కార్మికులను కూడా ఫిట్‌గా చూపించడం అన్యాయమని కొప్పుల పేర్కొన్నారు.అలాగే 2023-24లో సింగరేణి వాస్తవ లాభాల్లో కేవలం 16 శాతం మాత్రమే కార్మికులకు ఇవ్వడం, అభివృద్ధి పేరిట రూ.2, 289 కోట్లు పక్కనపెట్టడం మోసమన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**-కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 6.(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ, ఏపిఓలు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు.శనివారం మామడ మండల కేంద్రంలోని రైతువేదికలో ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ, ఎపిఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. శిక్షకులు అందిస్తున్న శిక్షణ సరళిని ఆమె పరిశీలించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో పిఓ ల పాత్ర కీలకమని తెలిపారు. మండలాల వారిగా పీఓలకు, ఎపిఓ లకు ఎన్నికల విధులపై శిక్షణ ఇస్తున్నామని వివరించారు. పిఓ లు బాధ్యతాయుతంగా తమ విధులు పూర్తిచేయాలన్నారు. పీఓలకు ఎన్నికల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. అధికారులకు సమయ పాలన, క్రమశిక్షణ అత్యంత కీలకమని చెప్పారు. ఎన్నికల విధులు పారదర్శకంగా, జవాబుదారీతనం తో, ఖచ్చితత్వంతో నిర్వర్తించాలని వివరించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి అధికారులకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి, ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్నా పైఅధికారులను అడిగి తెలుసుకోవాలని సూచిం చారు. ఎన్నికల విధులపై పీఓలకు పలు ప్రశ్నలు అడిగారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు అధికారులు జవాబులు ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ఏసిపి మడత రమేష్**



**మంథని డిసెంబర్ 6 (నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉందని అభ్యర్థులు నియమ నిబంధనలు పాటిస్తూ ప్రచారం చేసుకోవాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ సూచించారు. మంథని, ముత్తారం మండలాల్లో శనివారం ఎన్నికల కోడ్ పై గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ వార్డు సభ్యులకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా ఏసీపీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అల్లర్లకు పాల్పడవద్దని ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేఛ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేలా పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ముందస్తు భద్రత చర్యలలో భాగంగా మంథని సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో లద్నాపూర్ , పుట్టపాక, అడివి సోమనపల్లి, రామకృషా?పూర్ గ్రామాలలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల రోజు ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థులు, మద్దతుదారులు శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నికల చట్టాలను గౌరవించాలి అని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పమన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని.. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఆయన వెంట మంథని సీఐ బి. రాజు, మంథని ఎస్ ఐ రమేష్, సాగర్, రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్, ముత్తారం ఎస్ ఐ రవి కుమార్, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 06 (నినాదం)** ఇటీవల నూతనంగా ప్రారంభించిన పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల సరళి గురించి నామినేషన్ కేంద్రాలు(క్లస్టర్ల) వద్ద బందోబస్తు గురించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అదేవిధంగా రౌడీషీటర్ల వివరాలు తెలుసుకొని వారి కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమతమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని,విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అంబేద్కర్



**మంథని డిసెంబర్ 6 (నినాదం)** భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అంబేద్కర్ అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు.శనివారం అంబేద్కర్ వర్ధంతి సందరరేగా ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎస్ సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మంథని రాకేష్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మంథని లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాలర్పించారు. ఈ సందరరేగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎస్ సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మంథని రాకేష్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అంబేద్కర్ అని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని అన్నారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని అన్నారు.1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఏ ఎంసీ చైర్మన్ అజీంఖాన్, యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, నాయకులు గోటికార్ కిషన్, ఎరుకల ప్రవీణ్, అక్కపాక సది,బండారి ప్రసాద్, వికే.రవి,ఎరుకల మధు, పోలు శివ,డిగంబర్, మంథని శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలే

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని టౌన్ డిసెంబర్ 06 (నినాదం):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసు కెళ్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. శనివారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అణగారిన వర్గాల కోసం గొప్పగా ఆలోచన చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు, ఓటు హక్కు ఇచ్చి రాజకీయ అవకాశాలు కల్పించారని ఆయన గుర్తు చేశారు. మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, అంబేద్కర్ అందరివాడిగా అర్థం చేసుకుని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

## గాయత్రి కళాశాల విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 06 (నినాదం):** సమీకృత జిల్లా కలెక్టర్ నందు శుక్రవారం పెద్దపెల్లి టాస్క్ రీజనల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాల నుండి ఐదుగురు విద్యార్థినులు ఎన్నికయ్యారు.డి.స్రవంతి,సానియా తరణం, కే.శశాంక,కే.మానస వీరికి టాటా ఎలక్ట్రానిక్స్ లోను మరియు నాజరిన్ సుల్తానా ఆప్టికల్ హెల్త్ సొల్యూషన్స్ మరియు టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్న విద్యార్థినులను గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్,ప్రిన్సిపల్ జే.రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## సేవాస్ఫూర్తిని అలవర్చుకోవాలే

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని టౌన్ డిసెంబర్ 06 (నినాదం):** ప్రతి ఒక్కరు సేవ చేయాలనే గొప్ప ఆలోచనతో ముందుకు వెళ్లాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథని పట్టణంలోని పోచమ్మవాడ ధాన్యం కొనుగోలు కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు పిల్లి సత్తయ్య తన కుమారునీ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులకు టవల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల స్మారకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని, పిల్లి సత్తయ్యను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పేదవారికి సేవ చేయడంలో ఎంతో ఆత్మసంతృప్తి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తన పిల్లల జ్ఞాపకార్థంగా పిల్లి సత్తయ్య ఇలాంటి సామాజిక కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.

# భారతీయ సంస్కృతికి ప్రతీక యోగ

- రాష్ట్ర యోగా పతక విజేతలకు మంత్రుల అభినందన..
- జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి
- మంత్రులు బండి సంజయ్ పొన్నం ప్రభాకర్

**కరీంనగర్,డిసెంబర్ 6(నినాదం)**

భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక యోగా అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు శనివారం ఉదయం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపీ అంతర్జాతీయ పాఠశాలలో తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా యోగా క్రీడాకారులను అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా పథకాలు సాధించాలని కోరినారు ప్రపంచానికి భవద్గీతను అందించిన భారతదేశం నేడు యోగాను విశ్వవ్యాప్తంగా అమలు చేయడం భారత దేశము యొక్క కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, యోగా సాధన వలన సార్వత్రిక శక్తి ఆధ్యాత్మిక జ్ఞానం కలుగుతుందని మరియు వ్యక్తి పరిపూర్ణతకు యోగా దోహద పడుతుందని అన్నారు కావున ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. యోగాను ముందు తరాల వారికి అందించాలనే లక్ష్యంతో యోగా క్రీడాకారుల సంక్షేమాన్ని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను స్పోర్ట్స్ కోటాలో చేర్చారని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాంచి లో ఈనెల 27 నుంచి 30 వరకు జరుగు జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు వి. అంజనీ కుమార్, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కార్యదర్శి గుంటి రామకృష్ణ, కోశాధికారి పి. స్వరూప చారి, బండ రమణారెడ్డి యోగ కోచులు కిష్టయ్య ,ఆనంద కిషోర్, ప్రవీణ్ , వీణ తదితరులు పాల్గొన్నారు.




# రోళ్లవాగు ప్రాజెక్ట్‌కి త్వరగా అనుమతులు ఇప్పించండి

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గల రోళ్ల వాగు ప్రాజెక్ట్ కి సంబంధించిన అనుమతుల త్వరగా ఇప్పించాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ని, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి కోరారు. ఇటీవల జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఈఅనుమతుల విషయంలో చొరవ తీసుకోవాలని ఎంపీ అర్వింద్ ని కోరారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయన్ను కలిసి విన్నవించారు. జగిత్యాల అర్బన్ మండలంలో అర్బన్ ఫారెస్ట్ ల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నగర్ వన్ యోజన పథకం కింద రెండు కోట్లు మంజూరు చేసిందని, ఇందులో ఇదివరకే 1.4 కోట్ల రూపాయలు విడుదల కాగా, రూ. 60 లక్షలు విడుదల కావలసి ఉందని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. సమస్యలను త్వరతగతిన పరిష్కరించి నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్, కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.







# టవర్ ఎక్కి యువకుడి హల్చల్

మహాదేవపూర్ డిసెంబర్ 6, (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన సుల్తాన్ నవీన్ అనే యువకుడు శనివారం బిఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి హల్చల్ చేశాడు. తన కుటుంబంలో ఘర్షణ కావటంతో తప్ప తాగిన మైకంలో మహాదేవపూర్ మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ పైకి ఎక్కి తాను ఆత్మహత్య చేసుకుంటానని సుమారు ఒక గంట సేపు టవర్ పై నుండి హల్చల్ చేశాడు. సమాచారం అందుకున్న ఎస్సై సాయి శశాంక్, హెడ్ కానిస్టేబుల్ మధు ఆధ్వర్యంలో పోలీసులు వెంటనే టవర్ వద్దకు వచ్చి యువకుడితో ఫోన్ లో మాట్లాడి సముదాయించి కిందికి దించి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ప్రజలకు సేవ చేసే నాయకుడికి ఓటు వేయండి

**కేంద్రం నిధులతోనే అభివృద్ధి**

**మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్**



**జమ్మికుంట, డిసెంబర్ 6 (నినాదం)**

ప్రజలకు సేవ చేసే వాడికే ఓటు వేసి గెలిపించాలని, సేవ చేసే వారిని గుర్తించి గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి రాజేందర్ వార్డ్ మెంబర్ల తరపున ఈటెల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కొంగు పట్టుకొని ఏడిస్తే ఓట్లు వేశారని దానివల్ల రెండేళ్లుగా మనవాళ్ళందరూ ఏడుస్తూనే ఉన్నారని అన్నారు. ప్రస్తుతం టిఆర్ఎస్ చేతిలో అధికారం లేదని అలాంటి పార్టీ వారిని గెలిపిస్తే సర్పంచ్ గెలిచాక ఏం అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకపోవడంతో భూములు అమ్మి జీతాలు ఇస్తున్నారని, కేంద్రం నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో మోసపోయిన విధంగా ఈసారి మోసపు మాటలు నమ్మి మోసపోకూడదని మన సర్పంచ్లను ఇప్పిస్తే మీ దగ్గరికి రావడానికి నాకు అవకాశం తో పాటు వారితో పనులు చేసి పెట్టడానికి అధికారం ఉంటుందని పేర్కొన్నారు. వంగపల్లి లో ఈటల రాకతో జనసంద్రంగా మారిపోయింది.

# పోలీస్ శాఖకు అండగా నిలుస్తున్న హోంగార్డ్‌లు

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

భూపాలపల్లి జిల్లాలో మొత్తం 104 మంది హోం గార్డులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు బలమైన అండగా నిలుస్తున్నారని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో 63వ హోం గార్డ్ రైజింగ్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, హోం గార్డుల సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో 1946లో బాంబేలో ఏర్పాటు చేసిన హోం గార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అత్యవసర పరిస్థితులలో స్పందన, బందోబస్తు విధులు, ప్రజా రక్షణ చర్యల్లో హోం గార్డుల సేవలు అమూల్యం" అని పేర్కొన్నారు. తనిఖీలు, చట్టం–సరళి నిర్వహణ, బందోబస్తు విధుల్లో ప్రతిభ కనబరిచిన 10 మంది హోం గార్డులను ఎస్పీ ప్రశంస పత్రాలతో అభినందించారు. అలాగే, ఇటీవల మరణించిన హోం గార్డ్ శంకర్ కుటుంబానికి రూ15వేల చెక్కును అందజేశారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వాలీబాల్ ఇతర క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా కార్యక్రమాలు హోం గార్డులలో శారీరక సామర్థ్యం మానసిక ఉల్లాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, డిఎస్పీ సూర్యనారాయణ, సిఐ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, వెల్ఫేర్ హోం గార్డ్స్ ఆర్ఐ పూర్ణచందర్, ఆపరేషన్ ఆర్ఐ కాశీరాం, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి, హోం గార్డ్ సిబ్బంది ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# నా పేరు చెప్పగానే నాగార్జున ఒప్పుకున్నారు

**డైరెక్టర్ వి.సముద్ర**

ఒకప్పుడు వరుస సినిమాలు, హిట్స్‌తో టాలీవుడ్‌లో టాప్ డైరెక్టర్ రేసులోకి దూసుకొచ్చారు వి.సముద్ర. టాలీవుడ్ యాంగ్రీ యంగ్‌మెన్ డాక్టర్ రాజశేఖర్ హీరోగా వచ్చిన సింహరాశి సినిమాతో దర్శకుడిగా పరిచయమైన సముద్ర.. తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకోవడంతో పాటు రాజశేఖర్‌కు తిరుగులేని హిట్ అందించారు. ఈ విజయంతో సముద్రకు అవకాశాలు క్యూకట్టాయి. ఆ తర్వాత శివరామరాజు, టైగర్ హరిశ్చంద్రప్రసాద్, సూర్యం, మహానంది, విజయదశమి, ఏవడైతే నాకెంటీ, అధినేత, పంచాక్షరి, సేవాకుడు తదితర చిత్రాలను తెరకెక్కించారు. కానీ దురదృష్టవశాత్తూ వీటిలో చాలా సినిమాలు డిజాస్టర్ కావడం, యంగ్ టాలెంట్ రాకతో వి.సముద్రని తెలుగునాట పట్టించుకునేవారే కరువయ్యారు. తెలుగులో వర్కవుట్ కాకపోవడంతో ఇతర ఇండస్ట్రీలపైనా వి సముద్ర దృష్టి సారించారు. దీనిలో భాగంగా కన్నడంలో దివంగత చిరంజీవి సర్జాగా హీరోగా రణం చిత్రాన్ని తీశారు. దర్శకుడిగానే





కాకుండా రెయిన్ బో సినిమాలో నటుడిగానూ కనిపించారు. ఆ తర్వాత ఏ సినిమాకు దర్శకత్వం వహించడం కానీ, నటించడం కానీ చేయలేదు. అలా క్రమంగా సినీ పరిశ్రమకు దూరమయ్యారు వి సముద్ర. ఇటీవల వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్న ఆయన తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ పంచాక్షరి సినిమా సమయంలో కింగ్ అక్కినేని నాగార్జునపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సముద్ర. పంచాక్షరి సినిమా డిలే అయ్యిందని వార్తలు వచ్చాయి.. కానీ అది నిజం కాదు. ఆ అమ్మాయి అనుష్క అరుంధతి చేశాక ఎవరికీ చేయలేదు, డేట్స్ ఇవ్వలేదు. చంద్రకి (నాగార్జున పర్సనల్ మేకప్‌మెన్) మాట ఇచ్చింది. చంద్రకు ఇండస్ట్రీలో చాలామంది దర్శకులతో పరిచయాలు ఉన్నాయి. రామ్ గోపాల్ వర్మ బ్యాచ్ మొత్తం పరిచయమే.. కృష్ణవంశీ, పూరీ ఇలా చాలామంది ఉన్నారు. అరేయ్ ఓరేయ్ అనుకునే బ్యాచ్ వీళ్లంతా. నేను నాగార్జున గారి డేట్స్ ట్రై చేసేవాడిని.



# సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత!

ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్‌లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగు పెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడిరచింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు.



# ఆంధ్ర కింగ్ తాలుకా కలెక్షన్స్ జోరు

బాక్స్ ఆఫీస్ దగ్గర లాస్ట్ వీక్ లో మంచి అంచనాల నడుమ రిలీజ్ అయిన ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన ఆంధ్ర కింగ్ తాలుకా సినిమా మంచి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా అన్ని చోట్లా జోరు చూపెడుతుంది అనుకున్నా కూడా ఓవరాల్ గా ఆ రేంజ్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఇంపాక్ట్ ని ఏమి చూపించలేక పోతున్న సినిమా మొదటి వీక్ ని ఎలాగోలా కంప్లీట్ చేసుకోగా రెండో వీక్ లో అడుగు పెట్టిన సినిమా మరింతగా డ్రాప్స్ ను అయితే కొనసాగిస్తూ ఉందని చెప్పాలి ఇప్పుడు.ఓవరాల్ గా 8వ రోజున 6 వేలకు పైగా టికెట్ సేల్స్ ను మాత్రమే సొంతం చేసుకున్న సినిమా తెలుగు రాష్ట్రలలో 25 లక్షల రేంజ్ లో షేర్ ని సొంతం చేసుకోగా వరల్డ్ వైడ్ గా 30 లక్షలకు పైగా షేర్ ని 60 లక్షలకు పైగా గ్రాస్ మార్క్ ని సొంతం చేసుకోగా మొత్తం మీద సినిమా 28 కోట్ల రేంజ్ లో వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగగా ఇప్పటి వరకు సాధించిన కలెక్షన్స్ కాకుండా ఇంకా 13.54 కోట్ల రేంజ్ లో షేర్ ని అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ధనుష్ 100 కోట్ల మార్క్

బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్‌గా వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హోల్డ్ ని చూపించిన సినిమా 6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది. ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787